సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 7-1-2018

7 8 9 10 Weekend

మనకు వారు ప్రవాసీలు.. ఇతర దేశాల్లో ఉంటున్న ఎన్‌ఆర్‌ఐలు. కానీ.. పుట్టిన గడ్డంటే, పెరిగిన ఊరంటే, చదివిన బడి అంటే మమకారప్రాయులు. అందుకేనేమో.. సొంతూరును బాగు చేసేందుకు ముందుంటాం అంటూ అడుగులేస్తున్నారు. మధిరలో తేళ్ల కుటుంబం.. భద్రాచలంలో నన్నపనేని వారు.. పర్ణశాలలో సూదిరెడ్డి సోదరులు.. బస్వాపురానికి చెందిన దొడ్డపనేని కుటుంబం.. పోచారంలో రామ'సహాయం' చేస్తూనే ఉన్నారు. రెండు జిల్లాల పరిధిలో అనేక మంది ఎన్‌ఆర్‌ఐలు గ్రామాభివృద్ధికి చేయూతనిస్తూ జేజేలు అందుకుంటున్నారు.

జనవరి 9న ఎన్‌ఆర్‌ఐ డే సందర్భంగా...

......పేజీల్లో

అజ్ఞాత ప్రవాసీ..

పల్లెల అభివృద్ధికి చేయూతనిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు

ఇల్లెందు మండలంలో అనుమతి లేకుండా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్న దృశ్యం



పాల్వంచ మండలం కిన్నెరసానిలో రాత్రివేళ జేసీబీతో ఇసుక తోడుతున్న దృశ్యం

ఇసుకాసురులు

- ఒకే కూపన్‌తో 20 ట్రిప్పుల రవాణా..
- వాగులు, నదుల నుంచి అర్ధరాత్రి తోలకాలు
- నిల్వలకు ప్రత్యేక డంప్‌ల ఏర్పాటు..
- 'డబుల్' ఇళ్ల పేరుతో బడా నిర్మాణాలకు..
- సీతారామ, బీటీపీఎస్‌లకూ అక్రమంగానే..
- రూ.వెయ్యికి బదులు రూ.లక్షల్లో డీడీలు
- ఇదీ జిల్లాలో ఇసుక దందా తీరు.

సాక్షి, కొత్తగూడెం:

జిల్లాలో ఇసుకను ఇష్టారాజ్యంగా తోడేస్తున్నారు. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. వాగులు, నదుల నుంచి పగలు, రాత్రి తేడాలేకుండా ట్రాక్టర్లు, లారీలతో తరలిస్తున్నారు. పంచాయతీలకు రూ.వెయ్యి డీడీ తీసి ఇళ్ల నిర్మాణం కోసం ట్రాక్టర్ల ద్వారా తోలుకోవాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఒకేసారి పంచాయతీలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఏకమొత్తంలో డీడీలు తీసి ఇష్టం వచ్చినట్లు రవాణా చేస్తున్నారు. రెవెన్యూ అధికారులను కూడా

- మిగతా 2లో..

కుమ్మరిగూడెంలో ఇంటేక్‌వెల్ పనులు పరిశీలిస్తున్న ప్రశాంత్‌రెడ్డి, తుమ్మల, స్మితా సబర్వాల్



బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం

-అశ్వాపురం

-2లో

కాంట్రాక్ట్ సంస్థలకు మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి హెచ్చరిక



వసివాడుతున్న బాల్యం

ఆటపాటలతో గడపాల్సిన చిన్నారుల బాల్యం తల్లిదండ్రులతో కలిసి పనిస్థలాల్లో గడిచిపోతుంది. వలస కూలీలు కావడం, పిల్లల సంరక్షణను చూసుకునేందుకు మరొకరు లేకపోవడంతో తల్లిదండ్రులు పిల్లలను తమ వెంట పని ప్రదేశాలకు తీసుకెళ్తున్నారు. కొత్తగూడెం పట్టణంలో కూలీలైన్‌లో జరుగుతున్న మిషన్ భగీరథ పనులకు వరంగల్ నుంచి వచ్చిన కూలీలు తమ పిల్లలను పని ప్రదేశానికి తీసుకొచ్చిన దృశ్యమిది.

-సాక్షి ఫొటో జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

'గూడెం'లో అలరించిన సంగీత విభావరి

ఏఆర్ రెహ్మాన్ పాటలతో ఉర్రూతలూగించిన గాయకులు



పాటలు పాడుతున్న గాయకులు

కొత్తగూడెంటౌన్: ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఏఆర్.రెహ్మన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన స్వరపర్చిన పాటలతో కొత్తగూడేనికి చెందిన అలిపిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన స్వరాభిషేకం ఆర్కెస్ట్రాతో సంగీత విభావరి నిర్వహించారు. శనివారం రాత్రి కొత్తగూడెంలోని పోస్టాఫీస్ సెంటర్ సింగరేణి పాఠశాలలో భాస్కర్‌రెడ్డి తల్లిదండ్రులు రాజేశ్వరరావు, రాజేశ్వరి, ప్రముఖ కూచిపూడి నృత్యకారిణి సీతాప్రసాద్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏఆర్.రెహ్మన్ పాటలు ఉర్రూతలూగించాయి. సినీ నేపథ్య గాయకుడు సుమన్ తన గాత్రంతో శ్రోతలను అలరించారు. కొత్తగూడెంలోని పలు ప్రాంతాల నుంచి శ్రోతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇసుకాసురులు

▶మొదటి పేజీ తరువాయి

భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పూసుగూడెం, ములకలపల్లి, జగన్నాథపురం, పొగళ్లపల్లి గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం ఇసుక ర్యాంపులకు అనుమతులిచ్చింది. వీటితోపాటు టీఎస్‌ఎండీసీ ఆధ్వర్యంలో అన్నారంలో మరో ఇసుక ర్యాంపు నడుస్తోంది. ఇక్కడకు మాత్రమే అధికారికంగా లారీలు ఇసుక సేకరణకు రావాల్సి ఉంది. కానీ రాత్రి వేళల్లో గ్రామపంచాయతీ ర్యాంపులకు కూడా లారీలు వచ్చి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. పలుమార్లు లారీలను ములకలపల్లి పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. కానీ నియంత్రణ కాలేదు. ఇళ్ల నిర్మాణాలకు రూ.వెయ్యి డీడీ తీసి కూపన్ పొంది 3 క్యూబిక్ మీటర్లు పంచాయతీల నుంచి ఇసుక కొనవచ్చు. కానీ అక్రమార్కులు రూ50వేలు, లక్ష చొప్పున ఒకేసారి డీడీలు భారీగా ఇసుకను అమ్ముకుంటున్నారు. ఈ విధంగా తీసుకున్న కూపన్‌లకు, డీడీలకు పొగళ్లపల్లి పంచాయతీలో రూ.18లక్షలకు లెక్కలు తేలకపోవడంతో గతంలో ఓ తహసీల్దార్‌పై వేటు పడింది.

- పినపాక మండలంలో టి.కొత్తగూడెం, భూపతిరావుపేట, ఏడూళ్లబయ్యారం ప్రాంతాల వద్ద గోదావరి నది తీరాన ఇసుక క్వారీల నిర్వహణ జరుగుతోంది. టీఎస్‌ఎండీసీ నుంచి అనుమతులు పొంది లైసెన్స్‌దారులు ఇసుక రవాణా చేస్తున్నారు. మణుగూరు మండలం సాంబాయిగూడెం, రామానుజవరం గోదావరి ఒడ్డున పొలాల్లో ఇసుక మేటలు వేసిందనే కారణంతో లైసెన్స్‌లు పొంది ఇసుకక్వారీలు నిర్వహిస్తున్నారు. బీటీపీఎస్, సింగరేణి సంస్థ, సీతారామ ప్రాజెక్ట్, మిషన్ భగీరథ పథకం పనులకు అనుమతులు లేని ఇసుకను ఎక్కువగా వినియోగిస్తున్నారు. బూర్గంపాడు మండలం సారపాకలో ఇసుకరీచ్ నిర్వహిస్తున్నారు. అశ్వాపురం మండలంలో అమ్మగారిపల్లి, చింతిర్యాల నుంచి మిషన్ భగీరథ పనులు, మరుగుదొడ్లు, డబుల్ ఇళ్ల నిర్మాణాల పేరుతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు.
- ఆళ్లపల్లి మండలంలోని రెండు క్వారీల నుంచి అర్ధరాత్రుల్లో పాత ధ్రువీకరణ పత్రాల పేరు మీద ఇసుక తరలించుకువెళుతున్నారు. నిర్వాహకులకు నిధులు ముట్టజెప్పుతున్నారు. ఒక్కో క్వారీనుంచి రోజుకు 200 ట్రాక్టర్ల ఇసుక తరలి వెళుతోంది. ఖమ్మం, మహబూబాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్తోంది.
- భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఇసుక అనుమతులు ఉన్న ఇసుక రీచ్‌లు లేవు. మరుగుదొడ్లు, ప్రభుత్వ పనులకోసం తహసీల్దార్ కూపన్‌లతో ఇసుక రవాణా చేస్తున్నారు. కానీ వాగుల నుంచి అనుమతి లేకుండా తరలిస్తూ ట్రాక్టర్ యజమానులు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. భద్రాచలం వాసులకు ఇసుక అవసరం నిమిత్తం బూర్గంపాడు మండలం నుంచి ట్రాక్టర్‌ల ద్వారా తీసుకొస్తున్నారు.
- కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని పాల్వంచ మండలం కిన్నెరసాని నదిలో రాత్రి సమయంలో అక్రమార్కులు భారీగా ఇసుకను జేసీబీలతో తోడి ట్రాక్టర్ల ద్వారా అక్రమ రవాణా చేస్తున్నారు. రాత్రి సమయం కావడంతో ఎవరైనా సరే అటువైపు వెళితే ప్రమాదంలో పడినట్లే. గురువారం రాత్రి పోలీసులు దాడి చేసేందుకు వెళ్లగా అక్రమ ఇసుక తోలకందారులు పారిపోయారు. కాగా మైనింగ్ ఏడీని వివరణ కోరగా.. ఇసుక దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొనుగోలుకు అనుమతి ఇలా..

ఇంటి నిర్మాణాని ఇసుక గ్రామపంచాయతీల ర్యాంపుల నుంచి కొనుగోలు చేయాలి. రూ.వెయ్యి చెల్లించి బ్యాంకులో డీడీ తీసి తహసీల్దార్ కార్యాలయంలో కూపన్ పొందాలి. ఆ తర్వాత కోరిన పంచాయతీ కార్యదర్శికి అప్పగిస్తే ఒక ట్రక్కు (3 క్యూబిక్ మీటర్లు) ఇసుకను లోడ్‌చేసి అప్పగిస్తారు. ట్రాక్టర్‌ను కిరాయికి తెచ్చుకోవాలి. వినియోగదారుడు చెల్లించిన రూ.వెయ్యిలో రూ.600 గ్రామపంచాయతీ అభివృద్ధికి, రూ.300 ముఠా కూలీలకు కేటాయించాల్సి ఉంది. కానీ ఇళ్ల పేరుతో ఇసుక భారీ ఎత్తున్న వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారు.

బ్లాక్‌లిస్ట్‌లో పెడతాం

- మిషన్ భగీరథ పనుల్లో జాప్యం జరిగితే సహించం
- ఈ నెల 25లోగా ఇంటేక్‌వెల్, పైప్‌లైన్ పనులు పూర్తి చేయాలి
- 'భగీరథ' వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి



మాట్లాడుతున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి

అశ్వాపురం: మిషన్ భగీరథ పనుల్లో జాప్యం జరిగితే బ్లాక్‌లిస్టులో పెడతామని సంబంధిత కాంట్రాక్ట్ సంస్థలైన కోయా కంపెనీ, ఎన్‌సీసీ కంపెనీలను మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి హెచ్చరించారు. మండల పరిధిలోని కుమ్మరిగూడెంలో నిర్మిస్తున్న ఇంటేక్‌వెల్, అప్రోచ్ బ్రిడ్జి పనులను శనివారం సీఎంఓ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్, రాష్ట్ర రోడ్డు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఇంటేక్‌వెల్, అప్రోచ్‌బ్రిడ్జి పైప్‌లైన్ పనుల్లో ఎందుకు జాప్యం జరుగుతోందంటూ అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బందిని పెంచుకోవాలని, అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనిచేయాలని సూచించారు. కుమ్మరిగూడెం మార్గంలో పైప్‌లైన్ కాల్వలో చేరిన నీటిని తొలగించాలని హెచ్చరించారు. రబీ నాట్లు ప్రారంభంకాకముందే పొలాల్లో చేపట్టాల్సిన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలన్నారు. దుమ్ముగూడెం, పూసురు, పాలేరు సెగ్మెంట్‌లలో నిర్మాణ పనులపై కూడా సమీక్ష చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక్కడి నుంచే 21 మండలాల్లోని 1480 గ్రామాలకు తాగునీరు అందించనున్నామన్నారు. ఈ నెల 25వ తేదీ లోపు ఇంటేక్‌వెల్ ఎలక్ట్రానిక్ పనులు, మోటర్లు, రథంగుట్ట వరకు పైప్‌లైన్ పనులు పూర్తి చేసి రథంగుట్ట వరకు గోదావరి నీరు తరలించాలన్నారు.

త్వరితగతిన పూర్తిచేయాలి

ఇంటింటికీ నల్లా ఏర్పాటు చేసి తాగునీరు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మిషన్‌భగీరథ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి స్మితా సబర్వాల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 31లోగా పూర్తికావాల్సిన ఇంటేక్‌వెల్, అప్రోచ్‌బ్రిడ్జి పనులు నేటికీ పూర్తికాలేదన్నారు. ఈ నెల 25 కల్లా పనులు పూర్తయ్యే విధంగా రోజు వారీగా పనుల షెడ్యూలు సమాచారం తనకు అందించాలని, రోజు వారి పనులు ఫొటోలు, వీడియోల ద్వారా పంపించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులు రోజూవారీ ప్రణాళికతో పనిచేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఖమ్మం జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, భద్రాచలం సబ్‌కలెక్టర్ పమెలా సత్పథి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, మిషన్‌భగీరథ ఈఎన్‌సీ సురేందర్‌రెడ్డి, సీఈ విజయ్‌పాల్ రెడ్డి, ఎస్‌ఈ శ్రీనివాస్, ఈఈలు రవీందర్, కిరణ్ కుమార్, మిషన్‌భగీరథ కన్సల్టెంట్ సురేష్, డీఈ ఏసుబాబు, మణుగూరు డీఎస్పీ సాయిబాబా, సీఐలు అల్లం నరేందర్, జయపాల్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. మణుగూరు డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.




సమావేశానికి హాజరైన అధికారులు

ఏటీఎంలు నిండుగా..

సాక్షి ఎఫెక్ట్..

చుంచుపల్లి: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని ఏటీఎంలన్నీ శనివారం నోట్లతో కళకళలాడాయి. శనివారం దేవు'డ్రా' అనే శీర్షికతో 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి బ్యాంకుల అధికారులు స్పందించారు. ప్రభుత్వ బ్యాంకు ఏటీఎంలతోపాటు ప్రైవేటు బ్యాంకుల ఏటీఎంలలోనూ డబ్బులను పెట్టడంతో ఖాతాదారులు పెద్ద సంఖ్యలో డబ్బులు డ్రా చేసుకున్నారు. రోజూ ఇదే విధంగా ఏటీఎంలలో డబ్బులు ఉంటే సౌకర్యంగా ఉంటుందనే అభిప్రాయాన్ని ఖాతాదారులు వ్యక్తం చేశారు.


తమ ఇంటి ముందు దీనంగా సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మి దంపతులు (ఫైల్)


పోలీస్ స్టేషన్ వద్ద నాగయ్య దంపతులు, కూతురు

మాయమైపోతున్నడమ్మా..! కొడుకన్నవాడు..!!

అప్పుడు.. అక్కడ అలా...

పాల్వంచ:

● ఆయన.. పమ్మి సుదర్శనాచారి. ఆమె.. పమ్మి స్వరాజ్యలక్ష్మి. కేటీపీఎస్ ఫోర్‌మెన్‌గా 2009లో ఆయన ఉద్యోగ విరమణ చేశారు. తన కష్టార్జితంతో పాల్వంచలోని గట్టాయిగూడెం ఆదర్శనగర్‌లో ఇల్లు నిర్మించుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు (సతీష్ కుమార్), ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ముగ్గురికీ వివాహాలయ్యాయి. పట్టణంలోని శాస్త్రి రోడ్డులో 'జానకీరామ జ్యూయలరీ షాపు'ను సతీష్ కుమార్‌తో పెట్టించారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలైన కామేశ్వరిని ఇతడు కులాంతర వివాహం చేసుకున్నాడు. ఈ వివాహానికి సతీష్ కుమార్ తల్లిదండ్రులు అయిష్టంగానే అంగీకరించారు. కొన్నాళ్లపాటు బయటనే ఉన్నారు. ఆ తరువాత తల్లిదండ్రుల వద్దకు వచ్చారు. నలుగురూ కలిసే ఉంటున్నారు.

● సుదర్శనాచారి–స్వరాజ్యలక్ష్మి దంపతులను కొన్నాళ్ల నుంచి కొడుకు–కోడలు వేధిస్తున్నారు. తమ పేరిట ఇల్లు రాయాలని పట్టుబడుతున్నారు. ఇంటి నుంచి వెళ్లిపోవాలని మానసికంగా వేధిస్తున్నారు. 'బయటకు వెళ్లకపోతే.. కట్నం తేవాలంటూ వేధిస్తున్నారని మీపై కోడలితో కేసు పెట్టిస్తా, జైలుకు పంపిస్తా'నని కొడుకు బెదిరిస్తున్నాడు. సుదర్శనాచారికి రెండుసార్లు, స్వరాజ్యలక్ష్మికి ఒకసారి గుండె ఆపరేషన్ జరిగింది. తమను సరిగ్గా చూసుకోకపోవడంతోపాటు తరచూ ఘర్షణ పడుతుండడంతో ఆ దంపతులు మనోవేదనతో కుమిలిపోతున్నారు.

● "గుండె ఆపరేషన్ చేయించుకున్న మీకు.. మానసిక ప్రశాంతత అవసరం" అని వైద్యులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ దంపతులు గడిచిన రెండేళ్లపాటు తమ బంధువుల ఇళ్లలో ఉన్నారు. గురువారమే తమ ఇంటికి వచ్చారు.

● వీరిని ఆ కొడుకు లోపలికి రానివ్వలేదు. తలుపుకు తాళం వేసి బయటకు వెళ్లిపోయాడు. ఆ దంపతులు గేటు ముందు మెట్లపై కూర్చున్నారు. ఈ విషయం తెలిసి, అక్కడకు వచ్చిన చుట్టుపక్కల వారిని చూసి.. "సాయం చేయండి" అంటూ, దీనవదనంతో రెండు చేతులెత్తి వేడుకున్నారు.

● మీడియా ప్రతినిధులు వచ్చారన్న సమాచారంతో అక్కడకు సతీష్ కుమార్ వచ్చాడు. "ఈ ఇంటిని త్వరలో మేమే ఖాళీ చేసి వెళ్లిపోతాం" అని చెప్పి వెళ్లిపోయాడు. తాళం మాత్రం తీయలేదు. ఆ వృద్ధ దంపతులు రాత్రి 11 గంటల వరకు అలా అక్కడే కూర్చున్నారు.

● ఆ దంపతుల వద్దకు కుల పెద్దలు వచ్చారు. అందరూ కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. సతీష్‌కుమార్‌ను సీఐ పిలిపించి మందలించారు. తన తల్లిదండ్రులకు ఇంటిని ఈ నెల 18వ తేదీన అప్పగిస్తానని ఆ 'సుపుత్రుడు' చెప్పాడు. 19వ తేదీ నుంచి ఆ ఇంటితో తనకు సంబంధం లేదన్నాడు. దీంతో, ఆ దంపతులు తమ బంధువుల ఇంటికి తిరిగి వెళ్లారు.

● చెప్పిన తేదీ నాటికి ఇంటిని అప్పగించకపోతే చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

కని పెంచిన కొడుకులే.. కాలయముళ్లుగా మారుతున్నారని ఆ వృద్ధ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తమను పున్నామ నరకం నుంచి తప్పించేందుకు ఒక్క కొడుకైనా ఉండాలని ఏ దంపతులైనా ఆశపడతారు. వీరు కూడా ఒకప్పుడు అలాగే అనుకున్నారు. ఇప్పుడు మాత్రం.. "చనిపోయిన తరువాత నరకం తప్పించడం సంగతి దేవుడెరుగు..! బతికుండగానే నరకం చూపిస్తున్నాడు..!!" అంటూ వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కనిపెంచిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కన్నబిడ్డలుగా చూసుకోవాల్సిన ఆ కొడుకుల నిర్వాకాన్ని చూసిన వారంతా.. ఇలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు... 'మాయమైపోతున్నడమ్మా.. కొడుకన్న వాడు'

ఇప్పుడు.. ఇక్కడ ఇలా...

దమ్మపేట:

● ఆయన పేరు.. అంకత నాగయ్య. ఆమె పేరు.. అంకత గంగమ్మ. దమ్మపేట మండలం మల్కారం గ్రామానికి చెందిన ఈ దంపతులకు ఇద్దరు కుమారులు (బ్రహ్మయ్య, వెంకటేశ్వరరావు), ఇద్దరు కుమార్తెలు (సరోజని, కుమారి) ఉన్నారు.

● నాగయ్యకు ఒకప్పుడు మొత్తం 37 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. దాదాపు 20 ఏళ్ల క్రితం 13 ఎకరాల చొప్పున 26 ఎకరాల భూమిని ఇద్దరు కుమారులకు పంచి ఇచ్చాడు. మిగిలిన 11 ఎకరాలను తన వద్దనే ఉంచుకున్నాడు. అప్పుడే, పెద్ద కుమారుడు బ్రహ్మయ్య వేరు బడి, మల్కారం గ్రామంలో ఇల్లు కట్టుకున్నాడు. అక్కడే ఉంటున్నాడు.

● నాగయ్య దంపతులు, తమ ఇంట్లోని నాలుగు గదుల్లో రెండింటిని చిన్న కుమారుడు వెంకటేశ్వరరావుకు ఇచ్చారు. మిగిలిన రెండు గదుల్లో తమ చిన్న కుమార్తె కుమారితో కలిసి ఉంటున్నారు. తమకు మిగిలిన భూమిని కౌలుకు ఇచ్చారు. ఆ ఆదాయంతోనే జీవనం సాగిస్తున్నారు.

● భూముల పంపకం పూర్తయినప్పటి నుంచి ఆ దంపతుల బాగోగులను కొడుకులిద్దరూ పట్టించుకోవడం లేదు. తమ బాగోగులు చూడాలని, అందుకుగాను తన పేరిట ఉన్న 11 ఎకరాల భూమిని రాసిస్తానని చిన్న కుమారుడు వెంకటేశ్వరరావుతో నాగయ్య చెప్పాడు. అందుకు కొడుకు అంగీకరించాడు. దీంతో అతడి పేరిట వీలునామా నాగయ్య రాశాడు.

● చిన్న కుమారుడి పేరిట భూమిని వీలునామా రాయడం సరికాదని నాగయ్యకు బంధువులు చెప్పారు. దీంతో, ఆయన వెంటనే ఆ వీలునామాను రద్దు చేసుకున్నారు. ఇది చిన్న కుమారుడు వెంకటేశ్వరరావుకు కోపం తెప్పించింది. గొడవలు మొదలయ్యాయి.

● ఈ నేపథ్యంలో, నాగయ్య దంపతులు గత ఆరు నెలలుగా తమ పెద్ద కుమార్తె సరోజని (అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామం) ఇంటి వద్ద ఉంటున్నారు.

● ఆ దంపతులు, తమ చిన్న కుమార్తెతో కలిసి శుక్రవారం సాయంత్రం మల్కారంలోని తమ ఇంటికి వచ్చారు. శనివారం ఉదయం గంగమ్మ, కుమారి కలిసి గిన్నెలు తోముతున్నారు. నాగయ్య బయటకు వెళ్లాడు. ఆ సమయంలో ఇంటికి వెంకటేశ్వరరావు తాళం వేసి బయటకు వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ రాలేదు.

● ఆ దంపతులు ఈ విషయాన్ని గ్రామ పెద్దలతో చెప్పారు. వారు వెంకటేశ్వరరావును వివరణ అడిగారు. తాను ఎవ్వరికీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ నిర్లక్ష్యంగా మాట్లాడాడు.

● మరో మార్గం లేకపోవడంతో, ఆ వృద్ధ దంపతులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఐ, ఎస్‌ఐ కౌన్సిలింగ్ ఇస్తారని ఏఎస్‌ఐ సుబ్బారావు చెప్పారు.

● ఆ దంపతులు, వినాయకపురంలోని తమ పెద్ద కుమార్తె ఇంటికి వెళ్లారు.

సంక్షిప్తం

కానిస్టేబుల్ ఆత్మహత్య


వెంకటేష్ మృతదేహం

పర్ణశాల: మండల సరిహద్దులోగల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మారాయిగూడెం పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ పోలీస్ స్టేషన్‌లో డీఆర్జీ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సవలం వెంకటేష్(43), తన గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి కుటుంబ కలహాలే కారణమని తెలిసింది. ఇతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మారాయిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు.

మూడు ప్రమాదాలు.. ఇద్దరి మృతి

పర్ణశాల: దుమ్ముగూడెం మండల సరిహద్దులోగల ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని మారాయిగూడెంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. మారాయిగూడెం గ్రామస్తుడు సోడి రాంబాబు(35), ఆదివారం గ్రామ శివారులో సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా అతివేగంతో వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన రాంబాబు, భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో మృతిచెందాడు. దీనిపై మారాయిగూడెం (ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం) పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాక్టర్ పల్టీకొట్టి ఒకరు...

పర్ణశాల: మండల సరిహద్దులోని ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని మల్లంపెట్ట గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఓ వ్యాపారికి చెందిన ట్రాక్టర్‌లో ధాన్యం బస్తాల వేసుకుని ముఠాతో వెళ్తుండగా ట్రాక్టర్ ట్రాలీ పల్టీ కొట్టి పెద్దనల్లబల్లికి చెందిన కూలి మృతి చెందినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

ముగ్గురికి తీవ్ర గాయాలు

పర్ణశాల: దుమ్ముగూడెం మండలంలోని కాటాయిగూడెం గ్రామ శివారులో శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని నందులచెలకకు చెందిన సోడి వీరాస్వామి, సోడి లక్ష్మయ్య కలిసి మారాయిగూడెంలో బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. అక్కడి నుంచి తిరిగొస్తున్నారు. మార్గమధ్యలో, పరిచయస్తుడైన చెరుపల్లి గ్రామస్తుడు సుబ్బారావు కనిపించాడు. లక్ష్మీనగరం వెళుతున్న అతడిని తమ ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నారు. కాటాయిగూడెం శివారులోగల మూల మలుపులో వీరి వాహనం అదుపుతప్పి, కల్వర్టును ఢీకొంది. ముగ్గురికీ తీవ్ర గాయ్యాలయాయి. వీరిని 108 సిబ్బంది భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో లక్ష్మయ్య, వీరాస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

బాలకార్మికులకు విముక్తి

ఖమ్మంరూరల్: మండల పరిధిలోని గొల్లగూడెం సమీపంలో శ్రీవేంకటేశ్వర ఫ్లెయాష్ కంపెనీలో ఇద్దరు బాలకార్మికులతో పని చేయిస్తుండగా ఆపరేషన్ స్మైల్ టీమ్ సభ్యులు వెళ్లి బాలకార్మికులకు విముక్తి కలిగించింది. సంబంధిత యజమాని ద్రోణాదుల ఎర్రయ్యపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పులుగుజ్జు వీరబాబు (17), ఎరసంగి ఉష (16) అనే బాలకార్మికులతో ఫ్లెయాష్ కంపెనీలో కూలీ పనులు చేయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఆపరేషన్ స్మైల్ టీమ్ సభ్యులు వారిని పనిలో నుంచి తీసుకొచ్చి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. దీంతో యజమాని ఎర్రయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం వద్ద శనివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. వినాయకపురానికి చెందిన గుంజా దావీద్, గుంజా శ్రీను లు కలిసి ఎలాంటి అనుమతులు లేకుండా వాగులో నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తుండగా పట్టుకున్నారు. రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ శంకర్‌రావు తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ అండ్ నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుంటుంది. ఉత్తరప్రదేశ్, బిహార్‌ల్లోని ఉత్తర ప్రాంతాల్లో చలి పెరగనుంది. దేశంలోని వాయువ్య ప్రాంతంతోపాటు తూర్పు మధ్యప్రదేశ్‌లో చలి గాలులు వీచే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.8	04.2
కోల్‌కతా	23.4	11.6
బెంగళూరు	27.2	14.7
ముంబై	29.6	15.7
చెన్నై	29.1	20.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	31.0/20.5	రాజమండ్రి	29.9/18.2
కర్నూలు	31.0/17.5	తాడేపల్లిగూడెం	29.9/18.2
అనంతపురం	30.8/15.0	చిత్తూరు	29.8/15.8
ఒంగోలు	30.6/20.1	తిరుపతి	29.8/15.8
మహబూబ్‌నగర్	30.6/16.1	విజయవాడ	29.7/17.0
నిజామాబాద్	30.6/14.4	హైదరాబాద్	29.6/13.1
మెదక్	30.5/10.3	రంగారెడ్డి	29.6/13.1
గుంటూరు	30.4/15.4	వరంగల్	29.3/12.0
కడప	30.3/16.0	నల్లగొండ	29.1/15.4
ఖమ్మం	30.2/09.4	కాకినాడ	29.0/18.5
ఆదిలాబాద్	30.2/07.4	శ్రీకాకుళం	28.8/14.4
కరీంనగర్	30.0/11.2	విజయనగరం	28.8/14.4
ఏలూరు	29.9/18.2	విశాఖపట్నం	28.7/18.5

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యాక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ ప్లస్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగపతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా:ద బాండ్ ఆఫ్ లవ్

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో శుక్రవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,160	1,160
పెసలు	4,500	1,900
కందులు	4,000	3,000
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	4,725	3,000
ఎండుమిర్చి	8,925	6,200
తాలు మిర్చి	4,000	3,500
పత్తి	5,050	4,000

–ఖమ్మం,వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	158	185

బీటీపీఎస్‌లో అరుదైన రికార్డు

64 రోజుల్లోనే బాయిలర్ డ్రమ్ము ఏర్పాటు



బాయిలర్ డ్రమ్ము వద్ద జెన్‌కో, బీహెచ్ఈఎల్ అధికారులు

మణుగూరు: మణుగూరు, పినపాక మండలాల సరిహద్దులో 1080 మెగా వాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)లో అరుదైన రికార్డు చోటు చేసుకుంది. యూనిట్–1 నిర్మాణంలో బాయిలర్ డ్రమ్మును అమర్చేందుకు ప్రత్యేక నిర్మాణాన్ని కేవలం 64 రోజుల్లోనే పూర్తి చేశారు. శనివారం సుమారు 70 మీటర్ల ఎత్తు ఉన్న బాయిలర్ డ్రమ్మును ఏర్పాటు చేశారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని ఉంచానూరు పవర్ ప్రాజెక్ట్‌లో 84 రోజుల వ్యవధిలో బాయిలర్ డ్రమ్ము ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా రికార్డు సాధిం చారు. బీటీపీఎస్‌లో శనివారం 135 టన్నుల బరువు ఉండే బాయిలర్ డ్రమ్మును కేవలం 64 రోజుల వ్యవధిలోనే ఏర్పాటు చేసి ఉత్తరప్రదేశ్ పవర్ ప్లాంట్ రికార్డును బ్రేక్ చేశారు. బీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ సీ.బాలరాజు సారథ్యంలో బీహెచ్ఈఎల్ అధికారులు, యూనిట్–1 నిర్మాణ సంస్థ ప్రణాళికాబద్ధ కృషితో ఈ రికార్డు సాధ్యమైంది. డ్రమ్ము ఏర్పాటుకు ముందు టీఎస్ జెన్‌కో డైరెక్టర్(ప్రాజెక్ట్) రాధాకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అన్ని వర్గాలకు అందుబాటులో 'శ్రీ సిటీ' గృహాలు

సీఈఓ గరికపాటి విజయ్



మాట్లాడుతున్న శ్రీసిటీ సీఈఓ గరికపాటి విజయ్

కొత్తగూడెం: ఖమ్మం సిటీలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలలో 'శ్రీ సిటీ' గృహాలు అందుబాటులో ఉన్నాయని ఖమ్మం శ్రీసిటీ సీఈఓ గరికపాటి విజయ్ తెలిపారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం రూరల్ మండలం అరెంపుల పంచాయతీలో రూపొందించిన శ్రీ సిటీకు తెలంగాణ క్రెడాయ్ రియాల్టీ–2017 అవార్డును దక్కినట్లు పేర్కొన్నారు.రూ.11 లక్షల నుంచే డబుల్ బెడ్రూం ఇల్లు మధ్య తరగతి ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం 100 ఎకరాలలో ఇళ్ల నిర్మాణం జరుగుతుందని, అనంతరం మరో 100 ఎకరాలలో రిసార్ట్స్, లగ్జరీ ఇళ్ల నిర్మాణంను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

గతేడాది కంటే పెరిగిన ముక్కోటి ఆదాయం

భద్రాచలం: భద్రాద్రి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ముక్కోటి ఉత్సవాలకు గతంలో కంటే ఆదాయం ఎక్కువగా వచ్చింది. సెక్టార్ టిక్కెట్లతో పాటు, ప్రసాదాల విక్రయాల్లోనూ గతేడాది కంటే ఆదాయం పెరగటం గమనార్హం. ముక్కోటి ఉత్సవాల సందర్భంగా ప్రసాదాలు, టిక్కెట్ల విక్రయాలకు సంబంధించిన వివరాలను శనివారం దేవస్థానం అధికారులు ప్రకటించారు. గతేడాది అన్ని రకాల టిక్కెట్లు కలపి 2718 విక్రయించగా, వీటి ద్వారా రూ. 16,19,500లు ఆదాయం వచ్చింది. ఈ ఏడాది 3466 టిక్కెట్లను విక్రయించి రూ. 21,52,250లు ఆదాయం వచ్చింది. అదే విధంగా గతేడాది ప్రసాదాల ద్వారా రూ. 17,07,095లు రాగా, ఈ సారి రూ. 18,77,430లు వచ్చింది. ఆన్‌లైన్‌లో ముందుగానే టిక్కెట్లను అందుబాటులో ఉంచటంతో పాటు, మిగతా టిక్కెట్లను కూడా దేవస్థానం ద్వారా విక్రయించే విషయంలో ఈఓ ప్రభాకర శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపడటం ద్వారానే ఆదాయం పెరిగింది.

ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం


భద్రాచలంఅర్బన్: తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజన సంక్షేమ ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాంతీయ సమన్వయ అధికారి ఏస్కే బురాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరిక్షకు 2018 సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని, పరీక్షకు దరఖాస్తులు చేసు కోవడానికి జనవరి 12వ తేదీన ఆఖరు తేదీ, వచ్చే నెల 4వ తేదీన ఈ ప్రవేశ పరీక్ష ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 నిముషాల వరకు వుంటుందని, ఇతర వివరాలుకు గురుకుల వైబ్ సైట్ http:// www. tgtwgurukulam. telangana. gov.in పరిశీలించాలని తెలిపారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు



రెవెన్యూ భూముల పరిశీలన



మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు

జూలూరుపాడు: సీతారామ ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంతో అటవీశాఖ కోల్పోయిన భూములకు బదులుగా రెవెన్యూ భూములను కేటాయించేందుకు రెవెన్యూ, అటవీశాఖాధికారులు శనివారం రెవెన్యూ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జక్కని స్వర్ణ మాట్లాడుతూ కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆదేశాల మేరకు సీతారామ ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంతో అటవీశాఖ కోల్పోయిన అటవీ భూముల కింద రెవెన్యూ భూములను అప్పగించేందుకు జూలూరుపాడు మండలంలో రెవెన్యూ భూములను పరిశీలించామన్నారు. జూలూరుపాడు రెవెన్యూ పరిధిలో 250, 218 సర్వే నంబర్లలోని భూములు, కాకర్లలో 82, 115, 217 సర్వే నంబర్లలో గల భూములు, పడమటనర్సాపురంలో 119, 165 సర్వే నంబర్లలో గల భూములను అటవీశాఖాకు బదలాయించేందుకు ఆ శాఖాధికారులకు చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు ఎఫ్‌ఆర్‌ఓ బి.నాగసాయిప్రసాద్, సెక్షన్ ఆఫీసర్ రాజేష్, బీట్ ఆఫీసర్ రాంబాబు, రెవిన్యూ సర్వేయర్ శ్రీనివాస్, వీఆర్‌ఓ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

11నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

జూలూరుపాడు: మండలంలోని కాకర్ల పంచాయతీ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ఈ నెల 11, 12, 13 తేదీల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఏపీ కృష్ణా జిల్లాకు ప్రత్యేక ఆహ్వానం ఉన్నట్లు వారు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ రూ.15,016లు, ద్వితీయ రూ.12,016లు, తృతీయ రూ.10,016లు, నాల్గో రూ. 8,016లు, అయిదో బహుమతి రూ.6,016లు, ఆరో బహుమతి రూ.4,016లు నగదుతోపాటు, షీల్డ్‌లు విజేత జట్లకు అందజేయడం జరుగుతుందన్నారు. కబడ్డీ పోటీల్లో పాల్గొనే జట్టు ఎంట్రీ ఫీజు రూ.400లు చెల్లించాల్సి ఉంటుందని, క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 9963278875 సంప్రదించాలని తెలిపారు.

స్టేట్ అథ్లెటిక్ మీట్‌కు స్వర్ణభారతి విద్యార్థి



చత్రపతినాథ్‌నుటఅభినందిస్తున్న దృశ్యం

సింగరేణి(కొత్తగూడెం): ఈ నెల 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని జీఎంసీ అథ్లెటిక్ స్టేడియంలో జరిగే స్టేట్ అథ్లెటిక్ మీట్‌కు సబ్ జూనియర్ విభాగానికి భద్రాద్రి కొత్తగూడెంజిల్లా రామవరంలోని స్వర్ణ భారతి పాఠశాలకు చెందిన శ్రీరాములు చత్రపతినాథ్ ఎంపికయ్యాడు. ఈ నెల 4న రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో జరిగిన పోటీలలో చత్రపతి నాథ్ 200 మీటర్ల అథ్లెటిక్ మీట్‌లో విజయం సాధించి, స్టేట్ అథ్లెటిక్ మీట్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ శైలజా, సీనియర్ కోచ్ ఆనంద్, జూనియర్ కోచ్ అమిత్ వేణు అభినందిస్తూ స్టేట్ మీట్‌లో పాఠశాల పేరును ఇనుమడింపచేయాలని ఆకాంక్షించారు.

స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూ పరిశీలన

పాల్వంచరూరల్: కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కర్మాగారం ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ భూమికోసం శనివారం మండలంలోని ఉల్వనూరు, చంద్రగూడెంలో మైనింగ్, రెవెన్యూ,అటవీ శాఖలకు చెందిన అధికారులు పరిశీలించినట్లు తహసీల్దార్ గన్యా తెలిపారు. స్టీల్ ప్లాంట్‌కు అవసరమైన ప్రభుత్వ భూమిని పరిశీలించిన వారిలో రఫీక్ అహ్మద్, కె.యాదగిరి, కె.నర్సింహారెడ్డి, ఏడీ ఎన్.రామాచారి, అజయ్‌కుమార్, శ్రీనివాసరావు ఉన్నారు.

ఒకరికి తీవ్ర గాయాలు

పాల్వంచ రూరల్: పెద్దమ్మతల్లి ఆలయ సమీపంలో బీసీఎం జాతీయ రహదారిపై శనివారం ఉప్పుసాకకు చెందిన గుగులోతు రామారావు ద్విచక్ర వాహనంపై భద్రాచలంవైపు వెళ్తుండగా ఎదురుగా వచ్చి ఆటో ఢీకొట్టడంతో కాలు విరిగి తీవ్ర గాయాల య్యాయి. ఈ ప్రమాదం జరిగిన సమయంలో భద్రాచలం ఏఎస్పీ సునీల్‌దత్ అటుగా వెళ్తూ క్షతగాత్రుడిని 108కు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి తరలించారు.

రామయ్యకు వైభవంగా కల్యాణోత్సవం

భద్రాచలం:

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శనివారం నిత్య కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భగుడిలో స్వామి వారికి తెల్లవారుఝామున సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. భద్రుని డిలో స్వామి వారి పాదుకలను గోదావరి పుణ్య జలాలతో అభిషేకించారు. అంతరాలయంలో పూజల అనంతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపంలోకి తీసుకొచ్చారు.

విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవేతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

నేడు కేంద్ర కన్సల్టెన్సీ ఇంజనీర్ల బృందం రాక

పాల్వంచరూరల్:

ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కర్మాగారం నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ కోసం సెంట్రల్ మినిస్ట్రీకి చెందిన మెటలర్జికల్ అండ్ ఇంజనీరింగ్ కన్సల్టెన్సీ (ఇండియా లిమిటెడ్)కి చెందిన నలుగురు ఇంజనీర్ల బృందం ఆదివారం పాల్వంచ మండలం ఉల్వనూరు, చంద్రాలగూడెం పంచాయతీలలో పర్యటిస్తుంది. జిల్లా పరిశ్రమల శాఖాధికారి అజయ్ కుమార్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఈ బృందంలో ముకుంద్ రాజన్ (ప్రాజెక్ట్ మేనేజర్), యుఎస్.రజాక్ (డీజీఎం), ఆనంద్ కుమార్ (జీఎం), శశిభూషణ్ కుమార్ (జీఎం) ఉంటారని పేర్కొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ A N U C D E, B.A., B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MCA, MBA, JMC, IT, BLISC, MLISC, MSW & ALL Competitive Coaching Center, MEE Acadamy, NTR Circle, Khammam. 9490519191, 9848460142. [M-871566]

■ Direct 10th, Inter, Degree (All), PG(All), MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, Ph.D, St.Aloysius March Exams. 9160081597, 7093266087. [HA-50868]

HOME TUTION

■ A-Z Home Tution : 1st-10th, Inter, IIT, Degree, Diploma, Engineering (all Sub) Welcome to Tutores. B. Upender Rao, Cell: 9493036780, 9848909676. [M-870848]

■ Venu Home tutions 1st to Inter all subjects EMCET, IIT, JEE, Spoken English, Polytechnic, Welcome to tutors. 9581090860, 9059397379. [M-597974]

DISTANCE EDUCATION

■ Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Sc, MSW, BLISC, MLISC, M.Com. Sri AIMS Educational Consultancy, Wyra Road, Khammam. Exams May-2018. Cont: 9704405505. [M-871621]

Real Estate

■ తల్లాడ బస్ స్టాండ్‌కు దగ్గరలో మరియు సర్కిల్‌కు దగ్గరలో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. వివరాలకు సంప్ర. సెల్ : 8985403602, 8639804260, 9603322079 [M-871620]

■ ఇల్లు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్స్, విల్లా, కమర్షియల్ షాపులు /కమర్షియల్ స్థలం, పొలాలు అమ్మిపెట్టబడును/ కొనిపెట్టబడును. కాట్రపల్లి నాగరాజ్,గాంధీచౌక్, ఖమ్మం. 9399342239. [M-598564]

HOUSE FOR SALE

■ ఖమ్మం ముస్తఫానగర్, బీసీ హాస్టల్ వెనుక 185 గజాలలో 6 గదుల ఇల్లు ఉడ్ వర్క్స్, డబుల్ బెడ్‌రూమ్, హాలు, కిచెన్, సిటౌట్ గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర: 9849313365. [M-597944]

■ ఖమ్మం మమత హాస్పటల్ రోడ్డులో శ్రీచైతన్య స్కూల్ ప్రక్కన 186 గజాల ఖాళీస్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 9908399451, 9949270684. [M-597947]

■ ఖమ్మం సూర్యానగర్, సాయినగర్ మాచే నూతనంగా నిర్మించబడిన 183 గజాలు మరియు 230 గజాలు గలవి ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 8185821113, 8185821116. [M-598541]

■ ఖమ్మంపట్టణం గాంధీచౌక్ (ఆంజనేయస్వామి విగ్రహం ఎదురుగా)లో షోరూమ్‌లకు అనువైనది. 225 చదరపు అడుగుల విస్తీర్ణంతో నూతనంగా నిర్మించబడిన గ్రౌండ్ ఫ్లోర్, 1st ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. లీజ్ మరియు అద్దెకు. సంప్ర: 9399908235, 8897048741 [M-598546]

INDEPENDENT HOUSE

■ ఖమ్మం, కోదాడ క్రాస్‌రోడ్డు దగ్గర 126, 106 గజాల్లో కొత్తగా నిర్మాణంలో ఉన్న ఇండ్లు 90% బ్యాంక్ లోన్‌తో అమ్మబడును. సెల్: 7731054616. [M-598556]

TO-LET

■ ఖమ్మం శ్రీనగర్‌కాలనీలో మెయిన్‌రోడ్‌కు దగ్గరలో 7000 Sft. లోగల 20 గదులతో ప్రతి గది 12/19 సైజు + వరండా పుష్కలమైన నీటి వసతి అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. 9866334456, 9441500500. [M-598540]

BULIDING FOR SALE

■ ఖమ్మం, వైరా రోడ్ UTF భవన్ ప్రక్కన, 104 గజాల (34x34), 8-2-148/1 ఇ.నెం. గల బిల్డింగ్ 2 షట్టర్స్ గలది (నెలకు 17 వేల అద్దె వచ్చేది) మొత్తం అమ్మకమునకు కలదు. సంప్ర. 9849301010. [M-871622]

పండ్లతోట అమ్మకం

■ 134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

PLOT FOR SALE

■ ఖమ్మం PSR రోడ్, రజకవీధి నందు 90 గజాలు తూర్పు ఫేసింగ్ ఖాళీ స్థలం అమ్మబడును. వివరాలకు సంప్రదించండి. 9440120594. [M-598565]

■ ఖమ్మంకు అతిదగ్గరలో 1,75000 లకే ప్లాట్. మరియు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. జీతం: 15-20వేలు. మనోజ. 7032044898. [M-598560]

■ VJA-HYD హైవే చిల్లకల్లు జంక్షన్ నుండి 3 Km తిరుమలగిరి నందు ఇళ్ళ మధ్య BT రోడ్ ఫేస్ తిరుమల గార్డెన్ నందు గజం కేవలం 2300/- మాత్రమే. Ph: 9392785678, 9394085188 [G-676394]

Services

PACKERS & MOVERS

■ మీరు ఇల్లు మారుతున్నారా! అయితే మేమున్నాం. గాయత్రి ప్యాకర్స్ & మూవర్స్, ఖమ్మం (ALL OVER INDIA). 9247881187, 9393769347. [M-597993]

BUSINESS OFFER

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

■ నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

జ్యోతిష్యం చెప్పబడును

■ గుబ్బల మంగమ్మతల్లి పూజని బట్టి జ్యోతిష్యం చెప్పబడును. కుటుంబం, ఆరోగ్యం, వ్యాపారం, ఉద్యోగం, వివాహం, వ్యవసాయం, మనఃశాంతి లేని వారికి పరిష్కారం చేయబడును. సుబ్రహ్మణ్యశాస్త్రి : 94923 53364 [M-871702]

TOURS & TRAVELS

■ 27/1 గంగాసాగర్ + కామక్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V- 599930]

COLD STORAGE SALE

■ ఖమ్మంలో ప్రకాష్‌నగర్ నందు మంచి రన్నింగ్ కండీషన్‌తో కలిగి విశాలమైన షెడ్, స్థలంతో లక్ష బస్తాల సామర్థ్యం గల గాయత్రి గార్గేయ కోల్డ్ స్టోరేజీ ప్రైవేట్ లిమిటెడ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 9440160090, 7675073009. [M-598567]

Wanted

■ KV Ramu బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు సూపర్‌వైజర్స్, సప్లయర్స్, క్లీనర్స్, డెలివరీ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర. 9948043318, 9885984236 [M-871615]

■ మీ ఇంటి దగ్గరే ఉంటూ మొబైల్ లేదా కంప్యూటర్ ద్వారా టైపింగ్‌చేస్తూ సంపాదించండి. వివరాలకు 9908810672. www.svonlinejobs.in. [M-598534]

■ మా బార్ & రెస్టారెంట్‌నందు పనిచేయుటకు సప్లయర్స్ & క్లీనర్స్ కావలెను. జీతం: 7,500/- (రెండు పూటలా భోజనం), అనిల్‌బార్ & రెస్టారెంట్, మున్సిపల్ ఆఫీస్ దగ్గర, స్టేషన్ రోడ్, ఖమ్మం. [M-598561]

■ సెక్యూరిటీ గార్డ్స్ / సూపర్‌వైజర్స్, మ్యాన్‌పవర్ కావలెను. ఉచిత వసతి, భోజనం ఫ్రీ. ఆదిత్య థియేటర్ రోడ్, ఖమ్మం. 9010305219. [M-598558]

■ హవేలి డెవలపర్స్ నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ / లేడీ టెలీ కాలర్ వెంటనే కావలెను. ఖమ్మం. 9885141117. [M-598559]

■ ప్రముఖ యూనివర్సిటీ వారి ఖమ్మం అడ్మీషన్ ఆఫీస్‌లో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ వెంటనే కావలెను. 8328446044. [M-598566]

■ ఖమ్మంలో ప్రముఖ సంస్థ నందు నెలకు 20వేలకు పైగా ఇంటిదగ్గరే వుంటూ సంపాదించే సువర్ణ అవకాశం. టెలికాలర్స్/మేనేజర్స్, మార్కెటింగ్ ఏజెంట్స్ & టీమ్‌లీడర్స్ కావలెను. 7675073211, 9640380806. [M-598539]

■ రీచార్జి బిజినెస్ ఒకేసిమ్, ఒకే మొబైల్, ఒకే అమౌంట్‌తో అన్ని ప్రీపెయిడ్/పోస్ట్‌పెయిడ్ మొబైల్స్, ఆల్ డీటీహెచ్/డేటాకార్డ్స్, కరెంట్‌బిల్స్ కొరకు అన్ని మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావాలి. 9032602529. [M-598562]

■ కటకం హోండా 2 వీలర్‌షోరూమ్, పాల్వంచ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్ వెంటనే కావలెను. సంప్ర: 9885496363. [M-598545]

■ తెలంగాణ గవర్నమెంట్‌చే గుర్తింపు పొందిన మా కంపెనీ నందు 7th to PG పాస్/ఫెయిల్ యువతీ యువకులకు పర్మినెంట్ జాబ్స్ కలవు. జీ: 8,500 నుండి 10,500, రూమ్‌ఫ్రీ + నో ఫీజు. 9949978301, 8374954530. [M-598548]

■ కొత్తగూడెంలోని FMCG కంపెనీలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Qly: Any Degree, 2Yrs Exp.), డెలివరీ బాయ్స్ (10th +) కావలెను. సెల్: 92469 33825, 95812 34530. [M-871704]

■ వైరాలోని N.V.S. గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో పని చేయుటకు స్వీపర్ మరియు సూపర్‌వైజర్ కావలెను. వివరాలకు సంప్ర. సెల్ : 9848517946, 998547496 [M-870900]

■ భద్రాచలంలో నూతనంగా ప్రారంభించిన HBCO సంస్థ బ్రాంచ్‌లలో వివిధ కేటగిరిలలో Staff / Workers గా పనిచేయుటకు 18 నుండి 28 సం॥లోపు యువకులు కావలెను. ఫోన్ : 95156 41533. V- 6174]

■ Wanted Sales Representatives for Reputed Surgical Organization in TELANGANA (Attractive Package) Mail your to hst2988@gmail.com. [L-604000]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లోఉండి ఇంటిపని, వంటపని, వృద్దుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ కంచిపట్టు, ఉప్పాడ, కుప్పడం, చెన్నైపట్టు, కాటన్ & సిల్క్స్, చందేరీశారీస్ మాచేత ప్రత్యేకంగా తయారు చేయబడిన హ్యాండ్లూమ్ చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ తయారీదారి రేట్లకే లభించును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు, కమీషన్‌పై వ్యాపారం చేయు వారు, మార్కెటింగ్ అనుభవం గలవారు. ఖమ్మం. 8309078854, భద్రాచలం: 9912608680, కోదాడ: 7095995498. [M-598563]

■ స్పాట్ జాయినింగ్ మీ జిల్లాలలోని ప్రముఖ Ltd.కంపెనీలలో పనిచేయుటకు సూ॥వైజర్స్,టీం లీడర్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500/- - 18,000/- OT రూం+ మీల్స్ ఫ్రీ. Q: 5th - డిగ్రీ. A to Z Solution 3-5/1 Shobha Colony, Bala nagar. ఫోన్: 9948896753, 9948853891. [H-694788]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



ఎన్ ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ పరికరాలు అందిస్తున్న సీపీ తఫ్సీర్ ఇక్బాల్(ఫైల్)

అజ్ఞాత ప్రవాసీ..

ఏ దేశమేగినా..ఎందు కాలిడినా
పల్లెను మరువలే.
పుట్టిన ఊరిని యాదిడవలే.
సాఫ్ట్‌వేర్ పెద్ద నౌకరీలతో ఎదిగిన పెద్దలు..
గ్రామ బిడ్డలేనన్న సోయిలోనే ఉండే.
అందుకే..కూల‘బడి’ పోనీయక ..
చదువులమ్మ మురిసేట్లు జేసే.
పేద బిడ్డలకు సరస్వతి కటాక్షం ప్రసాదించే..
రోగపీడితులకు వైద్య అభయం కల్పించి..
ముళ్లతోవ నరకాన్ని ‘తారు’మారు చేసి..
బీదాబిక్కికి మేమున్నామనే ధైర్యమిచ్చి..
పెద్ద‘మనీ’షులుగా నిలిచారు.
ఎప్పుడో ఓసారి వచ్చినా..
పరాయిదేశంలో పనిచేస్తున్నా..
జన్మభూమికి జై కొడుతూ ఆదర్శంగా
నిలుస్తున్నారు మన అజ్ఞాత‘ప్రవాసీలు’.
అందుకుంటున్నారు..
ఎందరివో వందనాలు.

జనవరి 9న ఎన్ఆర్ఐ (ప్రవాస భారతీయుల) దే సందర్భంగా...

పల్లెల అభివృద్ధికి చేయూతనిస్తున్న ఎన్ఆర్ఐలు

ఖమ్మంజెడ్పీసెంటర్:

ప్రవాస భారతీయులుగా పిలువబడే (నాన్ రెసిడెన్ట్ ఇండియన్స్)ఎన్ఆర్ఐలు పుట్టిన ఊరు, జిల్లాను అభివృద్ధి చేసుకుంటూ మమకారాన్ని తీర్చుకుంటున్నారు. 2014 సెప్టెంబర్‌లో 10మంది సభ్యులతో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆవిర్భవించగా..ప్రస్తుతం 3,200 మంది సభ్యులతో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. విదేశాల్లో ఉన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు, సభ్యులు జరిగిన పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా తెలుసుకొని పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు డిజిటల్ తరగతుల ఏర్పాటుకు కృషి చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 41 డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఇతర జిల్లాలో 50 తరగతులకు పరికరాలు అందజేశారు. జిల్లాలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ 25 పాఠశాలలను దత్తత తీసుకుంది. సౌకర్యాల ఏర్పాటుతో పాటు, విద్యా వలంటీర్లను, ట్యూటర్లను నియమించారు. సీతంపేట, గుదిమళ్ల, కిష్టాపురం, బైరవునిపల్లి, తాళ్లపెంట, గోవిందాపురం, లక్ష్మీపురంలలో విశేష అభివృద్ధి జరిగింది. ఖమ్మంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు రూ.35 లక్షలతో భవన నిర్మాణం చేపట్టారు. జిల్లాలో పలు పాఠశాలలకు 1500 బెంచీలను స్వచ్ఛంద సంస్థలతో కలిసి అందజేశారు. రూ.5 లక్షలతో తల్లాడ మండలంలోని గూడూరులో పాఠశాల నూతన భవనం నిర్మించారు. చింతకాని మండలం సీతంపేటలో రూ.4లక్షలతో ప్రభుత్వం పాఠశాలకు వసతులు కల్పించారు.



బెంచీల పంపిణీలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు(ఫైల్)



మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

వైద్యం.. పేదలకు అభయం

ఎన్ఆర్ఐ ఫౌండేషన్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తోంది. మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తోంది. ఎన్ఆర్ఐలు ప్రజల ఆరోగ్యం, పారిశుద్ధ్య, కేన్సర్, ఎయిడ్స్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లో శంకరయ్య ఐ ఫౌండేషన్ నిర్మాణానికి రూ.70 లక్షలు అందజేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ప్రతి నెలా ఉచిత కంటి వైద్య సేవలు, శస్త్ర చికిత్స సేవలు అందించనున్నారు. ఖమ్మం, మిర్యాలగూడెంలలో కేన్సర్ క్యాంప్‌లు, బోదకాలు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి..500 మందికి కిట్లు అందజేశారు. నగరంలో ఎయిడ్స్ బాలల కోసం హ్యాపీహోం భవన నిర్మాణానికి రూ.7లక్షలు, నిర్వహణకు రూ.13 లక్షలు అందజేశారు. పాల్వంచలో యువసేన అనాథ శరణాలయ నిర్మాణానికి రూ.15 లక్షలు, కొత్తగూడెంలో అమ్మ అనాథ శరణాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు, బెడ్ల కోసం రూ.లక్ష అందజేశారు. సారపాక వృద్ధాశ్రమం నిర్మాణానికి రూ.10 లక్షలు, అనాథ పిల్లల విద్యకు రూ 1.5 లక్షలు, పద్మశ్రీ వనజీవి రామయ్యకు ద్విచక్ర వాహనం కొనుగోలుకు రూ.60 వేలు, మధర్‌థెరిస్సా అనాథాశ్రమానికి రూ.60 వేలు అందజేశారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలకు సదస్సులు నిర్వహిస్తున్నారు.

18దేశాల్లో మనోళ్లు..

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పుట్టి పెరిగిన పలువురు మొత్తం 18 దేశాల్లో స్థిరపడ్డారు. పుట్టిన దేశం రుణం తీర్చుకునేందుకు ఏదేశంలో ఉన్నా నా దేశానికి ఏదో చేయాలనే తలంపుతో అందరూ ఒక్కటయ్యారు. ఖండాంతరాలు దాటినా డీఎన్ఎఫ్ వేదికగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సహకారంతో చిరాగ్, సుబంధ, తాళ్లూరి పంచాక్షరయ్య, మిత్రా, పువ్వాడ, తదితర ఫౌండేషన్ల సంయుక్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. కోర్ కమిటీ చైర్మన్ దొడ్డపనేని హరినాథ్‌బాబు, తాళ్లూరి జయశంకర్, ఆళ్ల రాధాకృష్ణ, బయ్యన్న బాబూరావు, మృధుల, జ్యోతి, బెల్లం మధులు విదేశాల్లో స్థిరపడి డీఎన్ఎఫ్‌ను వేదికగా మలిచారు. జిల్లాలో మొట్టమొదటిగా గుర్రం కిషన్‌రావు, నన్నక వెంకట్రావ్, కల్వల రాజేంద్రకుమార్, దొడ్డపనేని కనకయ్య, పసుమర్తి రంగారావు, నరేంద్ర స్వరూప్, కొంగర పురుషోత్తం, దండ్యాల లక్ష్మణరావులు క్రియాశీలకంగా పని చేశారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, సెక్రటరీ, కోశాధికారి పసుమర్తి రంగారావు, ఉపాధ్యక్షులు కల్వల రాజేంద్రకుమార్, గుర్రం కిషన్‌రావు, ముత్తినేని సురేష్‌కుమార్‌లతో పాటు పలువురు సభ్యులు సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నారు.



సిర్పూర్ కాగజ్‌నగర్‌లో డిజిటల్ పరికరాలు అందిస్తున్న ఫౌండేషన్ (ఫైల్)

సూదిరెడ్డి బ్రదర్స్..సూపర్

పురిటిగడ్డపై మమకారంతో అభివృద్ధి



సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ ఉన్నత పాఠశాల (ఫైల్)


పర్ణశాల: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నడుం బిగించి ముందుకొచ్చారు ప్రవాస భారతీయులు. నర్సాపురం గ్రామానికి చెందిన సోదరులు సూదిరెడ్డి రామకృష్ణా రెడ్డి (ఇంజనీర్), డాక్టర్ వీరారెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తమకు ఓనమాలు నేర్పి ఉన్నతస్థాయిలో నిలబెట్టిన పాఠశాలకు ఏదైనా చేయాలనే వీరి ఆలోచన గ్రామంలో ఓ మంచి పాఠశాల నిర్మాణానికి బాటలు వేసింది. తల్లిదండ్రుల పేరుతో సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ పాఠశాలను నిర్మించారు. 2004 నవంబర్ 1న అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించడం విశేషం. ఇప్పుడు ఈ బడిలో 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి ఏడాది 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సూదిరెడ్డి సోదరులు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తారు. పాదరక్షలు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేస్తుంటారు. వెంకటరమణా రెడ్డి ఇక్కడే ఉంటూ పాఠశాల బాగోగులు చూసుకుంటున్నారు.



పాఠశాలను ప్రారంభిస్తున్న అప్పటి సీఎం వైఎస్సార్ (ఫైల్)

పాఠశాలను సందర్శించిన రామకృష్ణారెడ్డి కుటుంబం (ఫైల్)







పాఠశాలకు సామగ్రి అందజేస్తున్న దృశ్యం(ఫైల్), (ఇన్‌సెట్) మహీధర్‌రెడ్డి (ఫైల్)

పోచారం బిడ్డ మమకారం

కూసుమంచి: ఎక్కడో ఎల్లలు దాటి విదేశాల్లో ఉంటున్నా..తాను పుట్టిన ఊరిపై మమకారంతో పోచారం గ్రామానికి చెందిన రామసహాయం మహీధర్ రెడ్డి సాయం చేస్తున్నారు. ఈయన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. వాషింగ్టన్ తెలంగాణా అసోసియేషన్ (వాటా)కు ప్రతినిధిగా కూడా వ్యవహరిస్తున్నారు. 2015లో రూ.లక్షతో పాఠశాలకు పలు వస్తువులను సమకూర్చారు. బెంచీలు అందజేశారు. కంప్యూటర్లను ఏర్పాటు చేయించారు. క్రీడా సామగ్రి, మైక్‌సెట్ వితరణ చేశారు. ఊరిలో రామాలయ నిర్మాణానికి తనవంతుగా సహకరించారు.





సుజాతనగర్ శ్రీ చెన్నకేశవ ఆలయ ముఖ మండపం, (ఇన్‌సెట్) ముమ్మనేని శ్రీనివాస్

ఆలయ అభివృద్ధికి కృషి..

సుజాతనగర్: సుజాతనగర్‌కు చెందిన ముమ్మనేని సుబ్బారావు, శేషుకుమారి దంపతుల కుమారుడు శ్రీనివాస్ అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో కంప్యూటర్ ఇంజనీర్‌గా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. శ్రీనివాస్ కొత్తగూడెం పట్టణంలో 10వ తరగతి చదువుకొని, ఇంటర్‌ను విజయవాడలో పూర్తి చేశారు. 1996లో ఉద్యోగరీత్యా అమెరికా వెళ్లారు. సుజాతనగర్‌లోని పురాతన కాలంనాటి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయ ముఖ మండపాన్ని నిర్మించేందుకు రూ.8 లక్షలు ఆర్థికసాయాన్ని తండ్రి ముమ్మనేని సుబ్బారావుకు అందజేశారు.

అంజనా పురంలో హర్షం..



నిర్మించిన అదనపు తరగతి గదులు



రమణారావు, స్వాతి దంపతులు

తల్లాడ: అంజనాపురం గ్రామానికి చెందిన అనుమోలు రమణరావు, స్వాతి దంపతులు ఊరి అభివృద్ధికి మేముసైతం అంటూ సహకరిస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అదే బడి బాగుకు తోడ్పాటునందిస్తున్నారు. మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు కుమార్తె స్వాతి, ప్రభాకర్‌రావు తండ్రి కొమ్మినేని రామయ్య పేరుతో నిధులు కేటాయిస్తున్నారు. ప్రభాకర్‌రావు కుమారుడు నవీన్‌చంద్ కూడా అమెరికాలో స్థిరపడి తన అక్క, బావలతో పాటు గత 15 ఏళ్లుగా పాఠశాలకు సహకారం అందిస్తున్నారు. 2005లో కొమ్మినేని రామయ్య పేరుతో అదనపు తరగతి గది నిర్మించారు. పాఠశాలకు 27 బెంచీలు, టేబుళ్లు, స్టూళ్లు అందజేశారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రతిఏటా ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్నారు. ప్రతి ఏటా పాఠశాలకు రూ.10వేలు ఇస్తున్నారు. ప్రోత్సాహక బహుమతులు, నోట్ బుక్‌లు పంపిణీ చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ నల్లాలు, పాఠశాలలో కలుపు మొక్కల నివారణకు మందు స్ప్రే చేయిస్తారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతారు. ప్రతి ఏటా ఆగస్టు 15న బహుముఖ కార్యక్రమాలకు నగదు అందజేస్తున్నారు. వారి స్ఫూర్తితో గ్రామంలోని మరి కొందరు ఫ్యాన్లు బహుకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో వారు మమేకమై ప్రభాకర్‌రావు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.



సమకూర్చిన బల్లలపై కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

8&9 సాక్షి weekend

ఆదివారం | జనవరి | 7 | 2018



ఊరి బా... కోరేటో...

బస్వా... అన్నాద... తాపత్ర...

ఖమ్మంజెడ్పీసెంటర్: సొంత ఊరు, కన్న తల్లి రుణం తీర్చుకోవాలనే నానుడిని ఆ అన్నదమ్ములు పాటిస్తున్నారు. కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన దొడ్డపనేని పెద్ద పిచ్చయ్య, తిరుపతమ్మ దంపతులకు ఆరుగురు కుమారులు. వారిలో ముగ్గురు ఆమెరికాలో స్థిరపడ్డారు. మాతృభూమిపై అభిమానంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1967లో దొడ్డపనేని నారాయణ ఆమెరికా వెళ్లారు. అనంతరం అన్నదమ్ములను అక్కడికి తీసుకెళ్లారు. 1993లో తండ్రి మరణించడంతో ఆయన పేరుమీదా కొణిజర్ల, బస్వాపురం గ్రామాల్లో బస్‌షెల్టర్ నిర్మాణాలు చేపట్టారు. సొదరులు హరినాథబాబు, వెంకటేశ్వర్లు, సహకరంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు నిర్వహించారు.

కొన్ని సేవా కార్యక్రమాలు

- కొణిజర్లలో తండ్రిపేరుతో బస్‌షెల్టర్ నిర్మాణం
- బస్వాపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం, నిధులు
- బస్వాపురంలో తల్లిదండ్రుల పేరుతో బస్‌షెల్టర్ నిర్మాణం
- బస్వాపురం, లింగగూడెంలలో 1995లో 1200 గజాలస్థల దానం
- బోరు, గేటు, బెంచీలు, టీవీ, మధ్యాహ్న భోజనానికి వంటసామగ్రి అందజేత
- దేవాలయాల్లో బోర్లు, మోటార్ల సౌకర్యం. మంచినీటి ట్యాంక్ నిర్మాణం



కాటే...

బడే మా గుడి..

మల్లెలమడుగు, జగ్గారంలో అభివృద్ధి చేసిన ఎన్‌ఆర్‌ఐలు

జగ్గారం పాఠశాలలో బోరును ప్రారంభిస్తున్న కొమ్మినేని లింగయ్య దంపతులు







మల్లెలమడుగు హైస్కూల్‌కు రూ.లక్ష చెక్కునిస్తున్న కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, (ఇన్‌సెట్) జగ్గారానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ అన్నాదమ్ములు కొమ్మినేని గురుప్రసాద్, సతీష్ (ఫైల్)

అశ్వాపురం: చిన్నతనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతికి బాటలు వేసిన పాఠశాలలను విస్మరించకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఇతర దేశాల్లో స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. జగ్గారానికి చెందిన అన్నాదమ్ములు కొమ్మినేని గురుప్రసాద్, కొమ్మినేని సతీష్, మొండికుంటకు చెందిన కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, జాలె సుధాకర్‌రెడ్డి, చావా విజయసారధి వివిధ పనులు చేయించారు. జగ్గారం గ్రామానికి చెందిన కొమ్మినేని గురుప్రసాద్, కొమ్మినేని సతీష్‌లు అమెరికాలో స్థిరపడ్డారు. తమ తండ్రి కొమ్మినేని లింగయ్య మార్గనిర్దేశంలో పనులు చేయించారు. డిజిటల్ టీవీ, విద్యుత్ మోటర్ ఏర్పాటు చేశారు.

- మొండికుంట గ్రామానికి చెందిన కందిమళ్ల సత్యనారాయణరెడ్డి గత కొన్నేళ్లుగా అమెరికాలో ఉంటూ..అమెరికా తెలంగాణ సంఘం(ఆటా) అధ్యక్షుడిగా ఎదిగారు. తాను చదువుకున్న మల్లెలమడుగు హైస్కూల్‌లో తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు రూ.1లక్షతో వాటర్ ప్యూరీఫయర్ యంత్రాన్ని వితరణగా అందజేశారు. రూ.10వేలతో పాఠశాల ప్రధాన ద్వారానికి గేట్ ఏర్పాటు చేశారు. సీతారాంపురంలోని మానవీయ వృద్ధాశ్రమానికి రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేశారు.
- మల్లెలమడుగు గ్రామానికి చెందిన చావా విజయసారధి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. ఆయన తనకు విద్యాబుద్ధులు నేర్పిన మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.40వేలతో బోరు, మోటార్, పైపులైన్ వేయించారు.
- మొండికుంట గ్రామానికి చెందిన జాలె సుధాకర్‌రెడ్డి గత కొన్నేళ్లుగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. మల్లెలమడుగు హైస్కూల్‌లో విద్యార్థుల కష్టాలు తీర్చేందుకు పాఠశాలలో రూ.30వేలతో మరుగుదొడ్లు నిర్మించారు.





స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌ఓఆర్ ప్లాంట్ (ఫైల్)

అన్నపురెడ్డిపల్లికి చేయూత



గ్రామంలో నిర్మించిన రామాలయం (ఫైల్)

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన అనేక మంది వివిధ దేశాల్లో ఉంటూ గ్రామానికి తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. బోయినపల్లి కల్యాణ్ అమెరికా లోని కాలిఫోర్నియా రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడి తాను చదువుకున్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 2015లో రూ.2 లక్షలు వెచ్చించారు. తాత బోయినపల్లి గోపాల్‌రావు పేరుతో ఆర్‌ఓఆర్ ప్లాంట్‌ను సమకూర్చారు. ఇదే గ్రామానికి చెందిన వేముల పూర్ణ చంద్రరావు ఖతర్ దేశంలో ఇంజనీర్‌గా స్థిరపడి ప్రతి సంవత్సరం 2 వేల నోట్ పుస్తకాలను అందజేస్తున్నారు. ఎన్‌ఆర్‌ఐ సంఘం వేకువ ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్నారు. గ్రామం నుంచి అమెరికాలో స్థిరపడిన వేముల పవన్, వేముల అజయ్, శ్రీనివాసరావు, వేముల మురళీమోహన్, కోటగిరి రేణుక కోందడ రామాలయాభివృద్ధికి నిధులు కేటాయించారు.

ఆస్ట్రేలియా నుంచి కాట్రపాడుకు..

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, గ్రామీణ జీవనం

అశ్వారావుపేట: కాట్రపాడు గ్రామానికి చెందిన సరిపల్లి వెంకట విజయపృథ్వీరాజు ఎస్‌బీఐలో విధులు నిర్వహించి 2000లో స్వచ్ఛంద విరమణ చేసి ఆస్ట్రేలియాకు వెళ్లి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేశారు. 2006లో తిరిగి కాట్రపాడు వచ్చేశారు. హైదరాబాదులో ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ ఉన్నా..కాట్రపాడులోనే స్థిరపడిపోయారు. పిత్రార్జితంగా వచ్చిన 20ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. పొగాకు, వరి, జీడితోటలో చేసుకుంటూ.. కాలక్షేపం కోసం జాతికోళ్లు పెంచుకుంటున్నారు. ఇక కాట్రపాడును వదిలేది లేదని, ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామంలో ఉన్న సంతోషం, ఆరోగ్యం ఎక్కడా లభించదని ఆయన అభిప్రాయం. సేంద్రియ ఎరువులతో పండించిన బియ్యం, ఇంటి ఆవరణలో ఎరువులు చల్లకుండా పండించిన కూరగాయలు, ఆకుకూరలే ఆయన ఆహారంగా తీసుకుంటారు. కాలుష్యానికి దూరంగా చదువు, ఉద్యోగం అన్నింటినీ విడిచి నేను హ్యాపీ అంటున్నారు పృథ్వీరాజు.

ఇంటివద్ద కోళ్ల పెంపకంతో.. (ఇన్‌సెట్) ఆస్ట్రేలియాలో పృథ్వీరాజ్ (ఫైల్)



నన్నపనేని సేవలు భేష్..

జీ నిర్మాణం (ఫైల్)



భద్రాచలం: అమెరికాలో స్థిరపడిన భద్రాచలం వాసి నన్నపనేని మోహన్ తన సొంతగ్రామ అభివృద్ధి చేదోడువాదోడుగా నిలిచారు. నన్నపనేని మోహన్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించి, దాని ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. తానా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. భద్రాచలం పట్టణంలోని కొర్రాజుల గుట్టలో చదువుకున్న పాఠశాల శిథిలావస్థలో ఉండడాన్ని చూసి చలించిన ఆయన దాని అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఇతర దేశాల్లో స్థిరపడిన తన తోటి మిత్రుల సహకారంతో 2012లో రూ.50 లక్షలతో ఆధునికీకరించారు. కొర్రాజుల గుట్ట పాఠశాలను నాటి నుంచి నన్నపనేని ఉన్నత పాఠశాలగా మార్పు చేశారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికివచ్చే భక్తుల సౌకర్యార్థం రంగనాయకుల గుట్టపై రూ.30 లక్షలతో ఆధునిక కాటేజీని నిర్మించారు. గోదావరి వరదల సమయంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం పరిసరప్రాంతాల్లోని అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులు కట్టి చదివిస్తున్నారు.



నన్నపనేని మోహన్ నిర్మించిన పాఠశాల





అమెరికాలోని చికాగోలో ఉంటున్న రేగళ్లకు చెందిన రాంకిషన్ ప్రసాద్, మాజీ ప్రధాని పీవీ కూతురు విజయ తదితరులు

ఆ కుటుంబం..ఎంతో ప్రత్యేకం

రూ. లక్షలు వెచ్చిస్తున్న ఎన్‌ఆర్‌ఐలు ● దివంగత ప్రధాని పీవీ కూతురూ చేయూత

కొత్తగూడెంరూరల్:

లక్ష్మీదేవిపల్లి మండలంలోని రేగళ్ల గ్రామ పంచాయతీకి చెందిన ఎస్‌వీ.రామారావు, సుశీలబాయి కుటుంబ సభ్యులు పలు అభివృద్ధి పనులకు ప్రోత్సాహకం అందిస్తున్నారు. వీరికి తొమ్మిదిమంది సంతానం కాగా..పెద్ద కుమారుడు రాంకిషన్‌ప్రసాద్, మూడో కుమారుడు రాంగోపాల్, నాలుగో కుమార్తె విజయజ్యోతి, ఐదో బిడ్డ ప్రసన్న అమెరికాలోని చికాగో, డల్లాస్‌లో నివాసముంటారు. ఇందులో రాంకిషన్ ప్రసాద్, అతని భార్య (మాజీ ప్రధాని పీవీ. నర్సింహారావు కూతురు విజయ) అమెరికాలోని షికాగోలో డాక్టర్లులుగా పని చేస్తున్నారు. డల్లాస్‌లో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న సోమరాజు రాంగోపాల్‌లు, విజయజ్యోతి, ప్రసన్నలు తమ సొంతూరు రేగళ్ల గ్రామంలో విద్యాభివృద్ధి, ఆధ్యాత్మిక సేవకు రూ.18 లక్షలు వెచ్చించారు. పెద్దతండా గిరిజన ఆశ్రమ పాఠశాలకు రెండెకరాలు, మున్నీతండా బడికి 30 కుంటలస్థలం అందజేశారు. రేగళ్ల కోదండ రామాలయ నిర్మాణానికి రూ.18 లక్షలు, విజయజ్యోతి స్థానిక ఆలయ అయ్యగారికి మూడేళ్లుగా నెలవారీ వేతనం అందజేస్తున్నారు.

విద్యా దాతలు

ఎన్‌ఆర్‌ఐ తేళ్ల గోపాలరావు కుటుంబం కృషి

తేళ్ల గోపాలరావు కుటుంబ సభ్యులతో పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు (ఫైల్)



మధిర:

తేళ్ల సకమోటో ఫౌండేషన్ ద్వారా విద్యాభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. మధిర మండలం రాయపట్నం గ్రామానికి చెందిన తేళ్ల గోపాలరావు 1955–56 కాలంలో ఇక్కడే పాఠశాల విద్య పూర్తి చేసి, ఉన్నత చదువుల తర్వాత సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగం నిర్వహించి అమెరికా వెళ్లి స్థిరపడ్డారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. వారంతా ఉన్నతస్థాయిలో ఉన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికీ తేళ్ల గోపాలరావు కుటుంబం ఈ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తోంది. ఈ ప్రాంతంపై ఉన్న మమకారంతో ఆయన నిధులు మంజూరు చేస్తున్నట్లు టీవీఎం పాఠశాల పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు చెబుతున్నారు. 'తేళ్ల సకమోటో ఫౌండేషన్' ద్వారా కుమారుడు విజయ్‌కుమార్, కోడలు సకమోటో ఆర్థిక సహకారం అందిస్తున్నారు. 2003లో రెండంతస్తుల భవనాన్ని, ప్రహరీని, ఫర్నీచర్‌ను, సైకిల్ స్టాండ్‌ను, మరుగుదొడ్లను నిర్మించారు. విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. నాలుగు సంవత్సరాల క్రితం భవన మరమ్మతులకు, ప్రత్యేక సౌకర్యాల కోసం అదనంగా నిధులు మంజూరు చేశారు. సీపీఎస్ పాఠశాలకు ప్రహరీ, భవన మరమ్మతులకు రూ.3.50లక్షలు మంజూరు చేశారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రహరీకి 25వేల డాలర్లు, 10వేల డాలర్లతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. మడుపల్లి హైస్కూల్‌కు 50వేల డాలర్లు మంజూరు చేశారు. ఆయన స్వగ్రామం రాయపట్నంలో పశువుల ఆస్పత్రి భవనాన్ని నిర్మించారు. పాఠశాలకు ఫర్నిచర్ అందజేశారు. అన్నారం హైస్కూల్ ప్రహరీకి, మధిరలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు ఇవ్వనుంది.



తేళ్ల సకమోటో ఫౌండేషన్‌తో నిర్మించిన ఉన్నత పాఠశాల భవనం

టీవీఎం పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్



భైరవునిపల్లిలో 'పెందుర్తి' ఆదర్శం..



రూ.6 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు



డబుల్ డెస్క్ బల్లలు

నేలకొండపల్లి:

మండలంలోని భైరవునిపల్లి మారుమాలు గ్రామానికి చెందిన పెందుర్తి మధుసూదన్‌రావు కుటుంబ సభ్యులు పెందుర్తి త్రిభువన్‌కుమార్, పెందుర్తి రవీంద్ర, పెందుర్తి ఉషారాణి, మైలవరపు విజయలు విదేశాల్లో స్థిరపడి ఊరి బాగుకు నిధులు కేటాయిస్తున్నారు. పెందుర్తి మధుసూదన్‌రావు మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి..ముఖ్యంగా విద్యాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నారు. లక్షలాది నిధులు కేటాయిస్తున్నారు. అంగన్‌వాడీ, పాఠశాలలకు రంగులు వేయించడం, మోడల్ తరగతి గదుల ఏర్పాటుతో పాటు రూ.6లక్షలు పెట్టి అదనపు గదులు కూడా నిర్మించారు. రూ.1 లక్షతో ఫర్నీచర్ బల్లలు, టేబుళ్లు, బీరువాలు అందించారు. రూ.60వేల విలువైన స్థలం వాటర్ ట్యాంక్ కోసం కేటాయింపు. 13 వందల మందికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేదపిల్లల ఉన్నత చదువులకు రూ.2.50 లక్షలు అందించారు. అజయ్‌తండా నుంచి భైరవునిపల్లి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు 30సైకిళ్లను రూ.1.5 లక్షలతో కొనుగోలు చేసి అందజేశారు. ముగ్గురు వలంటీర్లకు జీతాలు ఇస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్‌షెల్టర్‌ను నిర్మించారు.



విద్యార్థులకు అందించిన సైకిళ్లు

మన సంప్రదాయానికి జై..

అశ్వారావుపేట: అశ్వారావుపేటకు చెందిన మెకానికల్ ఇంజనీర్ శ్రీమంతుల లక్ష్మీరోహిణికి ఆంధ్రప్రదేశ్‌లోని నూజివీడుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నల్లమూడి శరత్‌బాబుతో పెద్దలు వివాహం జరిపించాక వారు అమెరికాలో స్థిరపడ్డారు. శరత్‌బాబు జనరల్ మోటార్స్‌లో ఉద్యోగం చేస్తుండగా లక్ష్మీరోహిణి మెకానికల్ ఇంజనీర్ అయినా గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. వీరికి ఇద్దరు కుమార్తెలు. అమెరికాలోని అట్లాంటాలో సొంతిల్లు నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం లక్ష్మీరోహిణి గృహిణిగా ఇద్దరు కుమార్తెలకు తెలుగు సంప్రదాయాలను వివరిస్తూ..వారితో మాతృభాషలోనే మాట్లాడుతుంటారు. తెలుగు సంప్రదాయ వస్త్రధారణపై అవగాహన కల్పిస్తూ, మన పండగలను తమ నివాసంలో నిర్వహిస్తుంటారు. అమెరికాలోని హిందూ దేవాలయానికి వెళ్లడం చేస్తూ, మెహందీ, దీపావళి పండగలు నిర్వహిస్తారు.

అమెరికాలో ఆలయం వద్ద శరత్, రోహిణి కుటుంబం



నాన్నా, చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మరమనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పని సరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనుల లోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy

U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L


MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి





సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.



వెండితెర



తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **లచ్చి:** విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). **జవాన్:** దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), **ఖాకీ:** శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), **సప్తగిరి ఎల్ఎల్బీ:** శ్రీపూర్ణ (కొత్తగూడెం), **గృహం:** వేణుగోపాల్ (పాల్వంచ), **లండన్ బాబులు** శాంతి, (పాల్వంచ), **తొలి పరిచయం:** పరమేశ్వరి (కొత్తగూడెం)

22 నుంచి వన్యప్రాణుల గణన

పాల్వంచరూరల్:

నాలుగేళ్లకోసారి కేంద్రం నిర్వహించే వన్యప్రాణుల గణన ఈ నెల 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు జరపనున్నట్లు వన్యమృగాల సంరక్షణ విభాగం ఎఫ్డీఓ ఎం.నాగభూషణం శనివారం తెలిపారు. వన్యప్రాణల గణన ప్రక్రియలో అయాభరణ్యం పరిధితోపాటు ఇతర డివిజన్ల పరిధిలో కూడా ప్రారంభం అవుతుందన్నారు. గణనలో శిక్షణ పొందిన 11 మంది అటవీ సిబ్బందితో లెక్కింపు జరుగుతుందన్నారు. ఒక క్యూర్ లీడర్ (బీట్ ఆఫీసర్)తోపాటు ఆయనకు సహాయకుడిగా మరో అటవీ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులు సంచరించే నిర్దేశించిన ప్రదేశాల్లో 22 నుంచి 24 వరకు, ఎడ్లబండ్ల బాట, వాగులు, వంకలు తదితర అటవీ ప్రాంతంలో 25 నుంచి 28 వరకు లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. పులులు, చిరుతలు, దుప్పులు అటవి దున్నలు తదితర వన్య ప్రాణుల లెక్కింపు జరుగుతుందన్నారు.


వన్య ప్రాణుల పాద ముద్రలను సేకరిస్తున్న అధికారులు (ఫైల్)

ఆర్థిక సాయం అందజేత

పాల్వంచ: రెండు రోజుల క్రితం పునుకుల గ్రామస్తుడు మాడుగుల చిన్న భద్రయ్య మొండి కట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతని కుటుంబానికి శనివారం వెంగళరావు కాలనీకి చెందిన సమ్మిడి జనార్థన్ రెడ్డి రూ.5వేల నగదును తన మిత్ర బృందంతో కలిసి ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడిక శ్రీనివాస్, ఆవుల మధు, కాశయ్య పాల్గొన్నారు.

వార్డుల్లో ముస్లిం మైనార్టీ కమిటీలు వేస్తాం

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెంపట్టణం, రామవరంలోని అన్ని వార్డులలో ముస్లిం మైనారిటీ కమిటీలు వేస్తామని పట్టణ మైనార్టిసెల్ అద్యక్షులు షేక్జానీ పాష అన్నారు. కొత్తగూడెం పట్టణ ముస్లిం మైనార్టీ అద్యక్షనిగా ఎస్కె జానిపాష ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామవరంలోని ఇందిరా భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 33 వార్డులలో ముస్లిం మైనారిటీ కమిటీలు వేస్తామన్నారు. తనను కొత్తగూడెం పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ పట్టణ అద్యక్షునికిగా ఎంపికకు సహకరించిన టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిండెంట్ మల్లు భట్టివిక్రమార్క, డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవకు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్కు స్థలం కేటాయింపుపై ఆందోళన తప్పదు

కొత్తగూడెంరూరల్: కేఎస్ఎం కాకతీయ స్కూల్ ఆఫ్ మైనింగ్ స్థలాన్ని కలెక్టర్ కార్యాలయానికి కేటాయించటాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ తెలిపారు. శనివారం కేఎస్ఎం కళాశాల స్థలాన్ని కలెక్టరేట్ కేటాయించటంపై రూపొందించిన పోరాట కార్యక్రమాల కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నవతన్, బాల అఖిల్, నర్మద, అనిత, స్వప్న, రాజేశ్వరి, శ్యామ్ తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాల్వంచరూరల్: పది రోజుల క్రితం విషపూరిత గుళికలు మింగి చికిత్స పొందుతున్న మహిళ శుక్రవారం రాత్రి మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని నాగారానికి చెందిన పాశం లక్ష్మి(32), భర్త శ్రీను మద్యానికి బానిసై ఇబ్బందులకు గురిచేస్తుండటం, అనేకసార్లు వారించినా మద్యం మానకపోవడంతో లక్ష్మి మనస్థాపానికి గురైంది. గతనెల 27వ తేదీన ఇంట్లో విషపూరిత గుళికలు మింగింది. భద్రాచలానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈఓపీఆర్డీ భారతి బదిలీ

జూలూరుపాడు: పాపకొల్లు పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు జరిగినట్లు నిర్ధరణ కావడంతో జూలూరుపాడు ఇన్చార్జ ఎంపీడీఓగా అదనపు బాధ్యతులు నిర్వహిస్తున్న ఈఓపీఆర్డీ భారతితోపాటు, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా బదిలీ వేటు పడింది. కలెక్టర్ రాజీవ్గాంధీ ఆదేశాల మేరకు డీపీఓ ఆర్.ఆశాలత ఈఓపీఆర్డీని, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈఓపీఆర్డీ భారతిని మణుగూరు ఎంపీడీఓ కార్యాలయానికి, పాపకొల్లు, కాకర్ల పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వర్తిస్తున్న ఎల్.శంకర్, ఎస్కే యాకుబ్ ఆలీని అశ్వారావుపేట మండలానికి బదిలీ అయ్యారు. పంచాయతీ నిధుల వినియోగంలో అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరణ కావడంతో పరిపాలన పరమైన ఇబ్బందిని దృష్టిలో పెట్టుకుని ఈఓపీఆర్డీ, ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు స్థానం చలనం కల్పించారు. పాపకొల్లు పంచాయతీ నిధులు రూ.9 లక్షలకు సంబంధించిన క్యాష్బుక్, చెక్ బుక్, రికార్డుల అప్డేట్ అస్తవ్యస్తంగా ఉన్నట్లు విచారణలో తేలడంతో వీరిపై బదిలీ వేటు పడినట్లు తెలుస్తోంది.

స్టీల్ ప్లాంట్ కుటుంబాలను ఆదుకోవాలి

పాల్వంచ: గతంలోని ఏపీ స్టీల్ ప్లాంట్లో ఉద్యోగులు పోయిన కారిమ్రక కుటుంబాలకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కొమ్మవరపు ఆదాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ పరిధిలోని బంగారు రామస్వామి గుంపు, పిచ్చయ్య బంజర, శేఖరం బంజర, నవభారత్, జగ్గుతండా ప్రాంతాల ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాం మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా బిక్కులాల్, సక్రు, భిక్షం, సుందర్రావు, రాధ, రామకృష్ణ, దశరదమ్మ, సేవియా, భద్రు, రమణమ్మ, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ బహిష్కరణ

విలేకరులతో హెచ్ 64 రాష్ట్ర అధ్యక్షుడు పోటు ప్రసాద్

పాల్వంచ: తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) హెచ్64 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విదుర్గా అశోక్ను యూనియన్ నుంచి బహిష్కరిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పోటు ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కేటీపీఎస్ కాలనీలోని యూనియన్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ దుర్గా అశోక్ బాధ్యతాయుతమైన పోస్టులో ఉండి సంఘ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాడని, కొంత కాలంగా అధికార పార్టీ అనుబంధ సంఘంతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నాడని, దీంతో అతడిని యూనియన్ నుంచి, ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నామన్నారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ కేటీపీఎస్ కాలుష్యం వల్ల ఇక్కడ ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు కొమ్మవరపు ఆదాం, పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.

బసవన్నలకు ఆటంకం కలిగించం: ఎస్పీ

సాక్షి, కొత్తగూడెం: సంక్రాంతి పర్వదినం సందర్భంగా గంగిరెద్దులను ఆడించే వారికి పోలీస్ శాఖ నుంచి ఎలాంటి ఆటంకం కలిగించమని జిల్లా ఎస్పీ అంబర్కిషోర్ ఝా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగువారి సంప్రదాయంలో భాగంగా నిర్వహించే ఈ డూడూ బసవన్న ఆటలు వారసత్వంగా వస్తున్నాయని, అలాంటి వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా జిల్లాలో పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తెలుగువారి సాంప్రదాయ పండుగ అయిన సంక్రాంతిలో భాగమైన ఈ గంగిరెద్దుల ఆటలను స్వేచ్ఛగా కొనసాగించవచ్చున్నారు.

అంధత్వం అభివృద్ధికి ఆటంకం కాదు

సూపర్బజార్(కొత్తగూడెం): అంధత్వం అనేది వ్యక్తి అభివృద్ధికి ఆటంకం కాదని త్రీటౌన్ ఎస్సై శ్రీధర్ అన్నారు. శనివారం అంధుల అక్షర దాత లూయీ బ్రెయిలీ 166వ వర్ధంతిని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టీవీపీఎస్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా ఆస్పత్రిలోని సదరం శిబిరం నిర్వహిస్తున్న ప్రాంగణంలో జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై శ్రీధర్ ముందుగా లూయీబ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీవీపీఎస్ అధ్యక్షుడు గండపనేని సతీష్, రామ్మోహన్రావు, రాజశేఖర్, డీపీఎం దుర్గయ్య, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న దృశ్యం

Zone Guide

కొనసాగుతున్న 33/11 కేబుల్ విస్తరణ పనులు

కొత్తగూడెంటౌన్: పట్టణ పరిధిలో 33/11 కరెంట్ కేబుల్ విస్తరణ ఏర్పాట్లు శనివారం పలు ప్రాంతాల్లో జరిగాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం-నార్త్, కొత్తగూడెం సౌత్ అండ్ కొత్తగూడెం రూరల్, సెక్షన్ల పరిధిలోని లైన్లలో చెట్ల కొమ్మల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి పనులు చేశారు. రామవరం, చుంచుపల్లి, పాతకొత్తగూడెం, గాజులరాంబస్తీ, ఎంజీ రోడ్డు, గరిమెళ్లపాడు, రుద్రంపూర్, ఎ-పవర్హౌస్ బస్తీ, సీతంపేట, రాఘవపురం, నిమ్మలగూడెం, కోమిరెడ్డి మరియు నాయకుల గూడెంలో పనులను నిర్వహించినట్లు చుంచుపల్లి ఏఈ జీ. లక్ష్మీనారాయణరావు తెలిపారు.

ఇగ్నో కోర్సులలో ప్రవేశానికి గడువు పెంపు

కొత్తగూడెం: ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో) అందించే వివిధ పీజీ, యూజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తు చేసుకునేందుకు అఖరు తేదీని ఈ నెల 31 వరకు పొడిగించినట్లు రామచంద్ర డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ నరసింహాకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యూజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సులలో చేరే వారికి అర్హత గల వారికి ఫీజు వాపసు విధంగా సైతం ఉం దన్నారు. మరిన్ని వివరాలకు 98491 65668ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు: సీపీఎం

చుంచుపల్లి: జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో నిరంతర పోరాటాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కన్పిస్తుందని అన్నారు. అన్ని వనరులకు నిలయంగా ఉన్న జిల్లాను పాలకులు అభివృద్ధి పదంలో నడిపించకపోవడం శోచనీయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు అన్నవరపు సత్యనారాయణ,మచ్చా వెంకటేశ్వర్లు, యలమంచలి రవి, పుల్లయ్య,గుగులోతు ధర్మా పాల్గొన్నారు.

‘భవదీయార్చన సేయుచో(బ్రథమ పుష్పంబెన్న సత్యంబు..’



కె. శ్రీనివాస చారి
తెలుగు పండిట్,
సూర్యాపేట.

6. శతక మధురిమ

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. (మార్కులు 5)

1. **భవదీయార్చన సేయుచో(బ్రథమ పుష్పంబెన్న సత్యంబు, రెండవ పుష్పంబు దయాగుణం, బతి విశిష్టం బేకనిష్టా సమోత్సవ సంపత్తి తృతీయ పుష్పమది భాస్వద్భక్తి సంయుక్తి యోగవిధానం బవి లేని పూజల మదింగైకోవు సర్వేశ్వరా**

ప్రతిపదార్థం
సర్వేశ్వరా = ఓ సర్వేశ్వరా
భవయ + అర్చన = నీ పూజ
సేయుచో = చేసేటప్పుడు
సత్యంబు = సత్యం, ఎన్నన్ = పరిగణించగా
ప్రథమ పుష్పంబు = మొదటి పుష్పం
దయాగుణంబు = దయాగుణం
రెండవ పుష్పంబు = రెండో పుష్పం
అతి విశిష్టంబు = మిక్కిలి గొప్పదైన
ఏక నిష్టా = ఏకాగ్రతతో
సమ+ఉత్సవ సంపత్తి = నిండిన ఆనందం
తృతీయ పుష్పము = మూడో పుష్పం
అది = ఆ పూజ
భాస్వత్ = బాగా ప్రకాశించే
భక్తి సంయుక్తి = భక్తితో కూడిన
యోగ విధానంబు = యోగ విధానం
అవి = ఆ సత్యం, దయ, ఏకాగ్రత
లేని పూజలన్ = లేని పూజలను
మదిన్ = నీ మనసులోకి
కైకోవు= గ్రహించవు కదా

2. **సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్ గురు పాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్ స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమన్ చిత్తంబునన్ సన్మనోహర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా! నీతి వాచస్పతి!**

ప్రతిపదార్థం
నీతి వాచస్పతి = నీతిలో బృహస్పతిలాంటి వాడవైనా
సురభిమల్లా = ఓ సురభిమల్లా!
ఔదలన్ = తలవంచి
గురుపాద = గురువు పాదాలకు
ఆనతి = మొక్కేవాడు, ఈగి = దాన గుణమునూ
చెవులందున్ = చెవులందు
విన్కి = శ్రద్ధగా వినేవాడు
వక్త్రంబునన్ = ముఖమునందు
స్థిర = స్థిరమైన, సత్య+ఉక్తి = సత్యమైన మాట
భుజంబులన్ = భుజములందు
విజయమున్ = విజయాన్ని
చిత్తంబునన్ = మనసులో
సత్ = చక్కనైన, మనోహర = ఇంపైనటువంటి
సౌజన్యం = మంచితనం
కల్గినన్ = కలిగి ఉన్న
బుధుండు = పండితుడు
సిరి = సంపద, లేక + ఐనన్ = లేకున్ననూ
విభూషింతుండె = అలంకరించి
భాసిల్లున్ = ప్రకాశిస్తాడు

పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.

1. **పొత్తంబై కడునేర్పుతో.........శ్రీలొంక రామేశ్వరా!**
పొత్తంబై కడునేర్పుతో హితము నుద్బోధించు మిత్రుండు సంవిత్తంబై యొక కార్యసాధనమునన్ వెల్గొందు మిత్రుండు, స్వాయత్తంబైన కృపాణమై యరుల నాహారించు మిత్రుండు, ప్రోచ్చిత్తంబై సుఖమిచ్చు మిత్రుడు దగన్ శ్రీలొంక రామేశ్వరా!

భావం: ఓ శ్రీలొంక రామేశ్వరా! మిత్రుడైనవాడు పుస్తకం మాదిరిగా మిక్కిలి నేర్పుతో మంచిని బోధిస్తాడు. కార్యసఫలతలో విలువైన ధనంలా ఉపకరిస్తాడు. శత్రునాశనంలో స్వానమైన కత్తిలా సహాయపడతాడు. నిండు మనసై సుఖాన్ని ఇస్తాడు.

2. **ఊరూరం జనులెల్ల ..... రాజుల జనుల్ శ్రీ కాళహస్తీశ్వరా!**
ఊరూరం జనులెల్ల భిక్షమిడరో యుండం గుహల్గల్గవో చీరానీకము వీధులందొరకదో, శీతామృత స్వచ్ఛవాః పూరం బేరుల బారదో తపసులం బ్రోవంగ నీ వోపవో బేరం బోవుదురేల రాజుల జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

భావం: ఓ శ్రీకాళహస్తీశ్వరా! తినడానికి అడిగితే ఎవరైనా భిక్షం పెడతారు. నివసించడానికి గుహలున్నాయి. వస్త్రాలు వీధుల్లో దొరుకుతాయి. తాగడానికి అమృతం వంటి స్వచ్ఛమైన నీరు నదుల్లో దొరుకుతుంది. తాపసులను కాపాడటానికి నీవున్నావు. అయినా ఈ ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయిస్తారో తెలియదు.

3. **ఘనుడవ్వాడగు ..... విశ్వనాథేశ్వరా!**
ఘనుడవ్వాడగు, వేడు త్యాగమయ, క్షంబూని సర్వం సహా జన దైన్యస్థితి బోనడంచి సకలశాపేశలానంద జీవన సంరంభంబు పెంచి, దేశ జననీ ప్రాశస్త్యమున్ పంచునో అనిందపూర్వ యశస్వి యాతడగు నన్నా! విశ్వనాథేశ్వరా!

భావం: ఓ విశ్వనాథేశ్వరా! ఎవరైతే త్యాగంతో కూడిన క్షను చేసి, జనులందరి నస్థితిని రూపుమాపి, అందరికీ సుకుమారమైన, ఆనంద జీవిత సుఖాన్ని పంచి, మాతృదేశపు గొప్పదనాన్ని విశదపరుస్తారో వారే గొప్పవారవుతారు. అపూర్వమైన కీర్తిమంతులవుతారు.

సామర్థ్యం: వ్యక్తీకరణ - సృజనాత్మకత

కవి పరిచయాలు (మార్కులు 3)

1. **ధూర్జటి**
రాసిన శతకం పేరు: శ్రీకాళహస్తీశ్వర శతకం.
శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలోని అష్టదిగ్గజ కవుల్లో ధూర్జటి ఒకరు. ఈయన 16వ శతాబ్దానికి చెందినవారు. ధూర్జటి రాసిన ప్రబంధం పేరు ‘శ్రీకాళహస్తి మహాత్మ్యం’. రాయల ఆస్థానంలో ఉండి కూడా ‘రాజుల్ మత్తుల్ వారి సేవ నరకప్రాయం’ అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన ధీశాలి.

2. **ఎలకూచి బాలసరస్వతి**
అనువాద శతకం పేరు: సుభాషిత త్రిశతి
జీవిత కాలం: 17వ శతాబ్దం
(**మూలం:** భర్తృహరి – సంస్కృతం)
ఎలకూచి బాలసరస్వతి జలప్రోలు సంస్థానానికి చెందిన సురభి మాధవరాయల ఆస్థాన కవి. ఈయన తెలుగులో తొలిసారిగా త్ర్యర్థి కావ్యమైన ‘రాఘవ యాదవ పాండవీయం’ను రాశారు. భర్తృహరి సంస్కృతంలో రాసిన ‘సుభాషిత త్రిశతి’ని తెలుగులోకి అనువదించారు.

3. **కంచర్ల గోపన్న:**
రాసిన శతకం: దాశరథి శతకం
జీవిత కాలం: 17వ శతాబ్దం
కంచర్ల గోపన్న ఖమ్మం జిల్లా నేలకొండపల్లికి చెందిన వారు. ఈయన ‘భక్త రామదాసు’గా కీర్తిపొందారు. శ్రీరాముడి భక్తుడు. శ్రీరాముడిపై ఎన్నో కీర్తనలు రాశారు. దాశరథి శతకాన్ని రాశారు. భద్రాచలంలో శ్రీరామాలయాన్ని నిర్మించారు. తన కవిత్వంలో ఉపయోగించిన శబ్ద అలంకారాలు ఈయనకు ప్రత్యేక వన్నె తెచ్చాయి.

4. **కాకుత్థ్సం శేషప్ప కవి**
రాసిన శతకం: నరసింహ శతకం
జీవితకాలం: 18వ శతాబ్దం
కాకుత్థ్సం శేషప్ప కవి జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతానికి చెందినవారు. ఈయన నరసింహ, నరహరి, నృకేసరి శతకాలను రాశారు. ‘ధర్మపురి రామాయణం’ అనే యక్షగానాన్ని రాశారు. ఈయన రచనల్లో భక్తి తత్పరత, తాత్త్విక చింతన, సామాజిక స్పృహ కనిపిస్తుంది. ఈయన రాసిన నరసింహ శతక పద్యాలు తెలంగాణ ప్రాంతపు జానపదులు అలవోకగా పాడుకుంటారు.

10th Class Special
తెలుగు

5. **గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ**
రాసిన శతకం: విశ్వేనాథేశ్వర శతకం
గుమ్మన్నగారి లక్ష్మీనరసింహ శర్మ మెదక్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘కవితా కళ్యాణి, అవధాన సరస్వతి, వాగీశ్వర స్తుతి, ఆద్యమాతృక, పద్యోధ్యానం’ అనే గ్రంథాలు రాశాడు. దాదాపు మూడు వందలకు పైగా అష్టావధానాలు చేశారు. ‘అవధాని శశాంక, ఆశుకవితా కేసరి’ అనే బిరుదులను పొందారు. హిందోళ రాగంలో ఈయన పద్యపఠన విన్యాసం ప్రత్యేకమైంది.

6. **నంబి శ్రీధరరావు:**
రాసిన శతకం: శ్రీలొంక రామేశ్వర శతకం
నంబి శ్రీధర్‌రావు నిజామాబాద్ జిల్లాకు చెందినవారు. ఈయన ‘శ్రీమన్నింబాచల మహాత్మ్యం, శ్రీమన్నింబగిరి నరసింహ శతకం’ అనే గ్రంథాలు రాశారు. కవిరాజు ఈయన బిరుదు.

లఘు సమాధాన ప్రశ్నలు (మార్కులు 3)

1. శతక ప్రక్రియ గురించి వివరించండి?
2. భక్తియోగ విధానం ఎలా ఉంటే భగవంతుడు అంగీకరిస్తాడు?
3. ప్రజలు రాజులను ఎందుకు ఆశ్రయించకూడదు?
4. సంపదలు లేకున్నా ప్రకాశించాలంటే మనం ఏం చేయాలి?
5. కంచర్ల గోపన్న దృష్టిలో శ్రీరాముడి గొప్పతనాలు ఏమిటి?
6. అపూర్వ కీర్తిమంతుడిగా పేరు రావాలంటే ఏయే పనులు చేయాలి?
7. ఉత్తమ మిత్రుడి ధర్మాలు ఏవి?
8. ఎలాంటి ప్రవర్తన ఉన్న వారిని నరరూప రాక్షసులు అంటారు.

వ్యాసరూప ప్రశ్నలు (మార్కులు 6)

1. శతక పద్యాల్లోని నీతి మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషించి రాయండి?
2. ‘శతక మధురిమ’ పాఠం ద్వారా మనం అలవర్చుకోవాల్సిన, అలవర్చుకోకూడని మంచి గుణాలు ఏవి?

సృజనాత్మక ప్రశ్నలు (మార్కులు 5)

1. శతక మధురిమ పాఠంలోని ఏదైనా పద్యం ద్వారా నీతికథ రాయండి?
2. నీ దృష్టిలో అపూర్వ కీర్తిమంతుడెవరో, అతడి గురించి అభినందన పత్రం రాయండి?
3. నీకు నచ్చిన మిత్రుడిని ప్రశంసిస్తూ కవిత/ పద్యం రాయండి.
4. నేడు సమాజంలో చాలా మంది నరరూప రాక్షసులు ఎందుకు అవుతున్నారో వివరిస్తూ ఒక వ్యాసం రాయండి.

సామర్థ్యం భాషాంశాలు (పదజాలం) (మార్కులు 10)

కింది పదాలతో సొంతవాక్యాలు రాయండి.

1. **భాసిల్లు:** ప్రపంచ తెలుగు మహాసభలతో తెలుగుభాష ఎంతగానో భాసిల్లింది.
2. **ఉద్బోధించు:** మా నాన్నగారు మాకు ఎల్లప్పుడూ మంచి మాటలు ఉద్బోధిస్తారు.
3. **దైన్యస్థితి:** బ్రిటిష్ పాలనతో భారతీయులు ఎంతో దైన్యస్థితిని అనుభవించారు.
4. **నరరూప రాక్షసుడు:** ప్రజల కష్టాలను పట్టించుకోని పాలకుడు ఒక నరరూప రాక్షసుడు.

పర్యాయ పదాలు

1. **ఏనుగు:** గజము, కరి, వాగము
2. **స్నేహితులు:** మిత్రులు, నిచ్చెలులు, సఖులు
3. **కత్తి:** కృపాణం, అసి
4. **బంగారం:** కనకం, స్వర్ణం, పసిడి

ప్రకృతి- వికృతి

1. దిశ – దెస 2. సముద్రం– సంద్రం
3. రాజు – రాయడు 4. పుస్తకం – పొత్తము
5. పృథివి – పుడమి 6. భిక్షము – బిచ్చం
7. ఆకాశం – ఆకసం 8. కార్యము –కర్జము
9. శ్రీ – సిరి

భాషాంశాలు (వ్యాకరణాంశాలు) (మార్కులు 10)

కింది వాక్యాలు చదివి, విడదీసి సంధుల పేర్లు రాయండి.

1. బుద్ధిమంతురాలు = బుద్ధిమంత + ఆలు (రుగాగమ సంధి)
2. అచ్చోట = ఆ + చోట (త్రికసంధి)
3. దివ్యౌషధం = దివ్య + ఔషధం (వృద్ధి సంధి)
4. సాహసవంతురాలు = సాహసవంత+ ఆలు (రుగాగమ సంధి)
5. సమైక్యత = సమ + ఐక్యత (వృద్ధి సంధి)
6. ఎక్కాలం = ఏ + కాలం (త్రిక సంధి)
7. సర్వేశ్వర = సర్వ+ ఈశ్వర (గుణ సంధి)
8. కాళహస్తీశ్వరా = కాళహస్తి+ ఈశ్వర (సవర్ణదీర్ఘ సంధి)

కింది పద్యపాదానికి గణ విభజన చేసి, గురు లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో తెల్పండి.

1. భండన | భీముఁడా | ర్తజన | బాంధవుఁ
∪ | | | ∪ | ∪ | | | | | ∪ | |
డుజ్వల | బాణతూ | ణకో
∪ | | | ∪ | ∪ | | ∪

పై పద్యంలో భ, ర, న, భ, భ, ర, వ అనే గణాలున్నాయి. కాబట్టి ఉత్పలమాల పద్యం.

2. ఊరూరం | జనులె | ల్ల భిక్ష | మిడరో
∪ ∪ ∪ | | | ∪ | | ∪ | | | | ∪
యుండంగ | హల్గల్గ | వో
∪ ∪ | | ∪ ∪ | | ∪

పై పద్యంలో మ, స, జ, స, త, త, గ అనే గణాలున్నాయి. కాబట్టి శార్దూల పద్యం.

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Special Awareness

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
   a) 1999 b) 1995
   c) 1991 d) 1987
   e) 1982
2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
   a) New Delhi, India
   b) Beijing, China
   c) Manila, Philippines
   d) Tokyo, Japan
   e) None of the above
3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
   a) New Delhi
   b) Chennai c) Hyderabad
   d) Mumbai
   e) Bengaluru
4. The Managing Director (MD) of HDFC Bank is:
   a) Rajnish Kumar
   b) Uday Kotak
   c) Shikha Sharma
   d) Chanda Kochha
   e) Aditya Puri
5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
   a) Central Govt.
   b) Company law Board
   c) High Court
   d) Supreme Court
   e) No appeal can be made
6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
   a) NABARD
   b) SEBI c) RBI
   d) Finance Ministry
   e) Government of India
7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
   a) Securitization
   b) Factoring c) Forfaiting
   d) Bancassurance
   e) None of the above
8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
   a) Limited Liability Partnership
   b) Private Ltd Co.
   c) Proprietorship firm
   d) JHF cannot join as a partner in a firm
   e) Public Limited Company
9. National savings certificate matures at the end of:
   a) 3 years b) 4 years
   c) 5 years d) 6 years
   e) 7 years
10. What is the expanded form of the term ALM used in banking sector?
    a) Asset Liability Maintenance
    b) Asset Liability Management
    c) Asset Liability Manipulation
    d) Asset Liability Maximization
    e) Asset Liability Matching
11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
    a) Mother b) Legal guardian
    c) Father d) Eldest brother
    e) None of the above
12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
    a) CIBIL b) CRISIL
    c) ICRA d) ONICRA
    e) None of the above
13. Bank's Lien is:
    a) General lien b) Particular lien
    c) Contingent lien
    d) Special lien e) c & d
14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
    a) General Insurance Business (Nationalizations) Act, 1972
    b) Insurance Act, 1938
    c) Insurance Amendment Act, 2002
    d) IRDA Act, 1999
    e) None of the above
15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
    a) ICICI Bank
    b) Vijaya bank
    c) Central bank
    d) Canara bank
    e) Dena Bank
16. What does the letter 'S' denotes in the term IFSC?
    a) Subscriber b) State
    c) System d) Source
    e) Systematic
17. Within how many days the CPIO has to provide information under RTI Act?
    a) 15 days b) 20 days
    c) 30 days d) 45 days
    e) 60 days
18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
    a) 1956 b) 1968
    c) 1949 d) 1962
    e) 1971
19. What is the full form of 'MAT'?
    a) Maximum Alternate Tax
    b) Minimum Alternate Tax
    c) Maximum Alternate Time
    d) Minimum Alternate Time
    e) Minimum Applicable Tax
20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
21. Who among the following regulates the Indian Corporate Debt Market?
    a) RBI b) NABARD
    c) SIDBI d) SEBI
    e) PFRDA
22. "Basel Committee on Banking Supervision"s is also known as:
    a) Bank for International Settlements Committee
    b) Banking Regulation Committee
    c) Financial Stability Board
    d) Global Financial System
    e) None of the above
23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
    a) Promissory Note
    b) Draft c) TDR
    d) Cheque e) All the above
24. Which one of the following set up core banking infrastructure for rural banks?
    a) IBA b) NABARD
    c) RBI d) SIDBI
    e) RIDF
25. What is 'fiat money'?
    a) The currency backed by Government Guarantee
    b) The currency backed by tangible assets
    c) The currency backed by gold reserves
    d) The currency backed by budgetary support
    e) None of the above
26. Where is the head office of SMERA?
    a) Chennai b) Gurugram
    c) New Delhi d) Mumbai
    e) Bengaluru
27. The Frequent changes made by Banks to their product profile is called?
    a) Product Control
    b) Product Enhancement
    c) Product Enrichment
    d) Product Marketing
    e) None of the above
28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
    a) It can now be issued as a standalone facility
    b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
    c) CPs can be underwritten by a bank
    d) It can be issued for a minimum period of 7 days
    e) Loan can be sanctioned against Commercial Paper
29. _____ account is opened by the investor while registering with an investment broker.
    a) Fixed Deposit Account
    b) Savings Bank Account
    c) Recurring Account
    d) Demat Account
    e) None of the given options is true
30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
    a) Bear Market
    b) Bull Market c) Pig Market
    d) High Market
    e) None of the above
31. Currency swap is an instrument to manage:
    a) Interest Rate Risk
    b) Currency Risk
    c) Cash flows in different currencies
    d) All of the Above
    e) None of the given options is true
32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
    a) 5 digits b) 10 digits
    c) 11 digits d) 7 digits
    e) 9 digits
33. Reporting of dubious transactions has to be made to which agency?
    a) FIU b) DRI c) SEBI
    d) NIA e) RBI
34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
    a) 5 years b) 10 years
    c) 15 years d) 20 years
    e) 25 years
35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
    a) Canara bank
    b) Punjab National Bank
    c) ICICI Bank-Robotic locker facility
    d) Dena Bank e) HSBC
36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
    a) 1 month b) 3 months
    c) 6 months d) 9 months
    e) 1 year
37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
    a) Vidya Lakshmi
    b) Vidya Saraswathi
    c) Graduate Loan
    d) Trun Vidya e) Prouda Vidya
38. NSDL is the first and largest depository in India, established in:
    a) August 2003 b) August 1991
    c) August 1989 d) August 1999
    e) August 1996
39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
    a) Bind the financer to obey the guidelines of the regulator
    b) Keep the financer with adequate capital
    c) Make necessary provisions as applicable
    d) Only a & b
    e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	



ఎస్‌టీపీపీని అగ్రభాగాన నిలపాలి

సీఎండీ ఎన్. శ్రీధర్ పిలుపు

గోదావరిఖని(పెద్దపల్లి):

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నాలుగో స్థానాన్ని సాధించడంపై అభినందనలు తెలుపుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశంలోనే అగ్రభాగాన నిలపడానికి అధికారులు, ఉద్యో గులు కృషి చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ నెలలో ఎస్‌టీపీపీలోని యూనిట్–1 ప్లాంటు 100 శాతం పీఎల్ఎఫ్, యూనిట్–2 ప్లాంటు 99 శాతం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్‌లో స్టేషన్ సాధించిన 99.5 శాతం పీఎల్ఎఫ్‌తో ఈ ఆర్థిక సంవత్సరంలో గడిచిన తొమ్మిది నెలల కాలానికి 90 శాతం సగటు పీఎల్ఎఫ్‌కు ఎస్‌టీపీపీ ఎదిగిందన్నారు. తద్వారా దేశంలోని అత్యుత్తమ 25ప్లాంట్ల జాబితాలోనాలుగో స్థానం సాధించగలిగిందని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల్లో కూడా మంచిగా పనిచేసి అత్యుత్తమ పీఎల్ఎఫ్‌తో దేశంలోనే నంబర్ 1 స్థానానికి ఎదగాలన్నారు. అలా అయితే అటు సింగరేణికి, ఇటు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమవుతుందన్నారు. ప్లాంటు ప్రారంభం నుంచి ఇప్పటివరకు 10,658 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో పూర్తి సామర్థ్యంతో ప్లాంటు నుంచి విద్యుత్ ఉత్పత్తి జరిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న సీఎండీ ఎన్.శ్రీధర్

సోలార్ ప్లాంటు ఏర్పాటుకు ఆదేశం...

సింగరేణి వ్యాప్తంగా నెలకొల్పనున్న సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను కూడా సమీక్షించిన సీఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టులో 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. దీనికి సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఈఅండ్ఎం డైరెక్టర్ ఎస్.శంకర్, చీఫ్ కో–ఆర్డినేటర్ ఎల్.లక్ష్మీనారాయణ, ఈడీ సంజయ్‌కుమార్ సూర్, చీఫ్ ఓఅండ్ఎం జేఎన్ సింగ్, ఎస్‌టీపీపీ జీఎం బి.రాజేష్, ఎఫ్ అండ్‌ఏ జీఎం నర్సింహమూర్తి, సివిల్ జీఎం వసంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేఓసీలో రోజుకు 14వేల టన్నుల బొగ్గు

టేకులపల్లి(కొత్తగూడెం): కోయగూడెం ఓపెన్‌కాస్టు పిట్1లో రోజుకు 14వేల టన్నుల బొగ్గు అందుబాటులో ఉంటుందని ప్రాజెక్టు ఆఫీసర్ కాకురు వేణుగోపాల్ పేర్కొన్నారు. శనివారం కేఓసీలోని సమావేశ మందిరంలో కోల్ ట్రాన్స్‌పోర్టు గుమస్తాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కావాల్సినంత బొగ్గు అందుబాటులో ఉంటున్నందు వల్ల లారీలు, టిప్పర్లను సకాలంలో సిద్ధంగా ఉంచాలని కోరారు. వాహనాలు ఆలస్యం కావడం వల్ల రవాణాలో ఇబ్బంది అవుతుందని అన్నారు. ప్రస్తుతం కేఓసీలో జీ13, జీ17 బొగ్గు అందుబాటులో ఉన్నదని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ వీసం కృష్ణయ్య, అధికారులు మధుసూదన్, రత్నం, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఓ వేణుగోపాల్

జీడీకే –1 మంటలు

- గనిలోకి గాలి సరఫరా నిలిపివేత
- ముందు జాగ్రత్తగా కార్మికులను పైకి తీసుకొచ్చిన అధికారులు

గోదావరిఖని(పెద్దపల్లి): సింగరేణి రామగుండం రీజియన్‌లోని తొలి గని జీడీకే–1 గనిలో శనివారం సాయంత్రం మంటలు చెలరేగాయి. 4 గంటల సమయంలో గనిలోపలి నుంచి చెడుగాలి బయటకు పంపించే 3 లక్షల హెచ్‌పీ సామర్థ్యం గల మెయిన్ మెకానికల్ వెంటిలేటర్ నుంచి ఒక్కసారిగా దట్టంగా పొగ వచ్చింది. దీంతో అధికారులు అప్రమత్తమై ఫ్యాన్‌ను నిలిపివేసి గనిలో రెండో షిప్టు విధులు నిర్వహించేందుకు వెళ్లిన 180 మంది కార్మికులను ముందస్తుగా పైకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆర్జీ–1 జీఎం విజయ్ పాల్‌రెడ్డి పర్యవేక్షణలో యైటింక్లయిన్‌కాలనీ, మందమర్రి నుంచి వచ్చిన రెస్క్యూ బృందాలు అవసరమైన రక్షణ చర్యలు చేపడుతున్నాయి.

కార్బన్ మోనాక్సైడ్ విడుదల..

జనగామ గ్రామ శివారులో 1961లో ప్రారంభమైన జీడీకే– 1 గనిలో వివిధ ఏరియాల్లో బొగ్గు ను వెలికి తీస్తూ వస్తున్నారు. పూర్వపు రోజుల్లో కేవింగ్ పద్ధతిలో బొగ్గును వెలికితీసిన అనంతరం ఏర్పడిన ఖాళీ స్థలాలను సిమెంట్ బిల్లల తో గోడలు నిర్మించి వదిలి పెట్టేవారు. (ప్రస్తుతం స్టోవింగ్ పద్ధతిలో బొగ్గు తీస్తూ ఖాళీ ప్రదేశంలో ఇసుకను నింపుతున్నారు.) ఇలా గనిలోని నాలుగో పొరలో 8వ, 10వ లెవల్‌లో కేవింగ్ పద్ధతిలో గోడలు నిర్మించారు. అయితే అప్పుడప్పుడు ఆ గోడలకు లీకేజ్ ఏర్పడి బయట ఉన్న ఆక్సిజన్‌తో చర్య జరిగి గోడలోపల ఉన్న బొగ్గు, కేబుల్ మండి కార్బన్ మోనాక్సైడ్‌ను విడుదల చేస్తాయి. ఈ క్రమంలో కొద్దికొద్దిగా వచ్చిన మంటలు ఒక్కసారిగా పెద్దవిగా మారిపోయి పొగచూరుతాయి. గని నుంచి చెడుగాలిని బయటకు పంపించే ఫ్యాన్ ద్వారా ఈ పొగతో కూడిన సీఓ–3 కూడా బయటకు వస్తుంది. శనివారం సాయంత్రం కూడా జీడీకే–1గనిలో కూడా అదే జరిగింది. ఈ విషయాన్ని గమనించిన ఫ్యాన్ ఆపరేటర్ సమాచారాన్ని గని అధికారులకు చేరవేశారు. ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి, ఎస్ఓటు జీఎం ఎం.త్యాగరాజు, ఏజంట్లు సాంబయ్య, మనో హర్, అన్ని గనుల మేనేజర్లు, సంక్షేమాధికారు లు, రక్షణాధికారులు, ఏరియా ఆస్పత్రి వైద్యు లు, రెస్క్యూ సిబ్బంది, యూనియన్ నాయకులు ఫ్యాన్‌హౌస్ వద్దకు చేరుకుని తగు చర్యలు చేపట్టారు. 2002లో కూడా ఇదే గనిలోని ఓ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. అయితే ఈ ఘటన అధికారుల నిర్లక్ష్యంగా వల్లనే జరిగిందని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు. అధికారులెవరు గనిలోకి సరిగ్గా దిగకపోవడం, తనిఖీలు చేయకపోవడం, రక్షణ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు.



గనిలోపలి నుంచి బయటకు వచ్చి అవుట్ మస్టర్ వేయించుకుంటున్న కార్మికులు

‘వయో’ బెంగ

నోటిఫికేషన్‌లో వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల వేడుకోలు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి యాజమాన్యం గతేడాది వివిధ ట్రేడులకు సంభందించి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పొందుపర్చిన వయోపరిమితిపై అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. 515 పోస్టుల భర్తీకోసం యాజమాన్యం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అందులో వయోపరిమితి 30+5గా ఇవ్వడంతో తెలంగాణ ప్రాంత నిరుద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి ప్రభుత్వ రంగ సంస్థలైన టీఎస్‌పీఎస్సీ, డీఎస్సీ, టీజెన్కో ఫారెస్ట్, టీఎస్ ఎంపీడీసీఎల్ నోటిఫికేషన్‌లో జనరల్ వారికి 35+5 వయోపరిమితిగా నిర్ణయిస్తున్నారు. దీనికి ప్రకారమే ఖాళీల భర్తీలను కూడా చేస్తున్నారు. అయితే ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కూడా అదే వయోపరిమితిని నిర్ణయించాలని అభ్యర్థులు కోరుతున్నారు. అంతేకాకుండా 190 జీఓ ప్రకారంగా ప్రభుత్వరంగ పరిశ్రమల్లో 35+5 వయోపరిమితి ప్రకారంగా ఉద్యోగ అవకాశం కల్పించాలనే నిబంధన ఉంది. యాజమాన్యం కూడా ఆ జీఓను అమలు చేయాలనేది వారి వాదన. వయోపరిమితిని పెంచి తెలంగాణ ప్రాంత నిరుద్యోగులకు ఒక అవకాశం కల్పించాలని టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు రుద్రంపూర్‌కు చెందిన నిరుద్యోగులు ఇప్పటికే వినతిపత్రం కూడా అందజేశారు. సుమారు 16 సంవత్సరాల తరువాత ఇంత ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలను ఇచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంది కానీ ఈ వయసు నిబంధనల వల్ల కార్మికుల పిల్లలమైన తమకు నష్టం వాటిల్లుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో తాము కోర్టును కూడా ఆశ్రయించామని, తమ విన్నపాన్ని ఆలకించి వయోపరిమితిని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని కార్మికుల పిల్లలు ఎంపీ కవితను వేడుకున్నారు.



కల్వకుంట్ల కవితకు వినతిపత్రం అందజేస్తున్న నిరుద్యోగులు (ఫైల్)

అమలుకు నోచుకోని హామీలు

ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య

గోదావరిఖని(పెద్దపల్లి): ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 8వ తేదీన హైదరాబాద్ ప్రగతిభవన్‌లో సింగరేణి కార్మికులకిచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య అన్నారు. హామీల అమలు జాప్యాన్ని నిరసిస్తూ ఈ నెల 11న గనులు, డిపార్ట్‌మెంట్ల వద్ద, 17వ తేదీన జీఎం కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వై.గట్టయ్య తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కారుణ్య నియామకాలు, రూ.10 లక్షల వడ్డీలేని ఇంటి రుణం, మారు పేర్ల క్రమబద్ధీకరణ, ఏసీల బిగింపునకు ఉచిత విద్యుత్, ఉద్యోగవిరమణ పొందిన కార్మికులకు బకాయిల చెల్లింపు, సీఎంపీఎఫ్ రికవరీ, సీఎంపీఎఫ్ పాసు పుస్తకాలు, ఉద్యోగ విరమణ పొందిన రోజే గ్రాట్యూటీ, పెన్షన్ పత్రాల అందజేత, గనుల వారిగా ఉన్న ఖాళీల భర్తీ, లీవు ఎన్‌క్యాష్‌మెంట్, మెడికల్ బోర్డు సమావేశం ఏర్పాటు, తదితర హామీలను పరిష్కరించాలని ఈ ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. కాగా సింగరేణిలో గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు పూర్తయినా గనులపైకి నాయకులు రావడంలేదన్నారు. కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. డిప్యూటీ సీఎల్‌సీ నుంచి లేఖ రాలేదనే కారణం చూపుతున్నారని, ఇది సరైంది కాదన్నారు. కార్మిక సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెల్లేందుకే ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, రాజరత్నం, జాకబ్, రంగు శ్రీను, గండి ప్రసాద్, తాళ్ళపెల్లి మల్ల య్య, ప్రభుదాస్, బి.కనకయ్య, పరమాత్మ, బండి మల్లేశ్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై.గట్టయ్య



ముద్దబంతి పువ్వులో..

అన్ని బంతిపూలే.. కాని రకారకాల రంగుల్లో రమణీయత ఉట్టిపడే ఈ తోట అశ్వాపురం మండలం మొండికుంటలోది. ఒక వరుస పసుపు, మరో వరుస ఆరెంజ్ రంగులో ఎంతో సుందరంగా ఉన్న ఆ పూలను 'సాక్షి' క్లిక్‌మనిపించింది.

- 'సాక్షి' ఫొటోజర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం

హోరాహోరీగా ఆదివాసీ వాలీబాల్ టోర్నీ



క్రీడాకారులతో సీఐ అబ్బయ్య

దమ్మపేట: మండల పరిధిలోని రాచూరిపల్లిలో నిర్వహిస్తోన్న రెండు జిల్లాలస్థాయి ఆదివాసీ వాలీబాల్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండో రోజు శనివారం పోటీలను అశ్వారావుపేట సీఐ అబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ యువకులు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, పలు ప్రాంతాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షల కోసం ఓపీలో వేచి ఉన్న వికలాంగులు



రద్దీగా ఆస్పత్రి ప్రాంగణం..

'సదరమ్'కు విశేష స్పందన

సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలం

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శనివారం నిర్వహించిన దివ్యాంగుల నిర్ధారణ పరీక్ష శిబిరం(సదరమ్ క్యాంపు)కు విశేష స్పందన లభించింది. జిల్లాలోని అన్ని మండలాల నుంచి వికలాంగులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆస్పత్రి, ఓపీ ప్రాంగణమంతా కిటకిటలాడింది. కేవలం ఐదు గదుల్లో మాత్రమే డాక్టర్లు రుబీ జాన్సన్, మాలతి క్రిస్టినా, మానసిక వైద్యులు ముక్కంటేశ్వరరావు, డాక్టర్ రామ్మూర్తి తదితరులు దివ్యాంగులను పరీక్షించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన వైద్య పరీక్షలు సాయంత్రం 5 గంటల వరకు కొనసాగాయి. దాదాపు 2వేల మంది ఈ వైద్య పరీక్షల నిమిత్తం హాజరయ్యారు. ఆస్పత్రిలో రద్దీ ఎక్కువగా ఉండటంతో వారిని నియంత్రించడంలో పోలీసులు ఇబ్బందులు పడ్డారు. సదరమ్ సర్టిఫికెట్ కోసం వచ్చిన వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. నడవలేనివారి కోసం వీల్‌చైర్స్ ఏర్పాటు చేయకపోవడం, సరిపడా టెంట్లు లేకపోవడంతో ఎండలో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓపీ గదుల వద్ద కనీసం బల్లాలు కూడా లేకపోవడంతో గంటల తరబడి క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం నిలబడలేని వారికోసం బల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో వారివెంట వచ్చిన సహాయకులు వారిని పట్టుకోలేక నానా తంటాలు పట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డీజేబుల్డ్) బి.దుర్గయ్య, ఏరియా కో–ఆర్డినేటర్ రామ్మోహన్‌రావు, డీఆర్‌డీఏ కార్యాలయం నుంచి రాజశేఖర్ తదితరులున్నారు.

–కొత్తగూడెంరూరల్,
'సాక్షి' ఫొటోజర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం



క్యూలో నిలబడలేక నేలపై కూర్చున్న వికలాంగులు



రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద..

ధరల స్థిరీకరణకే వ్యాపారం

ఆయిల్‌ఫెడ్ ఎండీ వీరబ్రహ్మయ్య

అశ్వారావుపేట: బహిరంగ మార్కెట్‌లో వంట నూనెల ధరల స్థిరీకరణ కోసమే తెలంగాణ ఆయిల్‌ఫెడ్ నేరుగా నూనెలను మార్కెట్‌లో విక్రయిస్తుందని తెలంగాణ ఆయిల్‌ఫెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వీరబ్రహ్మయ్య అన్నారు. శనివారం అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ, నారంవారిగూడెంలోని డివిజనల్ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీతోపాటు ఏపీలోని నవభారత్, గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీలను సందర్శించి అక్కడ ప్యాకింగ్, రిఫైనరీలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. రిఫైనరీ వ్యాపారం లాభసాటిగా లేదని ప్రైవేటు యాజమాన్యాలు తన దృష్టికి తీసుకువచ్చాయన్నారు. ప్రైవేటు యాజమాన్యాలకు లాభసాటిగా లేని రిఫైనరీ రంగంలోకి ప్రవేశిస్తే ఆయిల్‌ఫెడ్‌తోపాటు రైతులు కూడా నష్టపోయే ప్రమాదముందన్నారు. కొత్త పాలసీతో ఆయిల్‌ఫాం రైతులకు మంచి ప్రోత్సాహకాన్ని అందించినట్లు తెలిపారు. గతేడాది 1.35లక్షల టన్నుల పామాయిల్ గెలలను రాష్ట్ర వ్యాప్తంగా ఉత్పత్తి చేయగా ఈఏడాది 2.2లక్షల టన్నుల గెలలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, డివిజనల్ ఆఫీసర్ రాజశేఖరరెడ్డి, అప్పారావుపేట ఫ్యాక్టరీ శ్రీకాంత్‌రెడ్డి, అశ్వారావుపేట ఫ్యాక్టరీ అసిస్టెంట్ మేనేజర్ బాలకృష్ణ తదితరులున్నారు.

నేడు సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం

సూపర్‌బజార్(కొత్తగూడెం): సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశం ఆదివారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో జరగనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా తెలిపారు. శనివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సమావేశానికి జాతీయ, రాష్ట్ర పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, అయోధ్య, టి.వి.చౌదరి, కూనంనేని సాంబశివరావులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో ఫ్రెండ్లీ పోలీసింగ్



దుప్పట్లు పంపిణీ చేస్తున్న డీఎస్పీ

సాక్షి, కొత్తగూడెం: కొత్తగూడెం డీఎస్పీ ఎస్ఎం.అలీ ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా వృద్ధాశ్రమంలో బియ్యం, దుప్పట్లు వితరణగా అందజేశారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండలోని వృద్ధ, అనాథాశ్రమంలోని వృద్ధులకు 100 కేజీల బియ్యం, దుప్పట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అలీ మాట్లాడుతూ అనాథలుగా జీవిస్తున్న వృద్ధులకు సాయం చేస్తే ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై ముత్యం రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో జిల్లాకు మూడు అవార్డులు

దక్షిణ భారతస్థాయికి ఎంపిక



రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రథమ బహుమతిని అందుకుంటున్న కె. రామశ్రీ

కొత్తగూడెం: వరంగల్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు మూడు అవార్డులు దక్కాయి. ఈ మూడు అవార్డులు ప్రథమ స్థానంలో దక్కటం విశేషం. అంతేకాకుండా ఈ నెల 8వ తేదీ నుంచి హైదరాబాద్‌లో జరిగే దక్షిణ భారతస్థాయి సైన్స్‌ఫేర్‌కు ఈ మూడు ప్రాజెక్టులు ఎంపిక కావడం గమనార్హం. ఈ మేరకు ఆ వివరాలను డీఈఓ డి వాసంతి, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు శనివారం ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగంలో కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాల విద్యార్థిని ''భూకంపాలు–సమాచారం–రక్షణ జాగ్రత్తలు'.. సీనియర్ విభాగంలో భద్రాచలం సెయింట్‌పాల్స్‌కు చెందిన కె.రామశ్రీ అనే విద్యార్థిని రూపొందించిన 'బయోనిక్ ఐ థర్డ్ ఐ ఫర్ ది బ్లయిండ్ అండ్ ప్రాస్థిటిక్ హ్యాండ్' అనే ప్రాజెక్టుకు ఎంపికయినట్లు తెలిపారు. అదే విధంగా ఉపాధ్యాయ విభాగంలో కొత్తగూడెంలోని కూలీలైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు జి.అనురాధ ప్రదర్శించిన 'నో కాస్ట్–లో కాస్ట్' అనే టీచింగ్ మెటీరియల్ రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని పొందినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మొదటిసారిగా దక్షిణ భారతదేశస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9848264234

వాగు చెంత.. నీళ్లకు చింత!

- విద్యుత్ స్తంభాలు పడిపోయి మూడు నెలలు
- అయినా కానరాని అధికారులు
- తాగునీటికి గిరిజనుల తిప్పలు

ఆ గిరిజన గ్రామానికీ చెంతనే వాగు.., ఊరి మధ్యలో వాటర్ ట్యాంక్.., నాలుగు చేతి పంపులు ఉన్నప్పటికీ గుక్కెడు తాగునీటి కోసం తిప్పలు తప్పడం లేదు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గిరిజనం పడుతున్న ఇబ్బందులు వర్ణనతీతం.



ఖమ్మంపాడు వంతెన వద్ద పడిపోయిన విద్యుత్ స్తంభాలు



చేతి పంపు వద్ద నీళ్లు పట్టుకుంటున్న గిరిజనులు



నిరుపయోగంగా మారిన వాటర్ ట్యాంక్

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ పంచాయతీలోగల ఖమ్మంపాడు గిరిజన గ్రామంలో దాదాపు 120 కుటుంబాలు ఉండగా, 408 మంది జనాభా ఉన్నారు. ఈ గ్రామానికి ఒక మినీ వాటర్ ట్యాంక్ తోపాటు, మరో నాలుగు చేతి పంపులు ఉన్నాయి. ఈ గ్రామస్తులకు తాగునీటి అవసరాలు తీరాలంటే గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకే దిక్కు. ఈ ట్యాంక్ ద్వారా తాగునీరు వస్తేనే గిరిజనులు దాహం తీరుతుంది. కానీ మూడు నెలలుగా ఈ వాటర్ ట్యాంక్ నుంచి గుక్కెడు తాగునీరు రావడం లేదు. మూడు చేతి పంపులు పని చేస్తున్నప్పటికీ ఈ చేతి పంపుల నుంచి కూడా ఉప్పు నీళ్లే కావడంతోపాటు ఆవి కూడా అరకొరగానే పని చేస్తుండడంతో గిరిజనం ఇబ్బందులు పడుతున్నారు. చేతి పంపుల ద్వారా ఉప్పునీరు వస్తుండటంతో తాగునీటి కోసం సమీపంలోగల వాగు వద్దకు వెళ్లి చలమల నుంచి నీళ్లు తెచ్చుకొని దాహార్తి తీర్చుకోవాల్సి వస్తోంది.

వీడని మొద్దునిద్ర..

ఖమ్మంపాడు గ్రామంలోగల మినీ వాటర్ ట్యాంక్ మోటారు పని చేయాలంటే నారాయణపురం గ్రామం నుంచి త్రీఫేస్ విద్యుత్ సరఫరా కావాలి. కానీ మూడు నెలల క్రితం నుంచి ఈ త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మూడు నెలల క్రితం వచ్చిన గాలి దుమారంతో ఖమ్మంపాడు సమీపంలోని వంతెన వద్ద త్రీఫేస్ సరఫరా చేసే విద్యుత్ స్తంభాలు విరిగి నేలపై పడిపోయాయి. అధికారులకు ఈ సమస్యను చెబితే పరిష్కరిస్తామని చెప్పి చేతులు దూలుపుకున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వివరణ:

ఖమ్మంపాడు గ్రామంలో త్రీఫేస్ విద్యుత్ స్తంభం పడిపోయినట్లు మా దృష్టికి రాలేదని సగ్గుర్తి రామారావు, ట్రాన్స్‌కో, ఏఈఈ తెలిపారు. వివరాలు తెలుసుకొని సమస్యను తక్షణమే పరిష్కరించి, తాగునీటి సరఫరాను పునఃరుద్ధరిస్తాంమన్నారు. మూడు నెలలుగా పట్టించుకోకపోవాడానికి కారణం ఏమిటని ప్రశ్నిస్తే సమాధానం దాటవేశారు.

చెబితే పట్టించుకోట్లేదు



దసరా పండుగకు ముందే కరెంట్ స్తంభాలు పడిపోయాయి. ఈ విషయాన్ని అధికారులకు చెప్పాం. అయినా ఇంతవరకు గ్రామానికి రాలేదు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో వాటర్ ట్యాంకు నుంచి నీళ్లు రావడం లేదు. నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నాం.

– పండు కృష్ణారావు, గ్రామస్తుడు

వాగు దగ్గరికి వెళ్తున్నాం



ఊళ్లో వాటర్ ట్యాంక్ నుంచి వచ్చే తాగునీళ్లే తాగేవాళ్లం. కానీ మూడు నెలలుగా కరెంట్ లేకపోవడంతో ట్యాంక్ నీళ్లు రావడం లేదు. దీంతో ఉదయం, సాయంత్రం సమయంలో ఖమ్మంపాడు వాగు దగ్గరికి వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నాం.

– చిచ్చొడి నీలవేణి, ఖమ్మంపాడు నివాసి.

ఆందోళన చేస్తాం



కరెంటోళ్లు సమస్యను పట్టించుకోకపోతే రోడ్డెక్కి ఆందోళన చేస్తాం. నెలల తరబడి నీళ్లు రాకపోతే కనీసం పట్టించుకోవడం లేదు. అధికారుల ఇళ్ల దగ్గర నీళ్లు రాకపోతే ఇలా వదిలేస్తారా.?తక్షణమే కరెంట్ సమస్యను పట్టించుకోవాలి.

–చిచ్చొడి ముత్తమ్మ, ఖమ్మంపాడు వాసి

న్యూస్‌బాక్స్

బస్‌పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు పంపిణీ చే స్తున్న ఏడీఎం గౌతమి

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండలంలోని 22మంది దివ్యాంగులకు సత్తుపల్లి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి బస్‌పాస్‌లను పంపిణీ చేశారు. స్థానిక సెర్ప్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శర్మ, నాగుల్‌మీరావలి, ఐకేపీ సీసీ సత్తిబాబు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4 నుంచి జాతర

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద వచ్చే నెల 4 నుంచి 8వ తేది వరకు వార్షిక మహోత్సవాలు నిర్వహించాలని శనివారం ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు బాధ్యులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అమ్మవారి ఆలయ వార్షికోత్సాన్ని పురస్కరించుకొని జాతర ఉత్సవాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

దమ్మపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) జిల్లా ప్రాజెక్టు అధికారిణి ఝాన్సీలక్ష్మీబాయి హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని పలు సర్కిళ్లల్లోని 8 అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాలా కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేదని తెలిపారు. రికార్డుల నిర్వహణపై అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలసత్వం చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఆమె వెంట సూపర్‌వైజర్లు మహాలక్ష్మి, అరుణ, లక్ష్మి, కార్యకర్తలు చక్రపు సుమతి తదితరులున్నారు.

సెల్‌ఫోన్ పేలి వ్యక్తికి గాయాలు

ములకలపల్లి: సెల్‌ఫోన్ పేలి వ్యక్తికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని సవజీవ్‌పల్లి గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితుడు చెప్పిన వివరాలు.. పూసుగూడెం పంచాయతీ సంజీవ్‌పల్లి గ్రామానికి ఊకే రవి వారం రోజుల క్రితం సెల్‌ఫోన్ కొనుగోలు చేశాడు. శనివారం ఇంట్లో సెల్‌ఫోన్‌లో పాటలు వింటూ ఉండగా పేలింది. ఈ ప్రమాదంలో అతని మెడపై తీవ్రగాయమైంది. కుటుంబ సభ్యులు అతడిని పాల్వంచ ఆసుపత్రికి తరలించారు.

సదరం క్యాంపునకు 42 మంది



పత్రాలను ధ్రువీకరిస్తున్న ఐకేపీ ఏపీఎం రవికుమార్

ములకలపల్లి: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నిర్వహించిన వికలాంగుల క్యాంపునకు ములకలపల్లి మండలం నుంచి 42 మందిని పంపినట్లు శనివారం స్థానిక ఏపీఎం రవి కుమార తెలిపారు. ములకలపల్లి ఐకేపీ కార్యాలయంలో వికలాంగుల ఆధారాలు, సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి, వారికి టోకెనిచ్చి సదరం క్యాంపునకు పంపించామని తెలిపారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి



పన్ను వసూళ్లను పరిశీలిస్తున్న డీపీఓ ఆశాలత

అన్నపురెడ్డిపల్లి: సకాలంలో పన్నులు చెల్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. శనివారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెంలో ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. నూరు శాతం పన్నులు చెల్లించిన గ్రామాలకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయిస్తుందన్నారు. జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణాలు చురుకుగా సాగుతున్నట్లు , మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ముందస్తుగానే సామగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఇఓఆర్‌డి రమాకాంత్ ,పంచాయితీ కార్యదర్శి గురునాధరావు,పంచాయితీ గుమస్తా రెహ్మాత్ పాల్గొన్నారు.



వెండితెర



తెలుగు

ఎంసీఏ: సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, **ఒక్క క్షణం:** వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

వ్యాధి నిరోధక టీకాలు



చిన్నారికి టీకా వేస్తున్న దృశ్యం

అశ్వారావుపేటరూరల్:

మండల పరిధిలోని గుమ్మడవల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని కోయ రంగాపురం, వడ్డెర రంగాపురం, పండువారి గూడెం, చెన్నాపురం, మల్లాయిగూడెం గ్రామాల్లో సబ్ సెంటర్లలో హెల్త్ సూపర్‌వైజర్ పీవీ రమణారావు పర్యవేక్షణలో ఐదేళ్ల లోపు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. అనంతరం ప్రాణాంతకమైన డెంగీ, మలేరియా జ్వరాలపై జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం లో ఏఎన్‌ఎం శాంతి కుమారి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్సై ప్రసాద్

చంద్రుగొండ: మండల కేంద్రంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు మండలాల స్థాయి క్రికెట్ పోటీలను ఎస్సై కడారి ప్రసాద్ శనివారం ప్రారంభించారు. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, జూలూరుపాడు మండలాల స్థాయిలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పచ్ ఇస్లావత్ రుక్మిణి, జెట్పీటీసీసభ్యులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, కేశబోయిన నర్సింహారావు, చీదళ్ళ పవన్‌బాబు, నిర్వహకులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా చూడండి

కలెక్టర్‌కు ట్రైకార్ చైర్మన్ తాటి వినతి

దమ్మపేట: రేషన్ దుకాణాల్లో అక్రమాలను అరికట్టడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానం రేషన్ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోంది. నూతన సంవత్సరం నుంచి ప్రభుత్వ రేషన్ దుకాణాల్లో ప్రవేశపెట్టిన ఈ పాస్ యంత్రాలు మొరాయిస్తున్నాయి. ఈ పాస్ మిషన్ల నిర్వహణ ప్రభుత్వం ప్రైవేట్ సెల్ నెట్‌వర్క్‌కు సిమ్‌ల ద్వారా నిర్వహిస్తోంది. అయితే గ్రామాల్లో ఆ కంపెనీ నెట్‌వర్క్ సరిగా ఉండటం లేదు. దీంతో ఈ పాస్ మెషిన్లు మొరాయిస్తున్నాయి. దీంతో లబ్ధిదారుల రేషన్‌కార్డులు స్కాన్‌కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని మొద్దులగూడెంలో రేషన్ దుకాణాన్ని శనివారం స్థానిక ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులు ఈ పాస్ మెషిన్ల కారణంగా తాము పడుతున్న ఇబ్బందులను తాటి ముందు ఏకరువు పెట్టారు. రేషన్ సరుకులు తీసుకోవాలంటే రోజంతా పనులు మానుకుని దుకాణాల వద్ద పడిగాపులు పడాల్సి వస్తోందని వారు ఎమ్మెల్యేకు వివరించారు. సెల్ సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో ఈ పాస్ మిషన్లు పనిచేయడం లేదని వారు వాపోయారు. ఈ పాస్ యంత్రాల ద్వారా రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను తాటి వెంకటేశ్వర్లు అక్కడ నుంచే ఫోన్‌లో జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వివరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



యంత్రాన్ని పరిశీలన చేస్తున్న తాటి వెంకటేశ్వర్లు

పీసా చట్టాన్ని అమలు చేయాలి

అశ్వారావుపేటరూరల్: ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని తుడుందెబ్బ జిల్లా కన్వీనర్ మడకం ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని వినాయకపురంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలకు తీరని అన్యాయం జరుగుతోందని, పీసా చట్టం ప్రకారం ఆలయాలకు, సొసైటీ సంఘాలకు సభ్యులను నియమించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాయం దుర్గారావు, పూనెం వెంకటస్వామి, చిచ్చిడి సీతారామయ్య తదితరులు ఉన్నారు.

లంబాడీలకు ఎస్టీ ధృవీకరణలు ఇవ్వొద్దు

చంద్రుగొండ: లంబాడలకు ఎస్టీ ధృవపత్రాలతోపాటు ఏజెన్సీ సర్టిఫికెట్లు జారీ చేయవద్దని ఆదివాసీ యువశక్తి మండలశాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కనకదుర్గకు శనివారం మెమోరాండం అందించారు. కార్యక్రమంలో బొర్రా సురేష్, రాజిన్ని వెంకటేశ్వర్లు, తోలెం విజయ్‌కుమార్, కారం నాగేంద్రబాబు, కె అన్వేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కన్వీనర్ ప్రసాద్

శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి



వ్యవసాయ అధికారుల సమావేశం

ములకలపల్లి: గ్రామాల్లో రైతులకు వ్యవసాయంపై శిక్షణ తరగతులు ఏర్పా టు చేయాని అ గ్రికల్చర్ ఏడీ ఏ అబ్జల్‌బేగం అన్నా రు. శనివారం ములకలపల్లి వ్యవసాయ కారా ్యలయం వద్ద ఆత్మకమిటీ చైర్మన్ కేవీ.సత్యనారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆమె మా ట్లాడుతూ.. రైతులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వివిధ రకాల నూతన వ్యవసాయ పద్ధతులు అవలంభించేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో చంద్రుగొండ, దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు రాయుడు, శ్రీను, ఆత్మ కమిటీ వైస్‌చైర్మన్ తాండ్ర బుచ్చిబాబు, పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

అశ్వారావుపేటరూరల్: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్‌కు ప్రజలంతా సహకరించాలని అశ్వారావుపేట సీఐ ఎం.అబ్బయ్య కోరారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం జిల్లా ఎస్సీ అంబర్ కిషోర్ ఝా, పాల్వంచ డీఎస్పీ శ్రీనివాసుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాంతి భద్రతల సమస్యలు రాకుండా చూసుకోవడమే పోలీసు బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బరగడ కృష్ణారావు, సర్పంచ్ బరగడ కాంతమ్మ, గ్రామ పోలీస్ అధికారి ప్రసాదు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం ప్రారంభం

చంద్రుగొండ: మండల కేంద్రం చంద్రుగొండలోని చౌకదుకాణంలో బయోమెట్రిక్ విధానాన్ని తహసీల్దార్ కనకదుర్గ శనివారం ప్రారంభించారు. చంద్రుగొండ మండలంలోని 12, అన్నపురెడ్డిపల్లి మండలంలోని 16 చౌకదుకాణాల్లో ఇకపై బయోమెట్రిక్ విధానంతో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.



బయోమెట్రిక్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ కనకదుర్గ

సంక్షిప్తం

పాఠశాల సందర్శన

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వేదాంతపురం గ్రామంలోగల ప్రాథమిక పాఠశాలను శనివారం ఎంఈఓ పెండెకంట్ల కృష్ణయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల ప్రగతిను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల ఆవరణలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి సిబ్బంది, విద్యార్థులను అభినందించారు.

పంచాయతీల్లో గ్రామసభలు

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని కావడిగుండ్ల, కన్నాయిగూడెం గ్రామ పంచాయతీల్లో శనివారం గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభల్లో సర్పంచ్‌లు కంగాల భూలక్ష్మి, భూక్యా అమ్మ మాట్లాడుతూ.. పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్క రూ సహకరించాలని అన్నారు. అనంతరం ఇప్పటి వరకు పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల ఖర్చు, తిర్మానాలను చదవి వినిపించారు. స భలో కార్యదర్శి మహాదేవ గోపి, వార్డు మెంబర్లు, ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

మరుగుదొడ్ల సామగ్రి పంపిణీ

చంద్రుగొండ: మండలంలోని మద్దుకూరు గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న మరుగుదొడ్లకు కావాల్సిన సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సెక్రటరి పద్మ మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాల్సిందిగా కోరారు.

పాలాభిషేకం

చంద్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం తరుపున రూ.1 కోటి నిధులు కేటాయించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీ సర్పంచ్ ధరావత్ పార్వతి ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి, ట్రైకార్ చైర్మన్ తాటి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ధరావత్ రామారావు, సయ్యద్ జాకీర్, గాదే లింగయ్య, జీ రమేష్, సయ్యద్ రఫీ పాల్గొన్నారు.

వ్యాపారి మృతి



కరీముల్లా

అశ్వారావుపేట: అశ్వారావుపేటకు చెందిన బిస్మిల్లా పలావ్ సెంటర్ వ్యవస్థాపకుడు షేక్ కరీముల్లా (75) శనివారం మృతి చెందాడు. అశ్వారావుపేట చుట్టుపక్కల 100 కిలోమీటర్ల వరకు పలావ్ సాయిబుగా గుర్తింపు పొందిన వ్యక్తి కావడంతో ఆయన మృతదేహాన్ని చూసేందుకు అధిక సంఖ్యలో జనం తరలి వచ్చారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

దమ్మపేట: మండల పరిధిలోని పార్కలగండి ఆశ్రమ పాఠశాలను శనివారం సాయంత్రం ప్యానల్‌టీం తనిఖీ చేసింది. ప్యానల్ టీంకు చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.రవి సారధ్యం వహించారు. ఈ సందర్భంగా రాంకిషన్, గుమ్మడి పాపయ్య, బి.రఘునందన్‌సింగ్, బి.సేవాజీ, శ్రీనివాసులు, ఏ.రాంచంద్, కట్టం దశరథ్ తనిఖీలు నిర్వహించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.



భద్రాచలంఅర్బన్: సుందరయ్యనగర్ కాలనీలో డ్రెయినేజీ కాల్వలు లేక ఇళ్లలోని మురుగు నీరంతా రోడ్డు పక్కన ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతుంది. చెత్త చెదారాన్ని కాలువలో వేయడం వలన అడ్డుపడి మురుగు రోడ్డ మీదకు ప్రవహిస్తుంది. నీటి వలన దోమలు, పందుల బెడద వుంది. పంచాయతీ వారు డ్రెయినేజీ కాలువలు నిర్మించి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

పంపినవారు: జె.సుదర్శన్‌రెడ్డి , సుందరయ్యనగర్‌కాలనీ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్: 99080 81167

న్యూస్‌బాక్స్

విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ



విద్యార్థులకు క్రీడా సామగ్రి అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

భద్రాచలంఅర్బన్: జగదీష్ కాలనీలోని మండల పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు కె.ఎ.జయరావు తెలిపారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.

కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాధవరెడ్డి, ఏంఈఓ కె.వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, శంకర్, ప్రసాద్, నాగేశ్వర రావు, ప్రభావతి శంకర్, పి.లక్ష్మీ నారాయణ, ప్రధానోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయబాబు, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దశం బాబు, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు తావుర్యా, యూటీఎఫ్ మండల కార్యదర్శి రాజబాబు, రాజా శ్రీనివాస్, వెంకన్న, రామకృష్ణ, శ్రీను, విజయ్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

భద్రాచలంఅర్బన్: ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు పేర్కొన్నారు.

శనివారం పట్టణంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా సుప్రీ కోర్టు చీఫ్ జస్టిస్‌కు తమ సమస్యను వివరిస్తూ పోస్టు కార్డు పంపించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ఎటువంటి చట్ట బద్ధత లేకుండా ఆదివాసీల హక్కులను దోచుకుంటున్నారని ఆరోపించారు. సమావేశంలో కుంజా శ్రీను, ఏటీఏ నాయకులు సోయం కృష్ణ, కంగాల భాస్కర్, విజయకుమారి, నాగ లక్ష్మీ, కె. రాజశ్రీ, కె.నాగ రాణి, ఎస్.హరి ప్రసాద్, పుష్ప, కె. ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ బరిలో ఆ 'నలుగురు'

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ
- ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ
- 11న 7వ సెగ్మెంట్ ఎన్నికలు

భద్రాచలం: పట్టణంలో ఈ నెల 11న జరిగే 7వ సిగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికకు పోటీలో నిలిచిన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. శనివారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. దీంతో ఎన్నికల బరిలో నిలిచేది ఎవరనేది తేలిపోయింది. అధికార టీఆర్‌ఎస్ పార్టీ నుంచి విస్లావత్ స్వరూప, సీపీఎం నుంచి కుంజా విజయ, టీడీపీ నుంచి తాటి సావిత్రి, బీజేపీ నుంచి సున్నం భూ లక్ష్మి పోటీలో నిలిచారు. పార్టీల పరంగా జరిగే ఎన్నికలు కావటంతో రాజకీయ వేడి పుట్టించాయి. ఆయా పార్టీలకు పట్టణంలో ఎంత పట్టు ఉందనేది ఈ ఎన్నికతో తేలనుండటంతో అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు జరుగుతున్న ఎన్నికలు కావటంతో ఇక్కడి అన్ని రాజకీయ పార్టీలన్నీ సవాల్‌గా తీసుకుంటున్నాయి. త్వరలోనే జరిగే ఎన్నికలకు తమ బలాన్ని చూపించుకునేందుకు ఎంపీటీసీ గెలుపు అనివార్యంగా భావిస్తున్నారు. దీంతో ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఆయా పార్టీలకు చెందిన జిల్లా అధ్యక్షులు సైతం ఎన్నికల ప్రచారంలో ఇంటింటికీ తిరుగుతుండటంతో ఎన్నిక ఆసక్తి కరంగా మారాయి.

మిత్రపక్షాల పొత్తుతో టీడీపీ..

గతంలో ఈ స్థానం టీడీపీ దక్కించుకోగా, ఈ సారి కూడా ఇక్కడ పాగా వేసేందుకు వ్యూహాత్మకంగానే ముందుకు సాగుతుంది. ఆ పార్టీ నుంచి పలువురు నాయకులు టీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రస్తుతం ఉన్న వారిలో కూడా కొంతమంది ఎప్పుడు వేరే పార్టీల్లో జంప్ అయిపోదామా అని మంతనాలు చేస్తున్నారు. అయితే వైఎస్ఆర్‌సీపీ, సీపీఐ, కాంగ్రెస్ పార్టీలు టీడీపీ



టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, సీపీఐ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

అభ్యర్థికి మద్దతు ప్రకటించటంతో గెలుపుపై ధీమాతో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి గెలుపుకోసం మూడు పార్టీలు కూడా ప్రచారంలో పాల్గొంటుండటంతో అభ్యర్థికి కలిసొచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

పాగా వేసేందుకు సీపీఎం వ్యూహం

గత ఎన్నికల్లో 7వ ఎంపీటీసీ స్థానంలో పోటీ చేసిన సీపీఎం పార్టీ అభ్యర్థి కొద్ది ఓట్ల తేడాతోనే ఓటమిపాలయ్యారు. టీడీపీ అభ్యర్థికి 764 ఓట్లు రాగా, సీపీఎంకు 708 ఓట్లు వచ్చాయి.

బలం చాటుకునే దిశగా బీజేపీ

బలం చాటుకునే దిశగా బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికపై గట్టిగానే దృష్టి సారించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రం రాజు బెహరాకు ప్రచార బాధ్యతలు అప్పగించారు.

అధికార టీఆర్‌ఎస్‌కు సవాల్

అధికార టీఆర్‌ఎస్ పార్టీకి ఎంపీటీసీ ఎన్నిక సవాల్‌గా నిలుస్తోంది. ఆ పార్టీకి నాయకులు దండిగా ఉన్నప్పటికీ, ఇక్కడ ఓటర్ల మద్దతు ఆశించిన స్థాయిలో లేదనే ప్రచారం ఉంది. అభ్యర్థి ఎంపిక విషయంలో ఆదివాసీ సంఘాలు తీవ్రంగానే ఆ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. టీడీపీ, సీపీఎం, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీల నుంచి బరిలో నిలిచే అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం భూపతిరావు కాలనీ, అశోక్‌నగర్ కొత్తకాలనీ, ఏఎంసీ కాలనీ, పాలకేంద్రం ఏరియాల్లో ప్రచారం జోరుగా సాగింది.





ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం, టీఆర్‌ఎస్ నాయకులు

టీడీపీ అభ్యర్థికే వైఎస్సార్‌సీపీ మద్దతు

పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లు వెంకటరెడ్డి



ప్రచారంలో కొల్లు వెంకటరెడ్డి, ఇతర నాయకులు

భద్రాచలం: 7వ సిగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల్లో మిత్రపక్షాల తరుపున పోటీలో నిలిచిన టీడీపీ అభ్యర్థి తాటి సావిత్రికి మద్దతు ప్రకటిస్తున్నట్లు వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు కొల్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. శనివారం టీడీపీ అభ్యర్థి తాటి సావిత్రి గెలుపు కోరుతూ పార్టీ నాయకులతో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలో ప్రస్తుతం స్థానిక రాజకీయ అవసరాలకు అనుగుణంగానే టీడీపీ అభ్యర్థికి మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్, సీపీఐ, వైఎస్ఆర్‌సీపీ పార్టీలు కలసి చర్చించిన మీదటనే భవిష్యత్ రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టీడీపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అధికార టీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ పార్టీలతో ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఇక సీపీఎం విధానాలతో కూడా ఇక్కడి ప్రజలు విసుగుపోయారని, అందుకనే టీడీపీ అభ్యర్థిని గెలుపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి గాదె వెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కడియం రామాచారి, గంటా కృష్ణ, పార్టీ మహిళా విభాగం జిల్లా నాయకురాలు దామెర్ల రేవతి, యూత్ విభాగం జిల్లా నాయకులు కొండా మహేష్ , అక్బర్, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పాస్టర్లు

పర్ణశాల: మండలంలోని క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీ, ఎస్టీ కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని కోరుతూ మండల పాస్టర్స్ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ సునీత ఎలిజిబెత్‌కు వినతిపత్రం అందజేశారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు చర్చికి వెళ్తున్న దళిత, గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ఆవులూరి సత్యానారాయణ, పాస్టర్లు సీతయ్య, యోహన్, వసంతరావు, ఇస్తాక్, జోహన్, జోషఫ్, పిలిప్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ విగ్రహం తొలగించడంపై ఖండన

పర్ణశాల: ఇల్లందులోని ప్రధాన రహదారిపై ఉన్న భగత్‌సింగ్ విగ్రహాన్ని తొలంగించడాని డీవైఎఫ్ఐ మండల కమిటీ ఖండించింది. లక్ష్మీనగరంలో శనివారం జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు గుడ్ల సాయిరెడ్డి మాట్లాడారు.



వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

ఒక్క క్షణం
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

అడ్వెంచర్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

సేఫ్ జోన్ ..!

భద్రాచలం:

అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాల్లో గిరిజనులు పెంచుకునే మేకలు, గొర్రెలు, కోళ్ల వంటి జంతువుల సంరక్షణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. అడవి జంతువుల దాడి నుంచి వాటిని కాపాడుకునేందుకు మంచెను నిర్మించి, సాయంత్రానికి వాటిని అందులోకి పంపిస్తారు. దుమ్ముగూడెం మండలంలో అడవిరామవరం గ్రామ సమీపంలో కనిపించిన దృశ్యమిది.



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఐ బాలకృష్ణ

పర్ణశాల: ఏజెన్సీలోని ఆదివాసీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి చదువులు చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దుమ్ముగూడెం ఎస్ ఐ.బాల కృష్ణ అన్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామమైన ఎర్రబోరు గ్రామాన్ని ఆయన శనివారం సందర్శించారు. గ్రామంలోని యువకులతో మాట్లాడారు. యువత దేశానికి ఎన్నెముక అని అసాంఘిక కార్యకలాపాలకు, సంఘ వ్యతిరేక శక్తులకు దూరంగా ఉండాలన్నారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌరమ్మ, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభివృద్ధికి కృషి

పర్ణశాల: భద్రాచలం డివిజన్‌లో ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేసి కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేయాలని డివిజన్ పార్టీ ఇన్‌చార్జ్ నల్లపు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తామే చేసినట్లు టీఆర్ఎస్ నాయకులు చెప్పుంకుంటున్నారన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణకు లేదన్నారు. కార్యక్రమంలో లంకా శ్రీనివాసరావు, బైరెడ్డి సీతారామారావు, పిలక వెంకటరమణారెడ్డి, వెంకటేష్, జలకం జయ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య తీర్చండి

భద్రాచలంఅర్బన్: రాజీవ్ నగర్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎదురుగా ఐటీడీఏ ఆవరణలో మంచినీటి పథకం ట్యాంక్ ఉన్నా వాడుకలో వున్నదో లేదో తెలియదు.గోదావరి నీరు లభించక బిందెడు నీటికోసం చాలా దూరం ప్రయాణించవలసి వస్తుంది. రోజూ నీటిని కొనుక్కొని తాగాలంటే చాలా కష్టంగా వుంది. కాలనీలోకి గోదావరి పైప్ లైన్ వేసి గోదావరి నీటిని అందించవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీటీడీఓ రాంమూర్తి

పర్ణశాల: డివిజన్ పరిధిలోని అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఈ ఏడాది పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని భద్రాచలం డీటీడీఓ రాంమూర్తి తెలిపారు. మండలంలోని కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం జరిగిన డివిజన్ పరిధిలోని ఆశ్రమపాఠశాలలు, వసతి గృహాల హెచ్ఎం, వార్డెన్ల నెలవారి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మెను సక్రమంగా అమలు చేయాలని, స్లిప్‌టెస్టులు నిర్వహించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు స్టడీ అవర్ నిర్వహించాలని సుచించారు. ఈ కార్యక్రమంలో ఏటీడీఓ జహీరుద్దీన్, హెచ్ఎం చంద్రకళ, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంమూర్తి

'హెల్' టవర్స్

- భద్రాద్రిలో విచ్చలవిడిగా టవర్స్
- రేడియేషన్‌తో కేన్సర్
- మితిమీరిన సెల్‌ఫోన్ వాడకంతో మతిమరుపు

భద్రాచలంటౌన్: సెల్‌ఫోన్.. ఇది మానవ జీవితంలో ఒక విడదీయరాని బంధంగా మారింది. జేబులో డబ్బులు లేక పోయినా పర్వాలేదు.. సెల్‌ఫోన్‌లో టాక్‌టైం బ్యాలెన్స్ ఉంటే చాలు. ప్రపంచంలో ఏ మూలన ఉన్న వారితోనైనా మాట్లాడుకోవచ్చు. పనులు చక్కపెట్టుకోవచ్చు. ఒకప్పుడు కీ ప్యాడ్ ఫోన్లు మాత్రమే అందుబాటులో ఉండేవి. రానురాను టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతూ స్మార్టు ఫోన్లు, ఆండ్రాయిడ్ ఫోన్లు, నూతన అప్లికేషన్లతో వస్తున్న ఫోన్లు వాట్సాప్, ఫేస్‌బుక్కుల సమాచారం పంపుకోవడమే కాక పలురకాలుగా ఉపయోగపడుతున్నాయి. గతంలో రేడియో, వేతికి వాచీ ఉంటే అబ్బో అనేవాళ్లు ఇప్పుడు వాటి స్థానాన్ని సెల్ ఫోన్ ఆక్రమించింది. రేడియో, వాచీ, టార్చిలైట్, కెమెరా అన్ని పనులు ఇప్పుడు ఇవన్నీ అరచేతిలో ఇమిడి పోయే సెల్‌లో లభ్యమవుతున్నాయి. అంతేకాక సెల్‌ఫోన్ ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తుంది. మానవునికి ఇన్ని రకాలుగా ఉపయోగపడుతున్న దీంతో ఎంత ప్రయోజనముందో అంతకంటే ఎక్కువగా ప్రమాదముంది. సెల్ నుంచి విడుదలయ్యే రేడియేషన్‌తో సెల్ టవర్స్ నుంచి విడుదలయ్యే రేడియేషన్ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అదేవిధంగా వైపై టీవీ టవర్స్ వల్ల మైక్రోవేవ్ రేడియేషన్ వల్ల బ్రెయిన్ ట్యూమర్, స్త్రీ, పురుషుల్లో పునరుత్పత్తి లోపం, కేన్సర్ తదితర వ్యాధుల బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువగా వుంది.



భద్రాద్రిలో సెల్ టవర్స్

కనుమరుగవుతున్న పక్షులు

గతంలో ఊర పిచ్చుకలు మన ఇంటి ముందుకు వచ్చి సందడి చేసేవి. ఇపుడు ఆ కువ కువలు మచ్చుకైనా కనిపించడంలేదు. రేడియోషన్‌తో స్వేచ్ఛగా ఆకాశంలో విహరించే పక్షులకే కాక మానవాళికి కూడా పెనుప్రమాదం పొంచి ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. కొంతమంది శాస్త్రవేత్తలు కుందేళ్లపై ప్రయోగం చేయగా వాటి శుక్రకణాలపై రేడియేషన్ ప్రభావం పడి పునరుత్పత్తి సామర్థ్యం తగ్గినట్లు గమనించారు. రేడియేషన్ వల్ల పిచ్చుకలు, కాకులు ఇప్పటికే పూర్తిగా కనుమరుగయ్యాయి. రేడియేషన్ మానవుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పరిశోధనలు రుజువు చేశాయి. మెదడులో గడ్డలు ఏర్పడి కేన్సర్‌గా మారతాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సెల్‌ఫోన్ టవర్లపై అధ్యయనం చేసిన శాస్త్రవేత్తలు మితిమీరిన ఫోన్ వాడకం, టవర్ల నుంచి వచ్చే రేడియేషన్‌తో మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు కూడా సెల్‌ఫోన్ ఎక్కువగా ఇవ్వకూడదని వారంటున్నారు. రేడియేషన్ ప్రభావం వలన వారిలో ఎదుగుదల శక్తి తగ్గిపోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. విజ్ఞాన పరంగా ఎంత ప్రయోజనం ఉంటుందో అంతకంటే ఎక్కువగా వినాశనం ఉంటుందనేది జగమెరిగిన సత్యం. సెల్ ఫోన్లు ఉపయోగించే వారు తస్మాత్ జాగ్రత్త.



పట్టణ నడిబొడ్డున భవనాలపై సెల్ టవర్లు

సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు



పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: సబ్‌కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పమేలా సత్పతిని జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బుడగం శ్రీనివాస్, డివిజన్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి, తాళ్ళపల్లి రమేష్, ఇందుల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మళ్ళ రాజేష్‌కుమార్‌లు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దళితులను చీల్చేందుకు అగ్రకులాల కుట్ర

భద్రాచలంఅర్బన్: దళితులను చీల్చడం కోసం అగ్రకులాల కుట్ర చేస్తున్నాయని మాలమహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. శిల్పినగర్ కాలనీలో మాల మహానాడు పట్టణ కార్యదర్శి గంపల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శేఖర్ మాట్లాడుతూ అగ్ర కులాలు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం దళితులను చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయని, ఇకనైనా అ ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మహర్షి, శ్రీకాంత్, వెంకన్న, వెంకట్, కిరణ్, మన్నం మంగయ్య, కోటేశ్వర రావు, వెంకటేశ్వరావు, రమాదేవి, ఉజ్వల, రమణ, కుమార్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాపత్తు ఉత్సవం

భద్రాచలంఅర్బన్: ముక్కోటి అనంతరం సీతారామ చంద్ర స్వామి వారికి రాపత్తు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాతీ. దీనిలో భాగంగా పట్టణ ప్రభుత్వ ఆసపత్రి ఎదురుగా వున్న దసరా మండపంలో శనివారం సాయంత్రం 5 గంటలకు రాపత్తు ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపఠనం, భక్తుల కోలాటం స్వామివారి పూజలు నిర్వహించారు. ఉత్సవంలో డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు, డాక్టర్ సుబ్బరాజు, పి.రమేష్ పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



కోలాటం నిర్వహిస్తున్న భక్తులు

హలో సాక్షి..

పినపాక	9951281111
మణుగూరు రూరల్	9492959511
మణుగూరు టౌన్	9440230890
బూర్గంపాడు	9866471139
అశ్వాపురం	8498067621
గుండాల	8008321208
కరకగూడెం	9573726743
ఆళ్లపల్లి	9949387861

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం

మన పినపాక

ఆదివారం | జనవరి | 7 | 2018



వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

ఆహ్లాదం.. అశ్వాపురం పీహెచ్‌సీ

- పచ్చదనం, పరిశుభ్రతలో భేష్
- 'కాయకల్ప'లో జిల్లాలో రెండో స్థానం
- రోగులకు మెరుగైన వైద్య సేవలు



అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

రోజు రోజుకు అభివృద్ధిలో ముందంజలో ఉండి ఆస్పత్రి, పరిసరప్రాంతాల పచ్చదనం, పరిశుభ్రతతో రోగులకు ఆహ్లాదాన్ని పంచుతూ.. మెరుగైన వైద్య సేవలు అందిస్తూ భేష్ అనిపించుకుంటోంది అశ్వాపురం పీహెచ్‌సీ. వైద్యాధికారి డాక్టర్ బీ.వీరబాబు పీహెచ్‌సీ రూపురేఖలు మార్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ తనమార్క్‌ను చాటుకున్నారు.

అశ్వాపురం: మండల కేంద్రంలోని అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి ప్రవేశించగానే పచ్చనిచెట్లు, పరిశుభ్రంగా పరిసరాలు రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తోంది. నాలుగు సంవత్సరాల క్రితం వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బీ.వీరబాబు పీహెచ్‌సీ రూపురేఖలు మార్చి తనమార్కును చాటుకున్నారు. పరిశుభ్రత, పచ్చదనం, పీహెచ్‌సీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆస్పత్రి ప్రధాన ద్వారం నుంచి.. బంతి, గులాబీ, గన్నేరు, మామిడి, దానిమ్మ, సీతాఫలం, పనస, నిమ్మ, జిన్న, కొబ్బరి, క్రోటాన్, కలబంద, వోమ మొక్కలు పెద్ద ఎత్తున నాటారు. పచ్చ దనంతో పాటు పరిశుభ్రతలోనూ భేష్ అనిపించుకుటోంది అశ్వాపురం పీహె చ్‌సీ. ఆస్పత్రిలో మరుగుదొడ్లు, గదులు, వెయిటింగ్ హాల్, జనరల్‌వార్డ్, డెలివరీ రూమ్, ల్యాబ్, వైద్యాధికారి గదులు కార్పొరేట్ ఆస్పత్రిని తలపిస్తోంది. ఆస్పత్రిలో చెత్తా చెదారాన్ని నాలుగు భాగాలుగా విభజించి ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ రంగుల చెత్త కుండీల్లో వేసి రీసైక్లింగ్‌కు పంపిస్తున్నారు. ఆస్పత్రిలో స్వచ్ఛమైన తాగునీరు, కాంతులు విరజిమ్మేందుకు 15 ఎల్ఈడీ లైట్లు, రోగులకు ఫ్యాన్లు, కూర్చోవడానికి పర్నీచర్ ఏర్పాటు చేశారు. ఎల్లప్పుడూ ఇద్దరు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగై న వైద్య సౌకర్యాలు అందిస్తున్నారు. పీహెచ్‌సీలో ప్రతిరోజూ 100 మంది అవుట్ పేషంట్లు, ప్రతినెల 15 డెలివరీలు అవుతున్నాయి.



ఓపీలో రోగులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన ఫర్నీచర్



పీహెచ్‌సీలో పచ్చదనంతో కళకళలాడుతున్న మొక్కలు

ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం...



అశ్వాపురం పీహెచ్‌సీని రాష్ట్రంలోనే ఆదర్శ పీహెచ్‌సీగా తీర్చిదిద్దడమే లక్ష్యం. కాయకల్పలో రెండో స్థానం సంతోషం. డీఎంఅండ్ హెచ్‌ఓ, సిబ్బంది సహకారంతో పీహెచ్‌సీని అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా పీహెచ్‌సీలకు రావాలి.

– బీ.వీరబాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి, అశ్వాపురం

కాయకల్పలో జిల్లాలో రెండో స్థానం...

ప్రభుత్వం చేపట్టిన కాయకల్ప పథకంలో జిల్లాలో అశ్వాపురం పీహెచ్‌సీ 90 శాతం మార్కులతో రెండోస్థానంలో నిలిచింది. జిల్లాలో సుజాతనగర్ పీహెచ్‌సీ మొదటి, అశ్వాపురం పీహెచ్‌సీ రెండోస్థానం, తర్వాత స్థానాలలో పర్ణశాల, చంద్రుగొండ పీహెచ్‌సీలు ఉన్నాయి. కాయకల్ప ఎంపికకు.. మొక్కల పెంపకం, బయోమెడికల్ వేస్ట్, శానిటేషన్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, గ్రీన్‌క్లాత్, రికార్డుల నిర్వహణ, రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు, యూనిఫాం, ఐడీకార్డుల వాడకం వంటివి పరిశీలించి అంశాల వారిగా మార్కులు కేటాయిస్తారు. ఈ అంశాలలో అశ్వాపురం పీహెచ్‌సీ ముందంజలో ఉంది.

న్యూస్‌బాక్స్

అథ్లెటిక్స్‌లో మయూర్‌ధ్వజ్ ప్రతిభ



ప్రశంసపత్రం అందుకుంటున్న మయూర్‌ధ్వజ్

అశ్వాపురం: మంచిర్యాల జిల్లాలో ఈ నెల 4, 5 తేదీలలో జరిగిన తెలంగాణ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలలో మణుగూరు భారజల కర్మాగార ఉద్యోగి గుంటి మయూర్ ధ్వజ్ ప్రతిభ కనబరిచాడు. 1500 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ, 5 కిలోమీటర్లు, 800 మీటర్ల పోటీలలో ద్వితీయ స్థానం సాధించాడు. అదేవిధంగా డిసెంబర్‌లో చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి డీఏఈ అథ్లెటిక్స్ మీట్‌లో 1500 మీటర్ల రన్నింగ్‌లో తృతీయ స్థానం సాధించాడు. ఇతడు భారజల కర్మాగారంలో ఫైర్‌మెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. మయూర్‌ధ్వజ్‌ను భారజల కర్మాగారం జీఎం జితేంద్ర శ్రీవాత్సవ, సీఏఓ జయకృష్ణ, డీజీఎంలు, ఆర్‌డబ్ల్యూఎస్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు అభినందించారు.

'హరిత సారపాక'కు సహకరించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ చందూనాయక్

బూర్గంపాడు: సారపాక మేజర్ గ్రామపంచాయతీని 'హరిత సారపాక'గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని స్థానిక సర్పంచ్ ధరావత్ చందూనాయక్ కోరారు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో కాలుష్యాన్ని నివారించటానికి ప్రతిఇంటి ఎదుట మొక్కలు నాటాలన్నారు. అన్నిరంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న సారపాక గ్రామపంచాయతీ ఆదర్శగ్రామపంచాయతీగా నిలవాలన్నారు. గత పదేళ్లుగా గ్రామపంచాయతీలోని అన్నివార్డులలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం దశలవారీగా చేస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ తాగునీటి పథకం ట్రయల్‌రన్ పనులు కొనసాగుతున్నాయని తొందరలోనే ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇప్పటికే సారపాక గ్రామపంచాయతీ స్వచ్ఛసారపాకగా మారిందన్నారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేశారు. ఉపసర్పంచ్ పేరాల శ్రీనివాస్, వార్డుసభ్యులు కొనకంచి శ్రీనివాస్, వారాల రామకృష్ణ, భీమా, విమల, యాకుబీ, సంపూర్ణ, పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడేళ్ల ప్రేమకు.. మూడు రోజుల దీక్షతో 'శుభం'

ఆళ్లపల్లి: ఏడేళ్ల ప్రేమ.. మూడు రోజుల దీక్ష.. మూడు ముళ్లతో ఓ ప్రేమ జంట ఒకటి కాబోతోంది. ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు చేపట్టిన ప్రేమ దీక్ష ఫలించింది. మైలారం గ్రామానికి చెందిన అర్రెం రాజబాబు, గొగ్గెల సమ్మక్కలు ఏడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇంటర్ చదువుతున్న రోజుల్లోనే ప్రేమ చిగురించింది. గత రెండు నెలల క్రితం వారికి పెళ్లి చేయాలని ఇరువురి కుటుంబాలు చర్చించుకుని గత నెల 20న పెళ్లి చేయాలని నిశ్చయించుకున్నారు. శుభలేఖలు సైతం అచ్చు వేయించారు. కానీ వరుస, గోత్రాలు కలవలేదని రాజబాబు తల్లిదండ్రులు పెళ్లి వద్దంటున్నారు. పలుమార్లు గ్రామ పెద్దల సమక్షంలో చర్చలు జరిగాయి. అయినా సమ్మక్కకు న్యాయం జరగలేదు. దీంతో ఈనెల 3న నా ప్రేమ గెలవాలి.. అతనితోనే పెళ్లి చేయాలని రాజబాబు ఇంటిఎదుట సమ్మక్క దీక్ష చేపట్టింది. గ్రామస్తులు, పార్టీ నాయకులు, మహిళా సంఘాలు మద్దతుగా వచ్చారు. తొలిరోజు తనకు ఇష్టం లేదని, రెండో రోజు తాను పెళ్లికి ఒప్పుకుంటే తల్లిదండ్రులు చనిపోతారని యువకుడు పోలీసులతో వాపోయాడు. టేకులపల్లి సీఐ దోమల రమేష్, ఆళ్లపల్లి ఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో రాజబాబుకు, అతని తల్లిదండ్రుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో వారు పెళ్లికి ఒప్పుకున్నారు. త్వరలో మంచిరోజులు చూసుకొని రాజబాబు, సమ్మక్క ఒకటి కాబోతున్నారు.

లంబాడీలను 'తొలగించే వరకు' పోరాటం



మాట్లాడుతున్న ఆదివాసీ జేఏసీ నాయకులు

బూర్గంపాడు: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఆదివాసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకులు కన్నెబోయిన వెంకటనర్సయ్య అన్నారు. వేపలగడ్డ గ్రామంలో శనివారం మాట్లాడారు. అన్ని ఆదివాసీ సంఘాల మధ్య ఐక్యత తీసుకొచ్చి, ఆదివాసీ హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఆదివాసీ జేఏసీ మండల కమిటీ అధ్యక్షుడిగా వర్సా సత్యం, ఉపాధ్యక్షుడిగా తాటి సత్యనారాయణ, కణితి సత్తిబాబు, దేవప్రసాద్, కుంజా శ్రీను, బొల్లి కృష్ణమూర్తి, మిడియం శ్రీను, కాకా శ్రీను, వర్సా రాంబాబు, గుండి వీరస్వామిలను ఎన్నుకున్నారు. సమావేశంలో సోయం సత్యనారాయణ, శెట్టిపల్లి రజనిబాబు, బట్టా కనకరాజు, వాసం అంజి తదితరులు పాల్గొన్నారు.

12

మన పినపాక
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | జనవరి | 7 | 2018

వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)
ఒక్కక్షణం : సత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్, **హలో:** శివం(సారపాక) బూర్గంపాడు,

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

పినపాక: సీపీఎం చేపట్టే ఉద్యమాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు నిమ్మల వెంకన్న అన్నారు. శనివారం భూపాలపట్నంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా ఉద్యమాలతోనే గ్రామాల్లో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి వెళ్తాయన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పారు. అర్హులకు మాత్రమే డబుల్‌బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి తోలెం చినమల్లయ్య, నాయకులు అయిలయ్య, మడివి రమేష్, కల్తి వెంకటేశ్వర్లు, కె.ముత్యాలు, పి.నర్సింహారావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

మణుగూరురూరల్: మందకృష్ణమాదిగ అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు శనివారం కొనసాగాయి. దీక్షలకు సీపీఐ, తెలుగుదేశం నేతలతోపాటు ఇతర కులసంఘాలు, కార్మిక సంఘాల నేతలు సంఘీభావం తెలిపారు. దీక్షల్లో రమేష్, బోయిళ్ల వెంకటేశ్వర్లు, దేపాక నర్సయ్య, కొమ్ముహుస్సేన్, వెంకటేశ్వర్లు, రమణ కూర్చున్నారు.

వైద్యశిబిరానికి స్పందన

మణుగూరుటౌన్: రైల్వే స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన మణుగూరు ఏరియా సింగరేణి నిర్వాసిత గ్రామమైన కొత్తపద్మగూడెంలో శనివారం సింగరేణి వైద్య విభాగం, సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు ఉమా నర్సింహారావు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. 96 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం హరితహారంలో భాగంగా గ్రామంలో మెక్క లు నాటారు.

రైతులకు నూతన సంవత్సర కానుక 24గంటల కరెంటు

ఆళ్లపల్లి: నూతన సంవత్సర కానుకగా రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా జరుగుతోందని టీఆర్ఎస్ ఆళ్లపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమరం శంకర్ బాబు, షేక్ బాబా అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని చెప్పారు. అందుకే రైతులకు ఎకరాకు.4 వేల పెట్టుబడి అందిస్తున్నట్లు చెప్పారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర లేక రైతులు ధర్నాలు చేసేవారని, టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. గౌరబోయిన సుబ్బారావు, అతహర్, వెంకటయ్య, వేమూరి సత్యం, ముత్యమాచారి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం గురి తప్పొద్దు

జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, డీఎస్పీ ప్రకాష్‌రావు

గుండాల: ప్రతి విద్యార్థి ఎంచుకున్న లక్ష్యంపై పట్టుదల, ఆత్మవిశ్వాసం ఉంటేనే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు డీఎస్పీ ప్రకాష్‌రావు అన్నారు. శనివారం గురుకుల పాఠశాలలో 'తోపుడు బండి' నిర్వాహకుడు సాధిక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. మాట్లాడుతూ... విద్యాలయాలు ఉన్నచోట గ్రంథాలయాలు తప్పనిసరి అన్నారు. తరగతి పుస్తకాలతో పాటు, మేధస్సును పెంచే పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఏ పుస్తకం దొరికినా వదలకుండా ఖాళీ సమయాల్లో చదవాలన్నారు. ప్రపంప నలుమూలల నుంచి సమాచారం తెలుసుకోవాలంటే పుస్తకాల ద్వారా సాధ్యమవుతుందన్నారు. మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడమే తన లక్ష్యమని తోపుడుబండి నిర్వాహకుడు సాధిక్ అన్నారు. పదో తరగతి విద్యార్థులు నూరుశాతం మార్కులు సాధిస్తే ఒక్కొక్కరికి రూ. 25 వేల నగదు ఇస్తానని చెప్పా రు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీను, సీఐ తుమ్మ గోపి, ఎస్సై శ్రావణ్‌కుమా ర్, హెచ్‌ఎం సదానందం పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

'కేసీఆర్ కుటుంబ పథకం.. మిషన్ భగీరథ'


మాట్లాడుతున్న తుళ్లూరి బ్రహ్మయ్య

మణుగూరురూరల్: తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యలు చేపట్టిన కేసీఆర్ తన కుటుంబం కోసం మిషన్ భగీరథ పథకం ఏర్పాటు చేసుకున్నట్లు ఉందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటున్నాడన్నారు. ప్రజా సంక్షేమం కోసం అంటూ కేసీఆర్ ఏర్పాటు చేసిన పథకాలు ఆయన కుటుంబానికి తప్ప ప్రజలకు ఉపయోగపడిన దాఖలాలు లేవన్నారు. మిషన్ కాకతీయ పేరుతో ఏర్పాటు చేసిన పథకం అల్లుడు హరీష్‌రావుకు అప్పగించారు. మిషన్ భగీరథను కేసీఆర్ తన కూమారుడు కేటీఆర్, బిడ్డ కవితలకు అప్పగించి దోచుకుంటున్నట్లు విమర్శించారు. ఇప్పటికే గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకాలు ఉన్నాయని, వాటిని సక్రమంగా నడిపించి ప్రజలకు తాగునీరు అందించాలంటే కేవలం రూ.500 కోట్లతో ఇంటింటికి నీరు అందించవచ్చన్నారు. 2017లోగా ఇంటింటికి నీరు అందిస్తామని చెప్పిన కేసీఆర్ 2018 పూర్తయినా ఇచ్చే పరిస్థితి లేదన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కరివేద వెంకటేశ్వరరావు, కూచిపూడి బాబు, నాయకులు వట్టం నారాయణదొర, కొరం పాపారావుదొర, పుచ్చకాయల శంకర్, బేగం, రఘు, రమణ పాల్గొన్నారు.

చెడుకు దూరంగా ఉండాలి

ఇల్లెందు డీఎస్పీ ప్రకాష్‌రావు

గుండాల: గిరిజన యువత చెడు వ్యసనాలకు అటవాటు పడకుండా సన్మార్గంలో నడవాలని, అన్ని రంగాల్లో రాణిచాలని ఇల్లెందు డీఎస్పీ ప్రకాష్‌రావు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో గిరిజన గ్రామాల యువతకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసులంటే భయం పోవాలని, స్నేహితులుగా కలిసిపోవాలన్నారు. గ్రామాల్లో ఆట స్థలాలను ఎంపిక చేసుకుని ప్రతిరోజూ ఆడాలన్నారు. క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. మద్యం, గూట్కా ఇతర చెడు వ్యసనాలకు బానిస కావొద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తులతో సంబంధాలు పెట్టుకోవద్దని చెప్పారు. కార్యక్రమంలో సీఐ తుమ్మ గోపి, ఎస్సై శ్రావన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.


వాలీబాల్ కిట్లు అందజేస్తున్న డీఎస్పీ ప్రకాష్‌రావు

చెట్టును ఢీకొట్టిన లారీ

మణుగూరుటౌన్: ఇసుక లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి చెట్టును ఢీకున్న సంఘటనలో డ్రైవర్‌కు గాయాలైన సంఘటన రామానుజవరం గ్రామ శివారులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు... జానంపేట సొసైటీ ఇసుక ర్యాంపు నుంచి హైదరాబాద్‌కు ఇసుకలోడుతో వెళ్తున్న లారీ రామానుజవరం గ్రామ సమీపానికి రాగానే అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఖమ్మంకు చెందిన డ్రైవర్ రామారావు క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. స్థానికులు గంటపాటు శ్రమించి డ్రైవర్‌ను బయటికి తీశారు. అతనికి కాలు విరిగింది.


ప్రమాదస్థలంలో లారీ

నిర్బంధాలతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు

బూర్గంపాడు: అక్రమ నిర్బంధాలతో ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని పాలకులు అడ్డుకోలేరని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దేపంగి రమణయ్య అన్నారు. మంద కృష్ణ అరెస్ట్‌కు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బూర్గంపాడులో చేపట్టిన దీక్షలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ విషయంలో తీవ్రజాప్యం చేస్తున్నాయని ఆరోపించారు. దీక్షలకు సారపాక ఉపసర్పంచ్ పేరాల శ్రీనివాస్, మద్దతు ప్రకటించారు. సోంపాక అబ్బులు, కొమ్ము పాపయ్య, ఇరుగు ఈశ్వరయ్య, గద్దల లాలయ్య, ఇరుగు పున్నం, దేపంగి రామచంద్రరావు తదితరులు దీక్షల్లో కూర్చున్నారు.

సమాచారం

నేడు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

మణుగూరు: నేడు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపనలు, భూమిపూజా కార్యక్రమాలు చేయన్నారు. సమితిసింగారం, అశోక్‌నగర్, రాజీవ్ గాంధీ నగర్, సుందరయ్యనగర్, బెస్తగూడెం ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం, అంగన్‌వాడీ కేంద్రం, హెల్త్ సబ్‌సెంటర్లకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత

మణుగూరు: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు శనివారం సమితి సింగారంలో బాధితురాలికి అందజేశారు. బూర్గంపాడు మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన సలోమి సహాయ నిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకోగా రూ.21వేలు మంజూరు అయ్యాయి. సూరపాక విజయనిర్మల టీఆర్‌స్ మండల అధ్యక్షుడు ముత్యంబాబు, తిరుమలేష్, దొబ్బల వెంకటప్పయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై టీమాస్ ఉద్యమం

మణుగూరురూరల్: మణుగూరు మండలంలో ప్రజా సమస్యలపై ఉద్యమం చేయానికి టీమాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళిక తయారు చేసినట్లు ఆ సంఘం మండల కన్వీనర్ బండిరాజేష్ తెలిపారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొటున్న సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో టీమాస్ సభలు నిర్వహించాలని, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సామాజిక న్యాయం తెలంగాణలో ఉన్న 93శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలను ఐక్యం చేసి పేదల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. ప్రజలకు బంగారు తెలంగాణ కాదు సామాజిక తెలంగాణ కావాలన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

గుండాల: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మండలాభివృద్ధి జరిగిందని, నాడు ఎక్కువ నిధులు తీసుకరావడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు మోకాళ్ల వీరస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇల్లెందు-గుండాల రోడ్డు, చెట్టుపల్లి రోడ్డు, సాయనపల్లి, మర్కోడు, ఆళ్లపల్లి పంచాయతీలో రోడ్లకు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషితోనే నిధులు వచ్చాయన్నారు. వాగులపై బ్రిడ్జిలు, ఎత్తిపోతల పథకాలు, మంచినీటి పథకాలు సైతం అప్పుడే ప్రారంభమైనట్లు చెప్పారు. ప్రభుత్వం గతంలో చేపట్టిన పనులకు గులాబీ రంగులు వేసి తామే అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. ఎవరి పాలనలో అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలుసునన్నారు. మండలంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హలో సాక్షి..
ఇల్లెందు 9705348031
ఇల్లెందు అర్బన్ 9848914357
ఇల్లెందు రూరల్ 9848834400
టేకులపల్లి 9849246913
కామేపల్లి 9705444250

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
మన ఇల్లెందు
ఆదివారం | జనవరి | 7 | 2018



మద్యం చెర.. అక్షరం వధ..!

టేకులపల్లి:

మద్యం.. ఈ మహమ్మారికి మింగేయడం ఒక్కటే తెలుసు. ఆస్తిపాస్తులను, ఆరోగ్యాన్ని, ఆశలను, ఆకాంక్షలను.. అన్నిటినీ చిదిమేస్తుంది, అన్నిటినీ మింగేస్తుంది. అడ్డొస్తే.. గుడినీ, గుడిలాంటి బడినీ మింగేస్తుంది, మాయం చేస్తుంది. టేకులపల్లిలో అచ్చంగా ఇలాగే చేసింది. బుడి బుడి అడుగుల బుడ్డోళ్ల బడి(అంగన్‌వాడీ కేంద్రం)ని మింగేసింది.



అంగన్‌వాడీ కేంద్రం తరలింపునకు కారణమైన మద్యం షాపు-1 ఇదే

మద్యం..
అదొక మహమ్మారి..
ఏమైనా చేస్తుంది..
దేన్నయినా శాసిస్తుంది..
మత్తులో ముంచుతుంది..
మాయ(o) చేస్తుంది..
ఆడోళ్లను బెదిరించింది..
బుడ్డోళ్లను భయపెట్టింది..
అంగన్‌వాడీని చెరబట్టింది..!
అక్షరాన్ని వధించింది...!!



మద్యం షాపు-1కు అతి సమీపంలోగల అంగన్‌వాడీ కేంద్రం (ఫైల్)

➡టేకులపల్లిలోని బోడ బజారులో టేకులపల్లి-4 అంగన్‌వాడీ కేంద్రం ఉంది. గత ఏడెనిమిది సంవత్సరాలుగా ఇది ఇక్కడే ఉంది. అక్షరాలు దిద్దుకునేందుకు చిన్నారులు, పౌష్టికాహారం కోసం గర్భిణిలు, బాలింతలు ఇక్కడకు వస్తుంటారు.

➡మండలానికి ఈ సంవత్సరం రెండు మద్యం షాపులు మంజూరయ్యాయి. ఇందులో ఒకదానిని (షాప్ నంబర్-1) అప్పుడు నిర్మాణంలోగల ఓ ఇంటిలో యజమానులు ఏర్పాటు చేశారు. దీని చుట్టూ ఇళ్లు ఉన్నాయి. పది అడుగుల దూరంలో అంగన్‌వాడీ కేంద్రం, ఇంకొంచెం దూరంలో ముత్యాలమ్మ ఉన్నాయి.

➡దీనిపై 'సాక్షి' స్పందించింది. ఇళ్ల మధ్యన, గుడికి, గుడిలాంటి బడి(అంగన్‌వాడీ)కి అతి సమీపంలో మద్యం ఏర్పాటుతో ఇబ్బందులు ఉంటా యని చెప్పింది. ఇక్కడ షాపు ఏర్పాటుకు ఎలా అనుమతి ఇచ్చారంటూ స్థానికుల తరఫున ఎక్సైజ్ అధికారిని ప్రశ్నించింది. ''అవునా..? మేం మరోసారి పరిశీలిస్తాం'' అని ఆ అధికారి జవాబిచ్చారు.

➡ఆ అధికారి ఈ ఛాయలకే రాలేదు. షాపు ఏర్పాటైంది. తాగుబోతుల (మన్నించండి.. 'మందు బాబులు' అనా లేమో...!) రాకపోకలు పెరిగాయి. మందు బాబుల కోసం అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ మద్యం షాపు నిర్వాహకులు సిట్టింగ్ ఏర్పాటు చేశారు. తినుబండారాల (స్టఫ్) దుకాణాలు వెలిశాయి.

➡అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ మద్యం సీసాల గలగలలు, గుప్పున వాసన, అరుపులు-కేకలు, బూతు పంచాంగ శ్రవణం, ఊగుతూ-తూలుతూ-మత్తుగా-గమ్మత్తుగా తాగుబోతుల రాకపోకలు.

ఇబ్బందిగా ఉంది.. అందుకే మార్చాం

టేకులపల్లి బోడ బజారులో కొన్నేళ్ల నుంచి అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. కొన్ని నెలల కిందట ఇక్కడకు దగ్గరలో మద్యం దుకాణం ఏర్పాటైంది. కేంద్రానికి వస్తున్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు ఇది ఇబ్బందిగా మారింది. అందుకే కేంద్రాన్ని వేరేచోటుకు మార్చాం.

- విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

➡మద్యం షాప్-2 కూడా షాప్-1కు దగ్గరలోనే పోస్టాఫీస్ పక్కన ఉంది. ఈ రెండు షాపుల మధ్యన ఇళ్లు ఉన్నాయి. దగ్గరలోనే ప్రధాన రోడ్డు ఉంది. బొగ్గు, ఇతరత్రా భారీ వాహనాలను డ్రైవర్లు ఈ మద్యం షాపు వద్దనే ఆపుతున్నారు.

➡ఈ పరిస్థితిని చూసిన గర్భిణులు, బాలింతలు, బుడ్డోళ్లు భీతిల్లారు. వారు ఈ కేంద్రానికి వచ్చేందుకు భయపడ్డారు. వీరిని పంపేందుకు వారి కుటుంబీకులు కూడా వెనుకాడారు. మద్యం దుకాణాలను అక్కడి నుంచి తరలించేలా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులను, అధికారులను వేడుకున్నారు. ఫలితం కనిపించలేదు.

అంగన్‌వాడీ కేంద్రం ఉన్నట్టు తెలీదు

టేకులపల్లి బోడ బజారులో అంగన్‌వాడీ కేంద్రం ఉన్నట్టుగా నాకు తెలీదు. పాఠశాలలు, దేవాలయాలు, అంగన్‌వాడీల వద్ద మద్యం షాపులకు అనుమతి ఇవ్వం. షాప్-1కు అనుమతి ఇచ్చే ముందు ఆ ప్రాంతాన్ని పరిశీలించాం. అప్పుడక్కడ అంగన్‌వాడీ కనిపించలేదు.

- రాజశేఖర్, ఎక్సైజ్ సీఐ, ఇల్లెందు.

ఐసీడీఎస్ అధికారులు ఆందోళనకు లోనయ్యారు.

➡ఇల్లెందులోని ఓ అంగన్‌వాడీ కేంద్రం (అన ధికారిక) ఆయాపై ఇటీవల ఓ తాగుబోతు మద్యం మత్తులో లైంగిక దాడికి యత్నించాడు. ఈ ఘటన, ఐసీడీఎస్ అధికారులను భయపెట్టించేదేమో..! టేకులపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని వేరేచోటుకు మార్చారు.

➡ఇళ్ల మధ్యలో, గుడి-బడి సమీపంలో మద్యం షాపుల ఏర్పాటుకు నిబంధనలు ఒప్పుకోవు. అయినప్పటికీ ఎక్సైజ్ అధికారి అనుమతి ఇచ్చేశారు. ఆ అధికారిని ఆ షాపుల యజమానులు 'మత్తుగా-గమ్మత్తుగా' బుట్టలో వేసేశారన్న గుసగుసలు అప్పటి నుంచి వినిపిస్తూనే ఉన్నాయి. 'మద్యం(o)చెరబట్టింది'. 'అక్షరం' వెళ్లిపోయింది..!

➡అంగన్‌వాడీ కేంద్రం తరలింపు నేపథ్యంలో, మద్యం షాపుల ఏర్పాటుకు అనుమతినిచ్చిన ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌ను 'సాక్షి' పలకరించింది. ఆ ప్రాంతాన్ని పరిశీలించామని, అక్కడ అంగన్‌వాడీ కేంద్రమేదీ కనిపించలేదని, అందుకే అనుమతి ఇచ్చామని అన్నారు. ''అక్కడ అంగన్‌వాడీ కేంద్రం ఉన్నదన్న విషయాన్ని మద్యం షాపు ఏర్పాటు సమయంలోనే మీ దృష్టికి 'సాక్షి' తీసుకొచ్చింది. అప్పుడూ ఇలాగే చెప్పారు. మరోసారి పరిశీలిస్తామన్నారు. రెండోసారి పరిశీలించలేదా..? పరిశీలించినా కూడా మీ కళ్లకు అక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రం కనిపించలేదా..?'' అని 'సాక్షి' ప్రశ్నించింది. దీనికి ఆయన నుంచి మౌనమే సమాధానమైంది..!!!

న్యూస్‌బాక్స్

సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం



జేకే-5 ఓసీ మేనేజర్ మల్లయ్యకు వినతిపత్రమిస్తున్న నాయకులు

ఇల్లెందుఅర్బన్: ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గని మేనేజర్ మల్లయ్యకు శని వారం టీబీజీకేఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కార్మికులకు శుభ్రమైన అల్పాహారం అందించాలని, ఆర్వో ప్లాంటుకువెంటనే మరమ్మతులు చేయించి కార్మికులకు శుద్ధ నీటిని అందించాలని, మూడు షిఫ్టుల కార్మికులకు టీ సౌకర్యం కల్పించాలని కోరారు.

రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



ఇల్లెందు: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సమక్షంలో శనివారం ఢిల్లీలో ఆ పార్టీలో ఇల్లెందుకు చెందిన దమ్మాల పాటి ప్రసాద్, చేరారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రసాద్ అన్నారు.

కబుర్లతో కాలక్షేపం..!

ఇల్లెందు ఎంపీపీ సమావేశం నిర్వహణ తీరు



మాట్లాడుతున్న ఎంపీపీ సరస్వతి

ఇల్లెందు: అది, ఇల్లెందు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం. శని వారం అక్కడ సర్వసభ్య సమావేశం ఏర్పా టైంది. అధ్యక్ష స్థానంలో ఎంపీపీ సరస్వతి కూర్చున్నారు. వచ్చేవారు వస్తున్నారు.. వెళ్లే వారు వెళ్తున్నారు. లోన కూర్చున్న వారిలో కొందరు పిచ్చాపాటిగా కబుర్లు చెప్పుకుంటు న్నారు. ఎవరి లోకంలో వారున్నారు. ఈ సమావేశం ఆద్యంతం ఇలా కబుర్లు, కాల క్షేపంతో సాగింది. అధికారులు తాము చెప్పేది చెప్పారు.

ప్రగతి నివేదికలపై చర్చ పెద్దగా సాగలేదు. మండల వ్యవసాయ శాఖ ప్రగతి నివేదికను సమావేశం ఆమోదించింది. అబ్కారీ శాఖ ప్రగతి నివేదికపై కొందరు సభ్యులు మాట్లాడారు. బెల్ట్ షాపులను మూసి వేయాలని కోరారు. మండల పశు వైద్యాధికారులు డాక్టర్ ఉపేందర్, డాక్టర్ కార్తీక్ తమ నివేదికలు చదివారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీరు లేకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందిగా ఉందని కొందరు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. ''మండలంలో 114 పాఠశాలలు ఉన్నాయి. అన్నింటిలోనూ మరుగుదొడ్లు ఉన్నాయి!'' అని ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు సమాధానమిచ్చారు. ''అన్నిచోట్ల ఎక్కడున్నాయ్?'' అని, సభ్యులు ప్రశ్నించలేదు!! మిషన్ కాకతీయ మూడోదశలో 11 చెరువుల పనులకు రూ.180.52 లక్షలు, నాలుగోదశలో నాలుగు చెరువులకు రూ.105.3 లక్షలు మంజూరైనట్టు ఏఈ నవీన్ తెలిపారు. జెడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ, ఎంపీడీఓ ఎండీ.జాఫర్‌ఖాన్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

న్యూస్‌బాక్స్

'అసైన్డ్ భూమిని ఆక్రమించారు'



న్యాయం చేయాలని కోరుతున్న భూబాధితులు

ఇల్లెందు: తమకు ప్రభుత్వం 1984లో ఇచ్చిన (అసైన్డ్) భూమిని ఇల్లెందు పట్టణానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించాడని ఇల్లెందుకు చెందిన జిల్లా రామారావు, వెంకటరత్నం, సతీష్ చెప్పారు. శనివారం ఇల్లెందు ప్రెస్‌క్లబ్‌లో విలేకరులకు వారు తమ గోడు వినిపించారు. అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. వారు చెప్పిన వివరాలు...

''609 సర్వే నెంబర్‌లోని ప్లాట్ నెంబర్ 5లో 39.7 చదరపు మీటర్ల స్థలాన్ని జిల్లా సన్యమ్మకి ప్రభుత్వం ఇంటి కోసం ఇచ్చింది. పట్టా కూడా అందజేసింది. బుగ్గవాగు సమీపంలోని జోడు వంపుల వద్దగల ఈ స్థలం తనదేనంటూ ఇల్లెందుకు చెందిన ఓ వ్యక్తి ఆక్రమించాడు. దీనిపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాం. న్యాయం చేయాలని వేడుకుంటూ వినతిపత్రం ఇచ్చాం. మా భూమిని మాకు అప్పగించి న్యాయం చేయాలని వేడుకుంటున్నాం''

వెండితెర

12

మన ఇల్లెందు

సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | జనవరి | 7 | 2018





తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.



వృద్ధురాలి వేలి ముద్ర కోసం యంత్రంతో కుస్తీ పడుతున్న డీలర్



స్టేషన్ బస్తీ రేషన్ షాపు వద్ద నిరీక్షిస్తున్న వినియోగదారులు

భయోమెట్రిక్..!



బయోమెట్రిక్ మిషన్



సత్యనారాయణపురం షాపు వద్ద ఇలా నిరీక్షణ



మూతపడిన వినోభాకాలనీ షాపు

ఇల్లెందుఅర్బన్:

బయోమెట్రిక్.. రేషన్ లబ్ధిదారులను భయపెడుతోంది. సిగ్నల్స్ అందక మొరాయిస్తోంది. ఇల్లెందు మండలం, పట్టణంలోని రేషన్ దుకాణాల్లో పేదలకు సరుకుల పంపిణీకి ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానంతో అటు డీలర్లకు, ఇటు వినియోగదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నెల 3వ తేదీ నుంచి బయోమెట్రిక్ విధానంతో రేషన్ పంపిణీ ప్రారంభమైంది. బయోమెట్రిక్ పనితీరును శనివారం క్షేత్రస్థాయిలో 'సాక్షి' పరిశీలించింది.

➡ పరిశీలించిన ఎనిమిది రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ సక్రమంగా పనిచేయలేదు. అనేకమంది వినియోగదారులు గంటలతరబడి నిరీక్షించారు. మధ్యాహ్నం వరకు ఉండి వెళ్లిపోయారు. మిగతా షాపుల్లోనూ ఇదే పరిస్థితి ఉన్నట్టుగా తెలిసింది.

➡ మెషిన్‌లో వేలి ముద్రలు పడకపోవడంతో సుమారు 200 మందికి పైగా వృద్ధులకు రేషన్ అందలేదు. నానా అవస్థలు పడుకుంటూ వచ్చామని, గంటలతరబడి ఉండలేక నరకం అనుభవించామని, మళ్లీ రావాలంటే ఇబ్బందవుతుందని, ఇలా ఎన్నిసార్లు తిరగాల్సొస్తోందని వారు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేశారు.

➡ స్టేషన్ బస్తీలోని దుకాణంలో బయోమెట్రిక్ పనిచేయలేదు.

➡ వినోభానగర్, సత్యనారయణపురం రేషన్ దుకాణాల్లో మెషిన్ మొరాయించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వినియోగదారులు నిరీక్షించారు.

➡ కళాహసీబస్తీ రేషన్ దుకాణంలో 18 మంది వృద్ధుల వేలి ముద్రలు పడలేదు.

ఆందోళన వద్దు

ఈ పరిస్థితిపై ఇల్లెందు డిప్యూటీ తహసీల్దార్ ముత్తయ్యను 'సాక్షి' వివరణ కోరింది. ''వేలి ముద్ర పడని వారు ఆందోళన చెందాల్సిన పనిలేదు. వారి వద్దకు ఈ నెల 15 తర్వాత వీఆర్వోలు వస్తారు. పేరు నమోదు చేసుకుని రేషన్ పంపిణీ చేస్తారు. వేలి ముద్ర పడని వారి పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా డీలర్లకు చెప్పాం'' అని అన్నారు.

అదనపు కోర్టు ప్రారంభం



కోర్టును ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి

ఇల్లెందుఅర్బన్:

ఇల్లెందులో కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించేందుకే అదనపు జూనియర్ సివిల్ కోర్టును ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లా జడ్జి ఎం.లక్ష్మణ్ తెలిపారు. పట్టణంలోని 24 ఏరియాలో నూతనంగా నిర్మించిన అదనపు జూనియర్ సివిల్ కోర్టును శనివారం ఖమ్మం జిల్లా జడ్జి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. న్యాయ చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కేసుల సత్వర పరిష్కారం కోసం నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీ మార్గమే రాజ మార్గమని, దీనిని అందరూ గుర్తించాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లెందు కోర్టు జడ్జి జె. శ్రీనివాసు, జిల్లా బార్‌అసోసియేషన్ అధ్యక్షులు కొల్లి సత్యనారయణ, ఇల్లెందు ఏరియా సింగరేణి జీఎం కందుకూరి లక్ష్మీనారయణ, ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింగ్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కల్వల సుధాకర్, న్యాయవాదులు చెన్నకేశవరావు, దంతాల ఆనంద్, మల్లికార్జున్‌రావు, ఉమామహేశ్వర్‌రావు, సత్యప్రకాశ్, కార్తీక్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు వైద్యశాలలో అరుదైన చికిత్స

ఇల్లెందు: పసితనంలో నాలుక అతుక్కొని మాట సక్రమంగా రాదు...నత్తి వచ్చే వారిని గుర్తించి ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్సలు చేశారు. శనివారం ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన ఈ శస్త్ర చికిత్సల్లో ఇల్లెందు ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చదివే చిన్నారులను గురించి పది మందికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో బాగంగా ఆర్‌బీఎస్‌కే జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పోటు వినోద్ నేతృత్వంలో ఈ అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించారు. చిన్నారులు నాలుక అతుక్కొని ఉండటం వల్ల మాట సక్రమంగా రాక నత్తి వస్తుందని, అలాంటి వారిని పని తనంలోనే గుర్తించి ఆపరేషన్‌లు చేయటం వల్ల నత్తిసమస్య సమసి పోతుందన్నారు. నత్తి వల్ల విద్యార్థులు కొన్ని అక్షరాలను ఉచ్ఛరించటం సాధ్యం కాదన్నారు. ఉచ్ఛరింపుకు వీలు కుదరని పదాలను సైతం ఆపరేషన్ తర్వాత పలికే అవకాశం ఉంటుందన్నారు. కేవలం నాలుక సరిచేయటం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూసుతున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్‌లు వెంకట్‌రావు, సుందర్‌రావు, మున్వర్ అలీ, శ్రవంతి, అరుణకుమారీలు ఫార్మాసిస్టు అరుణ, అనిత, ఏఎన్‌ఎంలు ప్రమీళ, తారలు పాల్గొన్నారు.



శస్త్ర చికిత్స దృశ్యం

సమస్యలపై టీమాస్ సర్వే

టేకులపల్లి: తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య వేదిక (టి మాస్) ఆధ్వర్యంలో ప్రజల్లోకి వెళ్ళి ప్రజా సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని టి మాస్ ఫోరం జిల్లా కమిటీ సభ్యుడు రేపాకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇనుప మోరితండాలో ఇంటింటికి తిరిగి సర్వే చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని , ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జాతీయ రహదారి పేరుతో రోడ్డు వెడల్పు చేయడం కోసం సర్వే చేశారని , దీంతో ఇండ్లు నిర్మించిన పేదలు, సాగుభూములు, ఇండ్ల స్థలాలు కోల్పోతున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు.

Zone Guide

నేడు 'కల్యాణలక్ష్మి' చెక్కుల పంపిణీ

ఇల్లెందుఅర్బన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఉదయం 10:30గంటలకు ప్రారంభమవుతుందని తహసీల్దార్ శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య హజరవుతున్నట్లు చెప్పారు. కళ్యాణ లక్ష్మీ చెక్కులు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాల్సిందిగా కోరారు.

రేపు ధర్నా

ఇల్లెందుఅర్బన్: మాజీ గని కార్మికులు,ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలపై ఈ నెల 8వ తేదిన సాయంత్రం 4 గంటలకు కొత్తగూడెం హెడ్డాఫీసు,సీఎంపీఎఫ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు సీఐటీయూ ఇల్లెందు ఏరియా బ్రాంచి కార్యదర్శి మేదరి సారయ్య శనివారం తెలిపారు. ఈ ధర్నాను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేపటి నుంచి ఉచిత శిక్షణ

టేకులపల్లి: సింగరేణి ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన బదిలీ వర్కర్ల పోస్టుల్లో విజయం సాధించేందుకు అభ్యర్థులకు సింగరేణి ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు కేఓసీ పీవో వేణుగోపాల్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 8 నుంచి గంగారం పంచాయతీ లచ్చగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వివరాలకు కేఓసీ వెల్ఫేర్ ఆఫీసర్ విశ్రాంత్ కుమార్ (:9491145001)ను సంప్రదించాలని తెలిపారు.

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా మహేష్

ఇల్లెందు: ఇల్లెందు పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇల్లెందుకు చెందిన సాంబ మహేష్ యాదవ్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ నియామక ఆదేశాలు విడుదల చేశారు. కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన సాంబ మహేష్ యాదవ్ గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ ఐక్యతకు, పట్టణంలో పార్టీ అభివృద్ధికి, ఎదుగుదలకు కృషి చేయటం వల్లే తనకు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు పోరిక సాయిశంకర్ సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్ నియామకం చేశారని, రానున్న కాలంలో యువజన కాంగ్రెస్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తనకు పదవి రావటానికి కారణమైన నాయకులకు దన్యవాదాలు తెలిపారు.

8&9
సాక్షి weekend
ఆదివారం | జనవరి | 7 | 2018

బడే మా గుడి..

మల్లెలమడుగు, జగ్గారంలో అభివృద్ధి చేసిన ఎన్‌ఆర్‌ఐలు


జగ్గారం పాఠశాలలో బోరును ప్రారంభిస్తున్న కొమ్మినేని లింగయ్య దంపతులు




మల్లెలమడుగు హైస్కూల్‌కు రూ.లక్ష చెక్కుని స్తున్న కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, (ఇన్‌సెట్) జగ్గారానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ అన్నాదమ్ములు కొమ్మినేని గురుప్రసాద్, సతీష్ (ఫైల్)

అశ్వాపురం: చిన్నతనంలో తమకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతికి బాటలు వేసిన పాఠశాలలను విస్మరించకుండా జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి ఇతర దేశాల్లో స్థిరపడిన ఎన్‌ఆర్‌ఐలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. జగ్గారానికి చెందిన అన్నాదమ్ములు కొమ్మినేని గురుప్రసాద్, కొమ్మినేని సతీష్, మొండికుంటకు చెందిన కందిమళ్ల సత్యనారాయణరెడ్డి, జాలె సుధాకర్‌రెడ్డి, చావా విజయసారథి వివిధ పనులు చేయించారు. జగ్గారం గ్రామానికి చెందిన కొమ్మినేని గురుప్రసాద్, కొమ్మినేని సతీష్‌లు అమెరికాలో స్థిరపడ్డారు. తమ తండ్రి కొమ్మినేని లింగయ్య మార్గనిర్దేశంలో పనులు చేయించారు. డిజిటల్ టీవీ, విద్యుత్ మోటర్ ఏర్పాటు చేశారు.

- మొండికుంట గ్రామానికి చెందిన కందిమళ్ల సత్యనారాయణరెడ్డి గత కొన్నేళ్లుగా అమెరికాలో ఉంటూ..అమెరికా తెలంగాణ సంఘం(ఆటా) అధ్యక్షుడిగా ఎదిగారు. తాను చదువుకున్న మల్లెలమడుగు హైస్కూల్‌లో తాగునీటి ఇబ్బందులు తీర్చేందుకు రూ.1లక్షతో వాటర్ ప్యూరీఫయర్ యంత్రాన్ని వితరణగా అందజేశారు. రూ.10వేలతో పాఠశాల ప్రధాన ద్వారానికి గేట్ ఏర్పాటు చేశారు. సీతారాంపురంలోని మానవీయ వృద్ధాశ్రమానికి రూ.1లక్ష ఆర్థిక సాయం అందజేశారు.
- మల్లెలమడుగు గ్రామానికి చెందిన చావా విజయసారథి అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. ఆయన తనకు విద్యాబుద్ధులు నేర్పిన మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.40వేలతో బోరు, మోటార్, పైపులైన్ వేయించారు.
- మొండికుంట గ్రామానికి చెందిన జాలె సుధాకర్‌రెడ్డి గత కొన్నేళ్లుగా అమెరికాలో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. మల్లెలమడుగు హైస్కూల్‌లో విద్యార్థుల కష్టాలు తీర్చేందుకు పాఠశాలలో రూ.30వేలతో మరుగుదొడ్లు నిర్మించారు.

సూదిరెడ్డి బ్రదర్స్..సూపర్

పుట్టిగడ్డపై మమకారంతో అభివృద్ధి


సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ ఉన్నత పాఠశాల (ఫైల్)

పర్ణశాల: తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నడుం బిగించి ముందుకొచ్చారు ప్రవాస భారతీయులు. నర్సాపురం గ్రామానికి చెందిన సోదరులు సూదిరెడ్డి రామకృష్ణా రెడ్డి (ఇంజనీర్), డాక్టర్ వీరారెడ్డి అమెరికాలో స్థిరపడ్డారు. తమకు ఓనమాలు నేర్పి ఉన్నతస్థాయిలో నిలబెట్టిన పాఠశాలకు ఏదైనా చేయాలనే వీరి ఆలోచన గ్రామంలో ఓ మంచి పాఠశాల నిర్మాణానికి బాటలు వేసింది. తల్లిదండ్రుల పేరుతో సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ పాఠశాలను నిర్మించారు. 2004 నవంబర్ 1న అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించడం విశేషం. ఇప్పుడు ఈ బడిలో 500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి ఏడాది 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సూదిరెడ్డి సోదరులు నగదు ప్రోత్సాహకాలు అందజేస్తారు. పాదరక్షలు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేస్తుంటారు. వెంకటరమణా రెడ్డి ఇక్కడే ఉంటూ పాఠశాల బాగోగులు చూసుకుంటున్నారు.


పాఠశాలను ప్రారంభిస్తున్న అప్పటి సీఎం వైఎస్సార్ (ఫైల్)

పాఠశాలను సందర్శించిన రామకృష్ణారెడ్డి కుటుంబం (ఫైల్)


పోచారం బిడ్డ మమకారం

పాఠశాలకు సామగ్రి అందజేస్తున్న దృశ్యం(ఫైల్), (ఇన్‌సెట్) మహీధర్‌రెడ్డి (ఫైల్)


కూసుమంచి: ఎక్కడో ఎల్లలు దాటి విదేశాల్లో ఉంటున్నా..తాను పుట్టిన ఊరిపై మమకారంతో పోచారం గ్రామానికి చెందిన రామసహాయం మహీధర్ రెడ్డి సాయం చేస్తున్నారు. ఈయన అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. వాషింగ్టన్ తెలంగాణా అసోసియేషన్ (వాటా)కు ప్రతినిధిగా కూడా వ్యవహరిస్తున్నారు. 2015లో రూ.లక్షతో పాఠశాలకు పలు వస్తువులను సమకూర్చారు. బెంచీలు అందజేశారు. కంప్యూటర్లను ఏర్పాటు చేయించారు. క్రీడా సామగ్రి, మైక్‌సెట్ వితరణ చేశారు. ఊరిలో రామాలయ నిర్మాణానికి తనవంతుగా సహకరించారు.


ఆలయ అభివృద్ధికి కృషి..

సుజాతనగర్ శ్రీ చెన్నకేశవ ఆలయ ముఖ మండపం, (ఇన్‌సెట్) ముమ్మనేని శ్రీనివాస్


సుజాతనగర్: సుజాతనగర్‌కు చెందిన ముమ్మనేని సుబ్బారావు, శేషుకుమారి దంపతుల కుమారుడు శ్రీనివాస్ అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో కంప్యూటర్ ఇంజనీర్‌గా పని చేస్తూ అక్కడే స్థిరపడ్డారు. శ్రీనివాస్ కొత్తగూడెం పట్టణంలో 10వ తరగతి చదువుకొని, ఇంటర్‌ను విజయవాడలో పూర్తి చేశారు. 1996లో ఉద్యోగరీత్యా అమెరికా వెళ్లారు. సుజాతనగర్‌లోని పురాతన కాలంనాటి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలయ ముఖ మండపాన్ని నిర్మించేందుకు రూ.8 లక్షలు ఆర్థికసాయాన్ని తండ్రి ముమ్మనేని సుబ్బారావుకు అందజేశారు.

అంజనా పురంలో హర్షం..


నిర్మించిన అదనపు తరగతి గదులు


రమణరావు, స్వాతి దంపతులు

తల్లాడ: అంజనాపురం గ్రామానికి చెందిన అనుమోలు రమణరావు, స్వాతి దంపతులు ఊరి అభివృద్ధికి మేముసైతం అంటూ సహకరిస్తున్నారు. ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అదే బడి బాగుకు తోడ్పాటునందిస్తున్నారు. మాజీ సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు కుమార్తె స్వాతి, ప్రభాకర్‌రావు తండ్రి కొమ్మినేని రామయ్య పేరుతో నిధులు కేటాయిస్తున్నారు. ప్రభాకర్‌రావు కుమారుడు నవీన్‌చంద్ కూడా అమెరికాలో స్థిరపడి తన అక్క, బావలతో పాటు గత 15 ఏళ్లుగా పాఠశాలకు సహకారం అందిస్తున్నారు. 2005లో కొమ్మినేని రామయ్య పేరుతో అదనపు తరగతి గది నిర్మించారు. పాఠశాలకు 27 బెంచీలు, టేబుళ్లు, స్టూళ్లు అందజేశారు. పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ప్రతిఏటా ప్లేట్లు, గ్లాసులు అందజేస్తున్నారు. ప్రతి ఏటా పాఠశాలకు రూ.10వేలు ఇస్తున్నారు. ప్రోత్సాహక బహుమతులు, నోట్ బుక్‌లు పంపిణీ చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ నల్లాలు, పాఠశాలలో కలుపు మొక్కల నివారణకు మందు స్ప్రే చేయిస్తారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతారు. ప్రతి ఏటా ఆగస్టు 15న బహుముఖ కార్యక్రమాలకు నగదు అందజేస్తున్నారు. వారి స్ఫూర్తితో గ్రామంలోని మరి కొందరు ఫ్యాన్లు బహుకరించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో వారు మమేకమై ప్రభాకర్‌రావు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


సమకూర్చిన బల్లలపై కూర్చుని చదువుకుంటున్న విద్యార్థులు (ఫైల్)

ఊరి బాగు కోరేటోళ్లు..

బస్వాపురం అన్నాదమ్ముళ్ల తాపత్రయం

ఖమ్మంజెడ్పీసెంటర్: సొంత ఊరు, కన్న తల్లి రుణం తీర్చుకోవాలనే నానుడిని ఆ అన్నదమ్ములు పాటిస్తున్నారు. కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన దొడ్డపనేని పెద్ద పిచ్చయ్య, తిరుపతమ్మ దంపతులకు ఆరుగురు కుమారులు. వారిలో ముగ్గురు అమెరికాలో స్థిరపడ్డారు. మాతృభూమిపై అభిమానంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1967లో దొడ్డపనేని నారాయణ అమెరికా వెళ్లారు. అనంతరం అన్నదమ్ములను అక్కడికి తీసుకెళ్లారు. 1993లో తండ్రి మరణించడంతో ఆయన పేరుమీదా కొణిజర్ల, బస్వాపురం గ్రామాల్లో బస్‌షెల్టర్ నిర్మాణాలు చేపట్టారు. సొదరులు హరినాథబాబు, వెంకటేశ్వర్లు, సహకరంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు నిర్వహించారు.

కొన్ని సేవా కార్యక్రమాలు

- కొణిజర్లలో తండ్రిపేరుతో బస్‌షెల్టర్ నిర్మాణం
- బస్వాపురం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం, నిధులు
- బస్వాపురంలో తల్లిదండ్రుల పేరుతో బస్‌షెల్టర్ నిర్మాణం
- బస్వాపురం, లింగగూడెంలలో 1995లో 1200 గజాలస్థల దానం
- బోరు, గేటు, బెంచీలు, టీవీ, మధ్యాహ్న భోజనానికి వంటసామగ్రి అందజేత
- దేవాలయాల్లో బోర్లు, మోటార్ల సౌకర్యం. మంచినీటి ట్యాంక్ నిర్మాణం

అన్నపురెడ్డిపల్లికి చేయూత


స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌ఓఆర్ ప్లాంట్ (ఫైల్)


గ్రామంలో నిర్మించిన రామాలయం (ఫైల్)

అన్నపురెడ్డిపల్లి: మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన అనేక మంది వివిధ దేశాల్లో ఉంటూ గ్రామానికి తమ వంతు సహాయ, సహకారాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. బోయినపల్లి కల్యాణ్ అమెరికా లోని కాలిఫోర్నియా రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడి తాను చదువుకున్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 2015లో రూ.2 లక్షలు వెచ్చించారు. తాత బోయినపల్లి గోపాల్‌రావు పేరుతో ఆర్‌ఓఆర్ ప్లాంట్‌ను సమకూర్చారు. ఇదే గ్రామానికి చెందిన వేముల పూర్ణ చంద్రరావు ఖతర్ దేశంలో ఇంజనీర్‌గా స్థిరపడి ప్రతి సంవత్సరం 2 వేల నోట్ పుస్తకాలను అందజేస్తున్నారు. ఎన్‌ఆర్‌ఐ సంఘం వేకువ ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందజేస్తున్నారు. గ్రామం నుంచి అమెరికాలో స్థిరపడిన వేముల పవన్, వేముల అజయ్, శ్రీనివాసరావు, వేముల మురళీమోహన్, కోటగిరి రేణుక కోందడ రామాలయాభివృద్ధికి నిధులు కేటాయించారు.

ఆస్ట్రేలియా నుంచి కాట్రపాడుకు..

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వదిలి, గ్రామీణ జీవనం


ఇంటివద్ద కోళ్ల పెంపకంతో.. (ఇన్‌సెట్) ఆస్ట్రేలియాలో పృథ్వీరాజ్ (ఫైల్)

అశ్వారావుపేట: కాట్రపాడు గ్రామానికి చెందిన సరిపల్లి వెంకట విజయపృథ్వీరాజు ఎస్‌బీఐలో విధులు నిర్వహించి 2000లో స్వచ్ఛంద విరమణ చేసి ఆస్ట్రేలియాకు వెళ్లి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగం చేశారు. 2006లో తిరిగి కాట్రపాడు వచ్చేశారు. హైదరాబాదులో ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ ఉన్నా..కాట్రపాడులోనే స్థిరపడిపోయారు. పిత్రార్జితంగా వచ్చిన 20ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. పొగాకు, వరి, జీడితోటలో చేసుకుంటూ.. కాలక్షేపం కోసం జాతికోళ్లు పెంచుకుంటున్నారు. ఇక కాట్రపాడును వదిలేది లేదని, ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల గ్రామంలో ఉన్న సంతోషం, ఆరోగ్యం ఎక్కడా లభించదని ఆయన అభిప్రాయం. సేంద్రియ ఎరువులతో పండించిన బియ్యం, ఇంటి ఆవరణలో ఎరువులు చల్లకుండా పండించిన కూరగాయలు, ఆకుకూరలే ఆయన ఆహారంగా తీసుకుంటారు. కాలుష్యానికి దూరంగా చదువు, ఉద్యోగం అన్నింటినీ విడిచి నేను హ్యాపీ అంటున్నారు పృథ్వీరాజు.

నన్నపనేని సేవలు భేష్..


కాటేజీ నిర్మాణం (ఫైల్)

భద్రాచలం: అమెరికాలో స్థిరపడిన భద్రాచలం వాసి నన్నపనేని మోహన్ తన సొంతగ్రామ అభివృద్ధి చేదోడువాదోడుగా నిలిచారు. నన్నపనేని మోహన్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ స్థాపించి, దాని ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. తానా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. భద్రాచలం పట్టణంలోని కొర్రాజుల గుట్టలో చదువుకున్న పాఠశాల శిథిలావస్థలో ఉండడాన్ని చూసి చలించిన ఆయన దాని అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు. ఇతర దేశాల్లో స్థిరపడిన తన తోటి మిత్రుల సహకారంతో 2012లో రూ.50 లక్షలతో ఆధునీకీకరించారు. కొర్రాజుల గుట్ట పాఠశాలను నాటి నుంచి నన్నపనేని ఉన్నత పాఠశాలగా మార్పు చేశారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయానికివచ్చే భక్తుల సౌకర్యార్థం రంగనాయకుల గుట్టపై రూ.30 లక్షలతో ఆధునిక కాటేజీని నిర్మించారు. గోదావరి వరదల సమయంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం పరిసరప్రాంతాల్లోని అనేక మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులు కట్టి చదివిస్తున్నారు.


నన్నపనేని మోహన్ నిర్మించిన పాఠశాల